
ఆంధ్ర సచిత్ర వార పత్రిక

40 పై.
19-3-71





"ద్రోహి"లో అనిత.


కొత్త గ్రోమోర్ రైతును నేనే!
గ్రోమోర్ ఎరువుల వాడకం ద్వారా, మీ భూముల సారం పెంచాలని,
మీకు సిరిసంపదలు చేకూర్చాలని వచ్చాను!
చేనుకు చేవ,
రైతుకు రొఖ్ఖం—
గ్రోమోర్
coromandel
gromor
GROMOR
AMMONIUM PHOSPHATE
28-28-0
GROSS 50KG
NET 49KG
పేరుగన్న గ్రోమోర్ ఎరువులను తయారుచేసే కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారి అభ్యర్థిని నేను. నేనూ రైతునే అవటం వల్ల, మనలాంటి రైతులందరూ బాగుండాలని నా కోరిక!
మీరువేసే పైరు ఏదైనా—వరి, చెరకు, మిర్చి, లేక ఏ పైరైనా సరే—అన్నిరకాల పైర్లకు మా గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు అనువైనవి
మర్చిపోకండి సుమీ! గ్రోమోర్ ఎరువుల వాడకం, నాతో పరిచయం, ఎల్లప్పుడూ మీ మంచికే!
coromandel
gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లి.

ఉత్తరాలు

కథలు

కొండమీది కోనేరు న్యాయం విడుదు తిరిగింది అన్నకథలు పత్రికకు వేయి వెలుగులు చేకూర్చాయి కం వెం. కి రావు, భ. సు. కుమార్ గార్లకు ధన్యవాదములు తెలుపగలను పరాంకుశం పాత్ర మరువ లేనిది కొంచెం గమనించి చూస్తే మనలో చాలామంది పరాంకుశాలు కనుపిస్తారు అలాగే పార్వతీశాలు కూడా.

చిత్రకారులు రామారావుగారు కొండమీద కోనేరు కథకు మంచి బొమ్మ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వేసినట్టున్నారు

కాలయ్య, 99 ఏ పి. వో.

* * *

అంగర వెంకట కృష్ణారావుగారి నాగరికత చదివి వ్రాయకుండా ఉండలేక పోయాను జేకన్ డబ్బాలు తీసుకొని వెళ్లేవారి దుస్తులు నాగరికతకు చిహ్నం ఆదుస్తులోవున్న మనిషిలో అన్నారు. ఒక్క పంది మాంసం తినేవాళ్ళే అనాగరికులైతే, మేక మాంసం, కోడిమాంసం, తదితర జంతువుల మాంసం తినే వాళ్లంతా నవనాగరికులా రచయిత గారి అభిప్రాయం? పంది అశుద్ధం తినవచ్చు కాని దానిమాంసం అశుద్ధము కాదుకదా! బజారులో పచ్చికగ్గా కోసుక్కుపోయే యితర మాంసాల కంటె డబ్బాలలో పందిమాంసాన్ని తీసుకుపోవడం కొంచెం నాగరికతకు లక్ష్యమను కుంటాను

ఇక పందులు చంపే విధానం రోకలితో బాదడం అన్నారు ఆయా జంతువుల ప్రవృత్తులనుబట్టి చంపే విధానాలుంటాయి రచయిత గారు మేకల కబేలాకుపోయి అక్కడ ఎంతదారుణంగా వాటిపీకలు కోస్తారో, ఎంత రక్తపాతం జరుగుతుందో, ఒక్కసారి చూస్తే తెలుస్తుంది పందిని తీసికెళ్లి, నాగరికంగా పీక కోస్తాను నడువు అంటే మేకలా నడవదు మరి, అందుకే దాన్ని చంపే విధానం వేరుగా వుంటుంది అందుకే ఒక్క విధాలా ఆలోచించి విమర్శించడం మంచిది

—పి. విజయకుమార్, [హైదరాబాదు]

సీరియల్

మీరు ప్రచురిస్తున్న మజిలీలు—నిద్రగులాబీలు సీరియల్ రాను రాను చాల బాగుంటున్నది. మొదట్లో రచయిత, వర్ణిటూరు వాతావరణాన్ని చాల సహజంగా వర్ణించారు 5—2—71 సంచికలోని తాజమహల్ వర్ణన కండ్లకు కట్టినట్లు వున్నది. ఇంత చక్కటి నవలని రచించిన శ్రీ చంద్రశేఖరం గారు అభినందనీయులు.

డాక్టర్ ఆర్ రమ,

[లేడీ హార్డింజి ఆసుపత్రి, న్యూఢిల్లీ]

ముగ్గురు మూర్ఖులు

ప్రధానిని విమర్శించడానికే ముగ్గురు మూర్ఖులు శీర్షిక ఉద్దేశింపబడిందన్న వసంతరావుగారి విమర్శ సమంజసంగా లేదని ఆశీర్షికను చదివే ఎవరికైనా తెలుస్తుంది ఆ శీర్షికలో ప్రధాని అవివేకురాలని సకారణంగా చూపబడింది. శ్రీ రావుగారు ఆమె వివేకహీనురాలు కాదని సకారణంగా చూపి ఉండవలసింది అత్యున్నత స్థానంలో ఉంది కాబట్టి ఆమెను విమర్శించ కూడదు— అన్నదే ఆయన ఉద్దేశంగా కనుపిస్తున్నది ఇలాంటి భావం ప్రజాస్వామ్య యుగానికి పనికిరాదు.

ఇక శ్రీ స్వామినాథన్ తన తొందరపాటుని ఆలస్యంగానే గుర్తించి, నేను అలా అనలేదు అని


ఎప్పుడూ ఇంట్లో ఉండండి
స్నేహితులతో ఉల్లాసంగా
A-1 డస్ట్‌తో
అంతు లేని ఆనందంగా
రుచి భరితము, సువాసన పూరితము
A-1 డస్ట్ టీ డబ్బు మిగుల్చును!
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు హెచ్చు కప్పుల మంచి టీ
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea

BB 6096

వివరణ ప్రకటించిన సంగతి రావుగారికి యింకా తెలియ లేదనుకుంటా

విజయచంద్ర [కాకినాడ]

* * *

మీరు మహేష్‌గారి ముగ్గురు మూర్ఖులు శీర్షిక అధికార కాంగ్రెస్‌ని విమర్శించటకు ఏర్పరచినదియా అనిపిస్తుంది. నెహ్రూకుమార్తె కావడం తప్ప భారత దేశానికి ప్రధానమంత్రివటానికి ఇందిరా గాంధికి ఏ అర్హతా లేదు, అని వ్రాయుట సమంజసం కాదేమో! ప్రజల బాగుకై తమజీవితాన్ని అంకితము చేస్తున్న నాయకులను [నాయకురాలిని] మీపత్రిక విమర్శించుచూ ఇలా అధోస్థితికి దిగజారి పోవుచున్నదంటే నాకు చాలా బాధాకరముగా నున్నది కనుక ఇకపై ఇలాటివి ప్రచురించక ఉపయోగకరమైన శీర్షిక ఏదైనా ప్రచురించెదరని ఆశిస్తూ ఉత్తరము ముగిస్తున్నాను.

—వీరపనేని కనకదుర్గాలక్ష్మి, [విజయవాడ.]

* * *

26—2—1971 పత్రికలో శ్రీ బి వసంతరావుగారు కావలినుండి ముగ్గురు మూర్ఖులు వ్యాసంమీద చేసిన విమర్శ చదివిన తరువాత ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది ఆయన ముగ్గురు మూర్ఖులు శీర్షిక మన ప్రధానమంత్రి ఇందిరా గాంధిని దుయ్యబట్టడానికేనా ఏర్పరచినది అని పిస్తున్నది, అని వ్రాసినారు అదిచాలా పొరబాటు ముగ్గురు మూర్ఖులు శీర్షికలో కేవలం ప్రధానమంత్రినే కాక వివిధ మంత్రులు కూడా వారు చేసే అవకతవక పనులన్నింటినీ సోదాహరణాలతో సహా శ్రీ మహేష్‌గారు పత్రికా ముఖాన ప్రజలందరికీ తెలియపరుస్తున్నారు అది తప్పా? మన రాజ్యాంగ సూత్రాలు అనుమతించిన మేరకు మనదేశములో పత్రికలకు, ప్రజలకు ప్రభుత్వాన్ని మంత్రులు నిశితంగా విమర్శించే హక్కు కలదు. శ్రీ వసంతరావుగారి అభిప్రాయము ప్రకారంగా పత్రికా స్వాతంత్ర్యం మీద కంట్రోలు విధిస్తే ప్రభుత్వాధినేతలు ముఖ్యంగా మన దేశములో మంత్రులు నియంతలై వారు చేసే అవకతవక పనులు ప్రజలకు తెలియకుండా పత్రికలని అణచివేసే

ఉత్తరాలు

అవకాశం వుంది. ఆయన శ్రీమతి ఇందిరాగాంధిని నిందిస్తూ రాజాజీ మొదలగువారిని శ్లాఘిస్తూ, వ్రాస్తున్నారని వ్రాశారు. అయితే శ్రీ రాజాజీని నిజలింగప్ప మొదలగువారిని విమర్శించే అధికార కాంగ్రెస్ వారపత్రికలు మీద ఆయన అభిప్రాయం ఏమిటి? నిజానికి ముగ్గురు మూర్ఖులు శీర్షిక మన పత్రికకు ఒక హైలైట్ ప్రధాన మంత్రిచేసే ప్రతి అసమర్థమైన పనిని శ్రీమహేష్ గారు బయట పెడుతున్నందుకు ఆయనకు నా ధన్యవాదాలు

చివటం వీరరాఘవరావు, హైదరాబాదు]

* * *

మీ ఆంధ్ర పత్రిక 26—2—71 లో ప్రచురింపబడిన ఉత్తరాలు శీర్షిక క్రింద బి. వసంతరావు [కావలి.] వ్రాసిన ఉత్తరము చూచి చాలా ఆశ్చర్యపడ్డాను. ముగ్గురు మూర్ఖులు కథలు స్పష్టముగా ఉన్న నిజాన్ని తెలిపినందుకు వసంతరావు గారు తెలిపిన అభ్యంతరము పట్టింపవలసినది. ఆయనకు ఇందిరాగాంధి మీద అభిమానము ఉన్నంత మాత్రాన ఆమెచేసే తప్పులు కప్పి పుచ్చాలని ఎక్కడ ఉన్నది అదియుగాక ఆమె ప్రధాని అయినంత మాత్రాన ఆమెచేసే అవివేకపు పనులు, బయటపెట్టకూడదని ఎక్కడా లేదు. ఇంకొక విషయము పత్రికలమీద కంట్రోలు ఉండాలని తమ అభిప్రాయము తెలిపారు అంటే ఆయన ఉద్దేశ్యము అధికారములో ఉన్నవారి తప్పును ప్రకటించకూడదని అర్థమా! అందువలన దయయుంచి మీరు ఏకొద్దిమందిని గురించి, మీ ఈ కథలో ప్రకటించే అసలైన నిజాన్ని మానుకోవద్దని కోరుచున్నాను. నాబోటి పాఠకులకు ఈ కథ చాలా ఆసక్తిగా ఉంటుంది దేశములోని ప్రస్తుత పరిస్థితిలో ఈ కథను ప్రతివారము ప్రకటించటం ఎంతైనా అవసరం.

ఎ. రమణారెడ్డి, [పావిడి]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 19-3-'71
శ్రీసాధారణనామ సం॥ ఫాల్గుణమాసం॥ బ॥ వష్ఠి

సంపుటము : 64 సంచిక : 28

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	26 00
6 మాసముల చందా	13 00
3 మాసముల చందా	6·50

విషయానుక్రమణిక

ముఖచిత్రం
'సింధుదర్శనతులు'లో సాక్షాత్

కథలు :

సర్వత్ర, సర్వదా, సర్వథా — 8
రాజనీతి — 24
పరిధి — 32

సీరియల్ నవలలు:

మల్లెలు-ఎర్రగులాబీలు — 16
అతని లక్ష్యం — 40

వ్యాసాలు, శీర్షికలు, సినిమా:

ఉత్తరాలు—2, ఈమెన్ కార్టూన్ — 5, రాజధానిచుబుర్లు — 6, లుముంబా శర్మయాత్ర —7, ఒకవారం విపరీతం—14, రంగులరాట్నం — 21 ఆయనగారు — 22, వారఫలం— 30, ధర్మపథం-38, నవ్వించే మనవాళ్ళ కథలు-46, ప్రశ్నావళి — 50 ముగ్గురు మూర్ఖులు—52, చిత్రసమీక్ష—55, సినిమా, కొత్తనటి విజయలక్ష్మి — 56, సినిమాడైరీ — 58, ముఖాముఖి — 64.

ప్రకటన

ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఏప్రిలు 2 వ తేది సంచిక ఉగాది ప్రత్యేక సంచికగా వెలువడుతుంది.
పాఠకులు, మా న్యూస్ ఏజంట్లు గమనించగలరు.

మేనేజరు
ఆంధ్రపత్రిక.


ఆశ
భ్రాంతి మెజారిటీ
కమ్యూనిస్టులు నశించాలి
ఇప్పుడు మీకూ నాకూ తేడా ఏమిటి?
కమ్యూనిస్టులు నశించాలి
నాల్గవ ప్రణాళిక
పెరుగుతున్న ధరలు
భారత దేశంలో నేను అంటించిన నిప్పు పాకిస్తాన్ నేలలో రగుల్కొంటున్నదా?

చలనం ఉత్సాహం లేని పార్లమెంటు ఎన్నికలు

ఒకప్పుడు రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరుగా ఉండేది తెలుగు గడ్డ. రాను రాను రాజకీయాలను రాజకీయవాదులకు వదిలివేసి ఇతర వ్యాపకాల్లో పడిపోయినట్లున్నారు తెలుగు ప్రజలు. చివరికి, రెండేళ్ల అలజడి మయమై పోయి, వేలాది విద్యార్థుల భావి శూన్యమై పోయిన తెలంగాణాలో కూడా ఒక్కసారిగా స్తబ్దత, నిరాసక్తత అలముకొని పోయాయి.

మధ్యంతర ఎన్నికలను సామ్యవాదానికీ, అభివృద్ధి నిరోధానికి మధ్య పోరాటంగా ఎలుగెత్తి చాటిన పాలక కాంగ్రెసు కార్యకర్తల్లోను, ఇప్పుడే, ఈ క్షణమే ప్రత్యేక రాష్ట్రం కావాలని గగ్గోలు పెట్టిన తెలంగాణా ప్రజాసమితి కార్యకర్తల్లో కాని ఏమంత ఉత్సాహం కనిపించలేదు.

ప్రత్యేక రాష్ట్రోద్యమానికి పుట్టినిల్లై, ఆ ఉద్యమ కారణంగా ఆర్థికంగాను ఇతర విధాలనూ, ఎన్నో కష్టనష్టాలకు గురియైన మన రాజధానీ నగరంలోను, తెలంగాణాలోని ఇతర ప్రాంతాల్లోను రాష్ట్ర భవిష్యత్తును, దేశ భవిష్యత్తును తేల్చేటటువంటి మహత్తరత కలిగిన సార్వత్రిక ఎన్నికలు జరిగినట్లుగా కూడా కనిపించలేదు. సెలవు దినం కాబట్టి నగరవాసుల్లో పలువురు ఇళ్లల్లోనే ఉండిపోయారు. మరికొందరు సినిమాలకు వెళ్ళారు. మ్యాటినీ, షోలకు, ఫస్ట్ షోలకు టికెట్లు దొరకడం కష్టమై పోయింది.

పోలింగు రోజు సమీపిస్తూ ఉంటే రాజకీయ వాదుల్లు కార్యకర్తలు వాలంటీర్లు ప్రజల వెంట నడుస్తూ ఉండడం మామూలు. కాని ఈసారి అందుకు విరుద్ధమైన ధోరణి కనిపించింది. పోలింగు నాటికి, రాజకీయ పురుగు అదుద్దై పోయింది. శ్రామిక జనులు నివసించే పేటలో కాస్త ఎన్నికల వాతావరణం కనిపించింది. కాని మధ్యతరగతి ప్రజలున్న చోట్లను ఎవరూ అంతగా పట్టించుకున్నట్లు కనిపించదు. వోటర్లను రాజకీయ వాదులు పట్టించుకొనక పోతే, రాజకీయవాదులను వోటర్లూ అంతగా పట్టించుకోలేదు. ఫలితం సగానికి పైగా వోట్లు పోలైన పోలింగ్ స్టేషనులను, వేళ్ళ మీద లెక్కించవచ్చును.

ఇద్దరు రెడ్ల మధ్య పోటీ

ఇతర రాష్ట్రాల విషయమేమో కాని ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రం మధ్యంతర ఎన్నికలు సామ్యవాదం, మితవాదం మధ్య జరిగాయనడానికి వీల్లేదు. తెలంగాణాలో ప్రత్యేక రాష్ట్రాశయం ప్రధానంగా ఎన్నికల పోరాటానికి ప్రాతిపదికైంది. ఈ ప్రాంతపు 14 స్థానాల ఫలితం పైన ఈ ఉద్యమం భవిష్యత్తు చాలా వరకు ఆధారపడుతుందనడంలో సందేహం లేదు. ఇక ఆంధ్రప్రాంతంలో అదివరకే ఈ లేఖలో పేర్కొన్నట్లు, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి గార్ల మధ్య పోటీగా ఈ ఎన్నికలు జరిగాయి. వీరి రాజకీయ పోరాటం 1965 లోనే ప్రారంభమైంది. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ఈ నాయకులిద్దరూ చేసిన ప్రసంగాలు, పరస్పరారోపణలు, వీరిద్దరూ కూడా తమ రాజకీయ, బలాబలాలను తేల్చుకునే టందుకే ఈ ఎన్నికల నుపయోగించుకున్నారన్న విషయాన్ని నిరూపించాయి. వీరిద్దరి ప్రచారాలు కూడా, సిద్ధాంతాల విధానాల పరిధులను దాటి వ్యక్తిగత దూషణగా దిగజారాయి. మొత్తంమీద ప్రజానీకానికి తెలియని కొన్ని సత్యాలను వీరిద్దరూ బయట పెట్టుకున్నారు నాటి రాష్ట్రపతి 1969 ఎన్నికల్లో సమైక్య కాంగ్రెసు పార్టీ అభ్యర్థి నీలం సంజీవరెడ్డి గారికి, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు వోటు చేయక పోవడానికి కారణం, రాష్ట్రపతిగా ఎన్నిక కాగానే ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశ పెడ్తానని సంజీవరెడ్డిగారు చెప్పడమేనట. మొదటి నుంచి సంజీవరెడ్డి గారికి పదవులు ఇప్పిస్తూ తాను సహాయం చేస్తూ ఉంటే సంజీవరెడ్డి గారేమో తమకు వ్యతిరేకంగా పనిచేస్తూ వచ్చారట. సంజీవరెడ్డిగారు రాష్ట్ర మంత్రివర్గం పైన, పరిపాలన పైన చేసిన విమర్శలు అందరికీ తెలిసినవే. ఆరు మాసాలకు మించి బ్రహ్మానందరెడ్డి గారికి రాజకీయ భవిష్యత్తు లేదని నీలంవారు చేసిన ప్రకటన కూడా అందరికీ తెలిసిందే.. 1969 జూన్‌లో తెలంగాణా ఆందోళన బాగా విజృంభించినప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు రాష్ట్ర శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి రాజీనామా పెడుతూ రాజీనామా లేఖను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు పంపడం, అప్పటి సమైక్య కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్పగారు, కామరాజ గారు హైదరాబాదు రావడం, రాష్ట్రపతి పదవి పోటీలో బ్రహ్మానందరెడ్డిగారు, సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని బలపరచాలనీ, అందుకని బ్రహ్మానంద రెడ్డిగారి రాజీనామాకు కాంగ్రెసు అధ్యక్షుడు సమ్మతించకపోవడం—ఇవన్నీ కూడా చరిత్రగ్రస్తమై పోయిన సత్యాలు ఒకప్పుడు పట్టాభి—ప్రకాశం కుస్తీ పట్లతో ఆంధ్ర రాజకీయాలు సతమతమవుతే, ఇప్పుడు సంజీవరెడ్డి—బ్రహ్మానందరెడ్డి కలహాలతో అవుతున్నాయి.

శాసనసభకి కూడా ఎన్నికలా!

ఈ లేఖ వెలువడే నాటికి మధ్యంతర ఎన్నిక ఫలితాలు తెలిసిపోతాయి. వాటితో మనదేశ రాజకీయాల్లోనే కాక రాష్ట్ర రాజకీయాల్లో కూడా కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది ఈ ఎన్నికల ఫలితం అనుకూలంగా వుంటే, సాధ్యమైతే వచ్చే ఒకటి రెండు మాసాల్లోనే రాష్ట్ర శాసనసభకు కూడా ఎన్నికలు జరిపించాలని అధికార కాంగ్రెసు కోరవచ్చునని తెలుస్తున్నది. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా ఉంటే, అననుకూలంగా వున్నా, ప్రస్తుత వాతావరణాన్ని రాష్ట్ర శాసనసభను వశపరచుకొనడానికై ఉపయోగించుకొనడమే ఇందులోని ఉద్దేశం. కాని ఫలితం వ్యతిరేకంగా ఉన్నా, వీలయినంత త్వరలో శాసనసభ ఎన్నికలు జరగడం రాష్ట్ర రాజకీయాల్లోని అస్పష్టతను తొలగించడానికి అవసరం. కాని ఎన్నికలంటూ జరిగితే జూన్ మొదటి వారంలోపుగానే జరిగిపోవాలి. లేకపోతే వర్షాలారంభమవుతాయి. ఆ తరువాత ఈ శాసనసభ కాలపరిమితే సమాప్తమవుతుంది.

ఏమైనా పోలింగు జరిగిన తరువాత దాదాపు వారం రోజుల దాక ఫలితాలు తెలియకపోవడమే సమంజసంగా లేదు ఇతర రాష్ట్రాల్లో పోలింగు రెండు మూడు రోజులు వేర్వేరుగా నిర్ణయించారు కాని మన రాష్ట్రానికి ఒకే ఒక తేదీ—మార్చి 5—ఏర్పాటు చేశారు. పదవ తేదీ అనంతరం కాని ప్రారంభం కావడం లేదు. ఇది అనవసరమైన సస్పెన్స్.

—వి. నాగేశ్వరరావు

19-3-71

సైకిల్‌పై శ్రీ లుముంబాశర్మ ఆగ్నేయాసియా యాత్ర

ఆయన పూర్తిపేరు అయ్యల సోమయాజుల వీరేశ్వర శర్మ—అందరూ ఏ. వి. శర్మ అంటారు. ఆయన పనిచేసేచోట (రూర్కెలా ఉక్కు మిల్లులో) లుముంబా శర్మ అంటారు. ఈ నిక్‌నేమ్ ఎందుకు వచ్చిందో ఆయన గడ్డంచూస్తే తెలిసిపోతుంది.

ముప్పయి మూడు సంవత్సరాల వయసు గల శర్మగారికి పెళ్లి అయింది. ముగ్గురు పిల్లలు. సతీమణికూడా వారితోబాటు రూర్కెలా హిందూస్తాన్ స్టీలు మిల్లు లోనే ఉద్యోగం చేస్తున్నారు. 1969లో ఆయనకి యాత్రచెయ్యాలని బుద్ధిపుట్టింది. అదీ సైకిలుమీద విదేశాలకి!

ముందు నీ పాదాలకు మొక్కాను

2—10—1969 నాడు (కొనార్క్‌లో) సూర్య భగవానుని దర్శనం అయిన తర్వాత, పూరీలో జగన్నాథస్వామి దర్శనం కూడా చేసుకున్న తర్వాత, తన సైకిలుయాత్ర మొదలు పెట్టారు. ఈ యాత్రలోనే, సింహాచలం అప్పన్న, అరవల్లి సత్యనారాయణ స్వామి, తిరుపతి వెంకన్న, కాళహస్తి దేవుడిని, సందర్శించుకున్నా మన్నారు శర్మగారు. అందరిలాగా ముందు నీ పాదాలకి మొక్కను, కాళహస్తిమీదుగానే వస్తాను. అక్కడ దేవుడికి మొక్కుకుని నీపాదాలకి మొక్కుకుంటా ననుకున్నారట ఆయన.

ముఖ్య దైవ దర్శనలు అయిన తర్వాత భారతదేశంలో 3 భాగాల పర్యటన ముగించారు. ముగించి సింహళం వెళ్లారు. సింహళం తర్వాత మలేషియా..

మలేషియాలో 3 నెలల పర్యటనలో అక్కడి కూలిజనం. జీవితానికి సంబంధించిన పరిస్థితుల నన్నిటినీ క్షుణ్ణంగా పరిశీలించామని శర్మగారు అన్నారు,

పేదవారి సహాయమే ఎక్కువ

' ఎక్కడికి వెళ్ళినా సరే కూలి జనం, పేదవారు, మధ్యతరగతివారు, వారి సహాయమే ఎక్కువగా పొందాను—శర్మగారు సగర్వంగా అన్నారా మాటని.

మలేషియా అనంతరం సింగపూరు, సింగపూరునుంచి జావా, సుమాత్రా, బాలి (ఇక్కడ ఆయన్ని లుముంబాశర్మా అనే వారుట ఎందరో!)

ఇండోనేషియాలో ఆయన పిండిలో తెలుసువారిని చూశారుట. వారందరూ ప్రస్తుతం అమెరికాలోనే చెరామణి అవుతున్నారుట కూడా. ఈ ప్రాంతాల పర్యటన ముగించుకుని థాయ్‌లాండ్, మలేషియా వెళ్ళారు. భారతదేశానికి తిరిగి వచ్చే ముందు తమ దగ్గర వున్న సైకిలునీ, ఇతర సామగ్రి రెడ్‌క్రాస్‌కి దానం చేసేశారు ఆయన.

నేను వెళ్లిన చోట ఎక్కడా ఏ ఒక్క వ్యక్తినీ సహాయం కోసం అడగలేదు కాని కొందరు తమంతట తామే తమకితోచింది చేశారన్నారు శర్మగారు ఈ విలేఖరి అడిగిన ప్రశ్నకి సమాధానంగా.

తమకి అన్నివిధాలా సాయపడ్డవారిలో ప్రథములు ప్రముఖ కార్మిక నాయకులు పి. వి. దేవన్‌నాయర్ (సింగపూరు), పి. పి. నారాయణన్ (మలేషియా) వారికి ఎంతో ఋణపడి ఉన్నానన్నారు.

ఫోటోలో కన్నా సన్నగా కనిపిస్తున్నారు, ప్రయాణంవల్ల చిక్కిపోయారా?

నిజం చెప్పాలంటే కొంత వళ్ళు పెరిగింది! అన్నారు శర్మగారు నవ్వుతూ.


యాత్రలలో ఎడ్వెంచర్స్ ఏమయినా... అన్న ప్రశ్నకి ఆయన సమాధానం బాంగ్‌కాక్ (థాయిలాండ్ రాజధాని) లో ట్రాఫిక్‌దీపం ఎరుపుకి మారినా గమనించకుండా వెళ్లినందుకు కొన్నిగంటలు థాయ్ జెయిలులో గడిపాను, ఇదే పెద్ద ఎడ్వెంచర్.

శ్రీ శర్మగారు మళ్ళీ సైకిలుమీదనే వాళ్ల ఊరయిన రూర్కెలాకి వెళ్లిపోతున్నారు. ఆయన ఒరియా తమ రెండు మాతృభాష లలో ఒకటి అంటారు. ఇంగ్లీషు, బెంగాలీ, హిందీ, అరవం, మలయాళం కూడా వచ్చు.

(ఒ. వి.)



అయ్యల సోమయాజుల వీరేశ్వరశర్మ



సర్వత్రా, సర్వదా, సర్వథా

కనుకోల్ల హనుమంతరావు

మా మేనకోడలు శైలజ తన ఆటో గ్రావులో సంతకం పెట్టమన్నది.

'నేనెందుకు? తల్లీ. పెద్దాళ్ల చేత పెట్టించుకోవాలి, కానీ' అని చెప్ప బోయాను.

'నీవు పెద్దాడివేగా మావా' అంది మాటలమూట. 'పెద్ద' అన్న పదానికి 'గొప్ప' అన్న నానార్థము వున్నదని దాని కింకా తెలీదు.

సరే నని, ఆలోచించి 'తోటివారిని ప్రేమించు' అని వ్రాశిచ్చాను.

'మరొకటి మావా...' అని చిన్నది ప్రాధేయపడింది.

'ఎక్కడ్నుంచి వూడిపడుతాయే, వ్రాయ టానికి' అంటూ.

'నీలోని మంచిదనం,
నిస్సహాయుల కవుసరం.
మంచిదనం నీ పంచన
మడిగట్టుక కూచుంటే
శుష్కించిన న్యాయానికి
దిక్కెక్కడ, మొక్కెక్కడ?
పొగరెక్కిన అన్యాయం,
పొంగకుండా వుండలేదు.
పొంగుజారు కలుగజేసి,
పొందు పుడమిని మంచిపేరు.'

అని వ్రాసి దాన్ని సమాధాన పర్చాను.

'మరొకటి మావా...' అని కొసరింది.

'ఇహ చాలు, వూరుకో' అంటూ మా చెల్లెలు, మేనకోడలి నాలుకకి తాళంవేసింది.

'నేనీసారి వచ్చినపుడు మూడోసారి ముచ్చటగా వ్రాస్తానుగా' అని అభయమిచ్చాను, దాన్ని చిన్నబుచ్చడ మెందుకని.

'అలాకాదు. నీవు నెల్లూరుచేరాక నాకు వెంటనే వ్రాశిపంపాలి' అని శాసించింది.

'సోకే' అని కంపార్టు మెంటులోకి అడుగుపెట్టాను.

సంసారభారం పొంటరి ఇల్లాలి కప్ప జెప్పి దూరదేశానికి బయలుదేరిన ఆఫీసరు లాగ, రైలు ఢిల్లీవదిలి మద్రాసుకి దిగు లుగా బయలుదేరింది. తన కెదురొచ్చే ప్రకృతి సౌందర్యా న్నంతటినీ అనుభవించి వెనక్కి నెట్టేస్తూ, కిన్నెరసౌందర్యం అను భవించేందుకని ఉరకలెత్తిన సముద్రునిలాగ రైలు చరచరా వెళ్లిపోతున్నది ఈ రోజుల్లో దూరప్రయాణాలు అంత బాధకరంగా లేవు, సగానికి సగం వ్యవధిలో రైళ్లు తమ తమ గమ్యస్థానాల్ని చేరుకొంటున్నా, జనం మాత్రం రైళ్లు మందకొడిగా నడుస్తున్నా యని, విమర్శనలు చేస్తూనే యున్నారు; ఎన్ని కోర్కెలు తీర్చినా, ఎన్ని బుజువులు చూపినా భక్తి కుదుర్చుకోలేని నాస్తికుల్లాగ.

మేము ఎక్కిన 'జనతా ఎక్స్‌ప్రెస్'ని 'కన్నతల్లి'లా ఆహ్వానించింది, ఇటార్సీ స్టేషన్ ప్లాట్‌ఫారం. నాతో ఢిల్లీనుంచి ప్రయాణంచేస్తున్న రామానుజంగారు మంచి నీళ్లు మరచెంబులో నింపుకోవటానికని రైలుదిగారు. గిట్టేవాళ్ల సంఖ్యకంటే, పుట్టేవాళ్లసంఖ్యే ఎక్కువా? అన్న అను మానం బలపరుస్తున్నట్లు, రైలు దిగేవాళ్ల సంఖ్యకంటే, ఎక్కేవాళ్ల సంఖ్యే ఎక్కువగా వుంది. అందులోనూ 'దరిద్రుడికే సంతానం ఎక్కువ'న్నట్లు అన్‌రిజర్వుడు థర్డ్‌క్లాస్ బోగీలోనే స్క్వేర్‌ఫుట్ ఆవరణలో నలుగురు చొప్పున జనం క్రిక్కిరిసి యున్నారు. బ్రతికేదెట్లు? ప్రయాణం, తలపెట్టక బోయినా బాగుండేడిది. హఠాత్తుగా ప్రయాణం పెట్టుకుంటే 'డబ్బుపోయె, సుఖంపోయె' అన్న పరిస్థితి ఏర్పడుతుంది.

'కన్నతల్లి' వొడిలో విశ్రమించాక చన రాక చనినట్లు రైలు మందంగా బయలు దేరింది రామానుజంగారు జారిపోయే పంచని సరిచేసుకొంటూనే రైలందుకొన్నారు. ఆయిన శ్రీ తాతాచార్యులవారి పోలికల్ని నూటికి నూరుపాళ్లు గుత్తకు పుచ్చుకొన్నారు. ఢిల్లీలో స్థిరపడి పదేళ్లు కావస్తున్నది. మరో నలుబదేండ్లు గడచినా తన 'సహజ సంపత్తిని' పోగొట్టుకొనే అవివేకుడు కాదని తెలుస్తూనే యుంది. హిందీ అరవస్టైలిలో మాట్లాడుతారు. ఇంగ్లీషులో మంచి ప్రవేశ ముంది. మంచి పొడగరి. ఎదుటివారినుంచీ గౌరవం ఇట్టే పుచ్చుగోగలరు. అది వారి అదృష్టం. ఆయన నన్నూ ఆకర్షించారు.

ఆయన రైల్లోకి తిరిగివచ్చిన క్షణం 'అందమయిన కోతిపిల్ల, మా అరవ ఫ్రెండు' అని ఒక కంఠం పూర్తి ఆంధ్రత్వంతో గానంచేశింది.

'బెజవాడ చేరేలోగా వీడినొక ఉడుకు ఉడికిద్దాం, రా...'అని మరో కుర్రాడి కంఠం వంతపాడింది. బహుభాషా కోవిదుల కయినా సరిహద్దు రాష్ట్రాలభాషలు రాకపోవడం, కద్దు. కుర్రాళ్లు ఏమి పేలుతున్నారో, రామానుజంగారికి బోధపడలేదు

రైలువేగం పుంజుకుంటున్న కొద్దీ, ప్రయాణికులమధ్య సహకారము ఏర్పడుతూ వుంది. రామానుజంగారు తనకి 'నక్షత్రైటు దురాక్రమణ' పద్ధతిరాక, న్యాయంగానే లభ్యమైన జాగాలో కాళ్లుజాపి సదుపాయంగా కూర్చొన్నారు—ఆ యిద్దరి కుర్రాళ్లల్లో అప్పారావుకంటికి రామానుజంగారి సుఖము నలుసయింది.

'ఇదిగో, రంగారావోయ్. ఆ అరవ సన్నాసిని కాళ్లు ముడుచుకోమను. వాడబ్బ చోటులాగ ఏమిటా దర్జావాలకం, వాడూనూ? ఏయ్! నిన్నే—సర్దుకో...' మర్యాదలేని కంఠం! తెలుగుభాష వీడికెందుకు వొంటబట్టిందని విచారించేను. మర్యాద పట్టికుగా ఖూనీ కావటం సహించలేకపోయాను. వీడి పొగరు అణచడానికి ఎవరో ఈపాటికి అవతారమెత్తేయుంటారు. దుష్టుడికి నోరే బలము. ఏం చేస్తాం? అని సరిపెట్టుకొన్నాను. రామానుజంగారికి అదృష్టవశాత్తూ ఈ గొడవింకా అర్థం కాలేదు.

రాత్రి భోజనాల సమయం. డైనింగ్ కారులో మాకిద్దరికీ ఎదురుగ్గా అప్పారావు, రంగారావులు వచ్చి కూర్చున్నారు. సంభాషణ మళ్లీ మొదలు; నాకు వినబడేటట్టు, రామానుజంగారికి తెలిసేటట్లు.

రంగారావు: డైనింగ్ కారులో వంటకాల స్టాండర్డు పడిపోయిందోయ్. ఈ అరవల మేనేజిమెంటునుంచి బయటపడితేనే తప్ప, ఆంధ్రులకి సరయిన భోజనం ఏర్పడదు. ఏ రూట్లో చూచినా, వీళ్లే!

అప్పారావు: అవునయ్యా! భోం చేస్తున్నా ఎదుటగా ఈ కోతులే ప్రత్యక్షం.

నేను సహనం కోల్పోయాను. 'ఇక్కడ కోతులెక్కడున్నాయి. మనుష్యుల్ని కూడ పోల్చుకోలేకుండా యున్నారు. కుర్రాళ్లు పాపం! కళ్లదోషం వున్నట్లుంది. డాక్టరుకి చూపించుకోండి' అని ఉచిత సలహా

సర్వత్రా సర్వదా సర్వథా

ఇచ్చాను.

'మీ దేవూరు?'

'నెల్లూర'న్నాను.

'అందుకే, అరవ తంబి పొడగిట్టింది. ఎంతయినా మీరూ సాంబార్‌వాళ్లే' అని రంగారావు హేళన చేశాడు.

ముద్ద నోట్లో వుండగానే నవ్వినందుకు అప్పారావుకి పొరబోయింది. 'అంతగా నవ్వించబోకోయ్' అని రంగారావుని వేడుకొన్నాడు.

నేనూ వాళ్లనిఅంతటితో పోనివ్వలేదు.'నేను సాంబారు త్రాగనని చెప్పడంలేదు. అయినా తెలుగు గడ్డ మీదే పుట్టాను. దేశంలో ఆవకాయ, సాంబారు రుచి చూడని వారెవరయినా యుంటారా? ఆ రెండూ విజానికి 'ది బెస్ట్ ఇంటిగ్రేషన్ ఫోర్సస్' ఇన్ అవర్ నేషనల్ లైఫ్' (జాతీయ సమైక్యతకి సహాయకారులు) అని నా అభిప్రాయం. మీ లాంటి బొడ్డువీడని అమాయకులికి ఎలా తెలుస్తుంది లెండి' అని ఎత్తిబొడిచాను.

'చెప్పారు తెద్దురూ, నెల్లూరు తెలుగు గడ్డలో వుందంట. మా బెజవాడ దాటాక అంతా సాంబార్ కంపే' నంటూ అప్పారావు నన్ను ఖండించాడు.

అప్పారావు, రంగారావులు బెనారస్‌లో పరీక్ష లిచ్చి బెజవాడ మీదుగా వాళ్ల స్వస్థలాలకి వెళ్తున్నారు.యువకులు. అరవలపొత్తు గిట్టదు.వాళ్లని నిందించి ప్రయోజనం లేదు. మనదేశం దౌర్భాగ్య స్థితే అంత. రైలు ఎవరి రాష్ట్రం పొలిమేరలు చేరుకుంటే, ఆ రాష్ట్ర ప్రజలు ఇతర్ల మీద ప్రాభవం చెలాయిస్తారు. కొద్ది గొప్ప తారతమ్యాలలో అందర్నీ ఈ జాడ్యం పీడిస్తుందనే నా అభిప్రాయం.

ఢిల్లీ నుంచి బయలుదేరాక రామానుజంగారు, నేనూ ఎన్నో విషయాలు ముచ్చటించుకొన్నాం. అన్నింటిలోనూ మాకు ఏకాభిప్రాయం కుదర్లేదు. భాషననుసరించి రాష్ట్రాలు విభజింపబడటం నెహ్రూజీ తెలివి తక్కువదనం, ముందుచూపు లేమికి తార్కాణం అని అభిప్రాయపడ్డారు. వోగులకంటె బాగులే ఎక్కువని నేను వాదించాను. ఆ ప్రసక్తి వదిలి తతిమ్మా విషయాలెన్నో వయస్సు భేదం పాటించకుండా నిర్మొహమాటంగా మాట్లాడుకొన్నాం మా గౌరవానికి భంగం కలుగజేసికోలేదు. అప్పారావు, రంగారావుల ప్రసంగానికి లోనయి, రామానుజంగారు చిన్న బోవటం నాకు బాధాకరమయింది ఆయన ఎవరయితేనేమిటి? తోటి మానవుడు. భాష తెలీకపోయినా, నా రియాక్షన్ అర్థం చేసికొన్నట్లే రామానుజంగారు కనబడ్డారు.

రైలుకి రాజకీయాలతో, మా మల్లగుల్లాలతో సంబంధంలేనట్లు వెళ్లిపోతున్నది. సర్వ ప్రయాసలకీ లోనవుతూ ఎలాగయితేనేం బెజవాడ చేరుకొన్నాం. కొండపల్లి స్టేషన్నుంచే తమ ఊళ్లు వచ్చేసినట్లు రావులిద్దరూ సంతోషించారు. రైలు దిగిపోతూ వాళ్లిద్దరూ రామానుజంగారి వైపు చులకనగా చూశారు. అలాంటి ప్రబుద్ధులు తోటి ప్రయాణికులుగా తటస్థపడ్డందుకు నేనెంత నొచ్చుకొన్నానో నాముఖ కవళికల ద్వారా తెలియజేశాను. వాళ్లు నన్ను ఖాతరు చేయలేదు.

బెజవాడ స్టేషనులో మాకంపార్టుమెంటులోకి మరోవ్యక్తి ప్రవేశించాడు. నడివయస్సులో యుండి, నావలీకంగానే యున్నా అతనిలో రౌడీ లక్షణాలు మూర్తీభవించి యున్నాయి. అలాంటి వ్యక్తులు తమ రాష్ట్రానికి సంబంధించని వారయితే బాగుండునని ఎవరికయినా అనిపిస్తుంది. రామానుజంగారి దురదృష్టము, రౌడీకళ్లు ఆయనమీదే పడ్డాయి; నా దురదృష్టం, ఆ రౌడీ ఆంధ్రుడు కావటం మనిషినుంచి సారావాసన ఘుమాయిస్తున్నది. బోగీ ఖాళీగానే యుంది. అయినా రామానుజంగారు కూర్చొనియుండే కిటికీదగ్గరే తిష్టవేసుకొన్నాడు, రౌడీ సిగరెట్టు వెలిగించి ముఖం మీదికి పొగవదులుతూ 'ఎందాకా ప్రయాణం' అని అగ్గిపుల్ల గిరవాటేస్తూ, నిర్లక్ష్యంగా ప్రశ్నించాడు.

'ఎన్నా? ఎన్నా?' అన్నారు ప్రశ్న అర్థంకాక రామానుజంగారు.

'ఒహో అరవపైత్తికాడివా?' అని అనుమానం తీర్చుకొన్నాడు. నేనింతా చూస్తునే యున్నాను. రామానుజంగారు పొగబాధ భరించలేక 'నాయనా! అటువైపు వెళ్లికూర్చో నీకు పుణ్యం వుంటుంది' ని ప్రాధేయపడ్డారు. రౌడీ విని, వినిపించుకోకుండా పొగని చక్రాలుగా వదులుతున్నాడు.

నేను కలుగజేసికొని: 'ఆయనమీద పొగ వదలకపోతే అటెళ్లి కూర్చోగూడదుటయ్యా?' అని రామానుజంగారిని సమర్థించాను. విన్నాడు, కాదు,



ఫాక్టమ్‌ఫాస్‌తో పండిన ద్రాక్షపళ్ళు ఎన్నడూ పుల్లగా వుండవు

అంతేగాదు. వీర్యవంతమైన, బరువైన, కండగల్గిన, పళ్ళు గుత్తులలో కాస్తాయి. మీ ద్రాక్ష తోటలకు సంకీర్ణ ఎరువు ఫాక్టమ్‌ఫాస్ వాడి, సఖవైన, ఆరోగ్యవంతమైన, క్రిమికీటక బాధల విరోధించగల ద్రాక్ష గుత్తులను ఎల్లప్పుడూ పండించండి.

శిఫారసు చేయబడిన రసాయన ఎరువుల మోతాదులు. కిలోగ్రాములలో

	ఫాక్టమ్ ఫాస్	సల్ఫేట్ ఆఫ్ పొటాష్	యూరియా	సూపర్ ఫాస్ఫేట్
ఒక్కొక్క ద్రాక్ష తీగెకు— (రెండు కత్తిరింపులకు)	·6 20 5	[illegible]	[illegible]	[illegible]

FACT

ఫాక్ట్ కర్షక బంధు

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్,
ఉద్యోగమండల్ - కేరళ

ఆంధ్రప్రదేశ్ ఏరియా ఆఫీసు షాపూర్‌వాడి, హైదరాబాద్ -4

ప్రాంతీయ కార్యాలయాలు:- విశాఖపట్నం, వరంగల్, కర్నూలు, నెల్లూరు

arieS:EKM FT.154 TL

ఏరియా ఆఫీసు:

5—4—5 & 6, పదం విల్లా, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, అబిడ్ సర్కిల్, హైదరాబాద్—1. (ఏ.పి.)

సర్వత్రా సర్వదా సర్వథా

'ఆయన కూచున్నచోటే, నాది సరే' అని ఫీష్మించుకొన్నాడు.

రామానుజంగారు అనునయంగానే 'నాకు నీ సిగరెట్లకంపు, సారావాసన భరించడం కష్టంగాయుంది. అంచేతనన్నా నీవు అక్కడికెళ్లి కూర్చో' అని తనబాధని అభినయంద్వారా వ్యక్తం చేశారు.

రౌడీ బయటపడ్డాడు: 'హారేయ్ నీవు ఎవ్వడ్రా నన్ను లెమ్మంటానికి? బెడవాడ్నుంచీ నెల్లూరివరకూ నాదిరా, రాజ్యం. టిక్కెట్టు లేకుండా తిరిగినా, ఏ ఒక్క లంజకొడుకూ ఎందు కెక్కావని అడగరు. తెల్సా! గట్టిగా మాట్లాడితే మొత్తుతాను. జాగ్రత్త' అని బెదరించాడు.

నిషాలో వున్నాడేమో, వెధవని సీరియస్‌గా తీసికోగూడదని అనుకొన్నాను కాని వాళ్ళు తెలిసే మాట్లాడుతున్నాడు. రామానుజం గారు ధైర్యంచేసి 'నీవు లేవక తప్పదు.' అని తీవ్రంగా అన్నారు. రౌడీ ఆయన్ని మెడపట్టి చేయివేసి బలవంతంగా తలుపు దగ్గరికి నెట్టి 'హారేయి. ఇక్కడ కాదురా నీ ప్రతాపం గుమ్మడిపూండిదగ్గర. ఒక్క నెవరున్నారు, నీ జెజెనాయాలు. అంతవరకూ కాళ్లకింద చెప్పులాగ వుండు.' అని ప్రగ ల్భాలుకొట్టాడు. సజ్జనుడికి నోరు గుండెలో వుంటుందంటారు. రామానుజంగారు తల వంచారు.

నేను తలపంచలేదు. మర్యాదగా అన్నాను: 'నీవు అక్కడ్నుంచీ లేవకపోతే నెట్టించాల్సి వస్తుంది.'

'నీ తాతతో చెప్పుకో' అన్నాడు, మరి ఇహ అప్పీలులేనట్టు.

టిక్కెట్టు కలక్టరువచ్చి మా టిక్కెట్లని తనిఖీచేశాడు. రవుడీగాడి టిక్కెట్టు తనిఖీచేస్తాడేమోనని ఆశించాను. అలా జరుగలేదు.

'ఏం, సామీ? బాగుండావా?' అని రవుడీ పలుకరించాడు.

'ఆఁ నీదయ' అని ముక్తసరిగా సమాధానమిచ్చాడు, టిక్కెట్టు కలక్టరు.

'ఆయన టిక్కెట్టు ఎందుకని తనిఖీ చేయలేదు?' అని ప్రశ్నించాను టిక్కెట్టు కలక్టరుని, మరచాడేమో అన్న అనుమానంతో, రవుడీ దగ్గర టిక్కెట్టులేదనే విశ్వాసంతో.

'మీకెందుకు? అది నా గొడవ' అని మొండి సమాధానం యిచ్చాడు.

'అదేం సబబండీ' అని వాదించాను.

'సబబూలేదు. సబ్బూలేదు. ఈరోజే కాదు; ఏరోజూ తనిఖీ చేయను.'

'ఎందుకని.'


'మీ కనవసరం.'

ఈయనకూడ అప్పీలు లేరగొట్టేడు. 'ఇప్పుడేమంటావు' అన్నట్టు రవుడీ నావంక చూశాడు. ఎవర్ని నిందించాలో తోచలేదు. బోగీలో తతిమ్మావాళ్ల టిక్కెట్లని తనిఖీ చేసి టిక్కెట్టు కలెక్టరు వెళ్లిపోయాడు.

'మనకెందుకు బాబూ, వాడి మానాన్న వాడిని పోనీండి. లోకమంతా అట్లాగేవుంది' అని ఒక ముసలాయన నాకు సలహాయిచ్చాడు. నాకు ఉద్రేకం వచ్చింది అన్యాయాన్ని ప్రతిఘటించాలి. నాకు కాదని కూర్చోలేక పోయాను ఆంధ్రదేశం నడిగడ్డలో ఒక వ్యక్తికి ఇంతటి అన్యాయం జరగటం నేను సహించలేక పోయాను. తర్కించుకొన్నాను. ఎవరిది న్యాయం? ఎక్కడుంది, న్యాయం? ఒక నిశ్చయానికి వచ్చాను. బాపట్ల స్టేషనులో మా దూరపుబంధువు స్టేషన్ మాస్టరుగా వున్నట్టు గుర్తు. ఆయన సహాయం అర్థించి, ఈ రవుడీ చేత తగిన గడ్డి తినిపించాలి. రెండుదినాలుగా రామానుజంగారికి జరిగిన అన్యాయానికి ప్రాయశ్చిత్తం ఆంధ్రదేశం పొలిమేర దాటకుండానే జరగాలి. రంగారావు, అప్పారావులు తప్పించుకొన్నారు; ఈ రవుడీ తప్పించుకోవటానికి వీల్లేదు.

బాపట్ల స్టేషను రానే వచ్చింది. వెంటనే దిగి, మా దూరపు బంధువుకి అంతా టూకీగా చెప్పి, రవుడీని చూపిస్తూ 'ఈ బాడ్ కారెక్టర్‌ని, టిక్కెట్టు లేని ప్రయాణికుని, మీ కస్టడీలోకి తీసికోండి' అని కోరాను. తగిన బందోబస్తుతో వచ్చి రవుడీని తమ స్వాధీనం చేసుకొన్నారు. ఇంత జరుగుతుందని రవుడీ ఊహించలేక పోయాడు: 'బద్మాష్! ఇంతపని చేస్తావ్. నీవూ, నేనూ ఈ లైన్లో కల్సుకోక పోతాం? అప్పుడు చూడు, నా తడాఖా!' నేను మాట్లాడలేదు.

రైలు కదిలే వేళయింది. టిక్కెట్టు లేకుండా ప్రయాణించే లపరాధుల్ని స్టేషన్ మాస్టరికి లప్పచెప్పి, ఆ టిక్కెట్టు కలెక్టరే మరో కంపార్టుమెంటులోకి ఎక్కాడు.



నాకు నవ్వొచ్చింది, టికెక్కెట్టు కలక్టరుగారి డబుల్ స్టాండర్డ్సుకి.

మా బంధువులనుంచి 'వస్తానని' 'సెలవు తీసికొంటూండగా రవుడీ, నాతో 'తెలుగోడి వయ్యుండి ఇంకో తెలుగోడికి అన్యాయం చేస్తావ్ ! ఆ అరవపోడు నచ్చాడూ ? చిత్రంగానేయుంది'అని ఈసడించుకున్నాడు.

'నీవు రామానుజం అంత మంచివాడ వయ్యుంటే నిన్నే సమర్థించేవాడినని' జదులిచ్చాను. మాట విన్నాడో లేదో, మలుపు తిరిగి అదృశ్యమయ్యాడు,పోలీసు బృందంతో.

కంపార్టుమెంటులో రామానుజంగారికి అంతా వివరించాను.

'నా ప్రాణం దక్కించావు. నీకు నా కృతజ్ఞత వెల్లడించుకుంటున్నాను' అని ఆగి 'తెలుంగువాళ్ళు మంచివాళ్ళు' అని తెలుగు జాతినే మెచ్చుకొన్నారు.

'అవును, మరి కారాలు, మిరియాలు రుచి చూచారు. తెలుగువారి మంచిదనం రుచి చూడకుండా మా పొలిమేరదాటితే మా కపకీర్తి కదూ. మా మనస్సు తీపిదనం రుచి చూశారుగా. అందరికీ పంచండి' అని భావోద్రేకంతో అన్నాను.

'మీ ఆవకాయో?' అన్నారు, తులిపిగా.


'నయం. ఢిల్లీ కాస్మోపాలిటన్ ఆవకాయ రుచి చూచి యుంటారు, ఈపాటికి. 'ఇంటీరియర్ ఆంధ్ర ఆవకాయ' రుచి చూశారు, కారు. అదృష్టవంతులు' అని ఆవకాయ రహస్యం వివరించాను. రామానుజంగారు ఆప్యాయంగా నవ్వారు.


ఒక సాంబార్‌గాడు నెల్లూరిలో దిగాడు.

ఇంటికెళ్ళాక మా మేనగోడలికి నేనిచ్చిన హామీ గుర్తుకొచ్చింది. ఆలస్యం చేయకుండా:

'చేయగల్గిన మంచి
సర్వత్రా, సర్వథా
అందరికీ, సర్వదా
నీ శక్తివంచనలేక చేయి, ఉర్మి!'
—నీ మామ.

అని వ్రాసి పోస్టు చేశాను. ●





ఒక వారం విపరీతం


ఫాలాక్షుడు

అనుమానం- ఆవేశం

కిట్టంపట్టి అనే వూళ్లో మారియప్పన్ అనే ఆయన తన భార్య చిన్నకణ్ణు ప్రవర్తన మీద అనుమానపడి, ఆనక ఆమెను సాధించ నారంభించాడట. భర్త పోరు పడలేక చిన్నకణ్ణు తన రెండేళ్ళ కొడుకును కూడా వదిలేసి, పుట్టింటికి [మోట్టూరు] వెళ్ళిపోయిందట. దాంతో పిల్లాడిని సముదాయించడం చేతకాని మారియప్పన్ మోట్టూరు వెళ్ళి గొడ్లను కాస్తున్న తన భార్యను తనతో వచ్చేయమని శతవిధాల బ్రతిమాలాడట. ఆమె ఎంతకీ లొంగకపోయేసరికి కోపంతో కత్తి తీసుకు నామెను పదకొండు సార్లు పొడిచి చంపేశాడట.

స్కూటర్ ప్రమాదాలు

కన్నడ సినిమా హాస్య నటుడు నరసింహరాజు పద్దెనిమిదేళ్ళ కొడుకు శ్రీకాంతరాజు బెంగళూరు క్వీన్స్ రోడ్డులో స్కూటరు మీద పోతుండగా టైరు పంచరై తిరగబడి, విపరీతమైన గాయాలు



తగిలి, ఆసుపత్రిలో 28 ఫిబ్రవరిన మరణించారుట. హొన్నప్ప బసప్ప సాజన్ అనే 35 ఏళ్ళ ఆయన స్కూటరు బెంగుళూరు ఆనందరావు సర్కిలు ప్రాంతంలో వో లాంతరు స్థంభాన్ని గుద్దేసరికి ఆయన చనిపోయాడట. [22 తేదీన]

* * *

తిరువరంబు అనే గ్రామంలో శివరాత్రి నాడు రాత్రి ఎనిమిది గంటలకు 23 ఏళ్ళ రసల్లా ఖ్యాన్ అతను వంటరిగా స్నానానికి వెళుతుండగా మాటుపట్టి గ్రామానికి చెందిన చిన్నప్ప శెట్టి అనే అతను మరొకతని సహాయంతో అతన్ని ఎదుర్కొని కత్తితో పొడిచాడట. గాయమై రక్తం కారుతున్నా, ప్రాణాలను కాపాడుకుని ఖ్యాన్ పారిపోయేసరికి వారిద్దరూ వెంట పడి పొడిచి పొడిచి చంపేశారట.

హాట్ పాంట్ లలో అమ్మాయిలు !

మొన్నామధ్య పుట్టిన హాట్ ప్యాంటులు చాలా అసహ్యకరంగా వున్నాయని వాటిని తొడుక్కున్న వో ముగ్గురు అమ్మాయిలను వో కాలేజీ అధికార వర్గం లోపలికు రానివ్వలేదట. ఆ మెయిడెన్ హెడ్ కాలేజీ చర్యమీద నిరసన చూపుతూ హాట్‌ప్యాంటులు—పూర్వం మినీస్కర్టులకన్నా తీసిపోవనీ, కనుక దీని అంతు చూస్తామని స్టూడెంటు లీడర్ శపథం పట్టారట—దేని అంతు!!

హాట్‌ప్యాంటుల అంతు కాదు— కాలేజీ అధికారుల చర్య అంతు— ఇది ఇంగ్లండ్ విపరీతం.

జోకులు కానివి

నీ కులం ఏమిటో నాకు తెలీదు. నన్ను ముట్టుకోడానికి రక్ వీల్లేదు అని వోటు వేయ వచ్చిన ఒకామె పోలింగు ఆఫీసరును నిలదీసి, తన వేలి మీద చుక్క పెట్టనివ్వలేదట. పోన్లే అనుకుని ఆ ఆఫీసరు చుక్క ఆమెనే పెట్టుకోమని ఇంకు అందిచ్చాడట. ఇది క్తైరా [పాలానా]లో జరిగింది. దబ్‌హన్‌లో మరో వోటరు మహాశయుడు గమ్మున వోటు కాగితాన్ని రెండు ముక్కలుగా చింపి, వోముక్క జేబులో వేసుకుని ఇంకో ముక్క వోటు పెట్టెలో వేయబోయాడట. ఇదేమిటంటే సినిమా హాల్లో కూడా యిలాగే గదా చేస్తారు అని నివ్వెరబోయాడట.

ప్రతి కుటుంబానికి కనీసం ఒకకారు, ఒక సొంత యిల్లు వుండేలా చేస్తాము. ఏటా అయిదు మిలియనుల యిళ్ళు కట్టాము. పోను పోనూ ఏడాదికి ఇంకా యీసంఖ్యను ఎక్కువ చేస్తాము అవటాని స్వతంత్రపార్టీ బయట పెట్టిందట.

ఇండియా విమానాన్ని లాహోరు తగలెట్టడం ఒక్క బూటకమని, ఆ రోజుకో రోజు ముందే మన విమానంలోంచి ఇంజను, సీటులు, తదితర విలువైన సామానులు తీసేసి ఆనక ఒట్టి విమానానికే మంట పెట్టారని, అది కూడా భుట్టో మత్వత్తు మీదనే జరిగిందని పాకిస్తాన్ నుంచి భారతదేశం వచ్చిన వో వ్యక్తి విపులీకరించారట.

విడుదలకోసం విన్నపం

నాకు అయిదేళ్ళు కారాగార శిక్ష విధించారు. జైలు క్రమశిక్షణ చట్టం.. తదితర చట్టాల ప్రకారం ఒక సంవత్సరం మూడు నెలలు, గాంధీ శత సంవత్సరోత్సవ సందర్భంగా ఆరు నెలలు, ప్రపంచ తమిళోత్సవ సందర్భంగా ఆరు నెలలు కలిసి రెండు సంవత్సరాల మూడు నెలలు నా జైలు శిక్ష కాలంలో తగ్గుతుంది అనగా నా జైలు శిక్ష రెండేళ్ళ తొమ్మిది నెలలు మాత్రమే వుండాలి. కానీ, నేనీ నాటికి [24 ఫిబ్రవరి] రెండేళ్ళ పది నెలల పదకొండు రోజుల నుంచీ జైల్లో వుంటూన్నాను కనుక నన్ను వెంటనే సదరు కోర్టువారు విడుదల చేయవలసి యున్నది అవటాని నటుడు యం. ఆర్. రాధ కోర్టును కోరారట. ఆయన యం. జి ఆర్.పై హత్యాప్రయత్నం, [తన మీద తానే] ఆత్మ హత్యా ప్రయత్నం నేరాల మీద జైలు శిక్ష అనుభవిస్తూన్నారు.

పరాకాష్ఠనందుకున్న సమ్మె

మీరిచ్చే బోనసులు మాకు చాలటం లేదు. ఇంకా ఎక్కువ యిచ్చి తీరాలి అవటాని కోటా [జైపూర్]లో జె. కె. సింథటిక్స్ పనివారు ఫిబ్రవరి 23 వ తేదీన సమ్మె ప్రారంభించి, 24 వ తేదీ నాటికి విజృంభించారట నాందిగా ఆ ఫ్యాక్టరీ కరెంటు, టెలిఫోను తీగెలు, నీరు పంపులు విరిచి, తెంపేసి పారేశారట. ఫ్యాక్టరీలో పోలీసు గుడారం వద్ద నున్న వో పోలీసు వ్యాను డ్రెయివర్ని చావబాది, ఆనక నీళ్లల్లో తోసేశారట. ఆతని ట్రక్కుకు నిప్పంటించారట. అందిన కాడికి బల్లలు, కుర్చీలు, ఆఫీసు రికార్డులు, తదితరాలు ధ్వంస నాశనం చేశారట. అంతతోనూ ఆగక, గిడ్డంగుకు నిప్పంటించారట. లోపలున్న విలువైన సామగ్రి అంతా బూడిదై పోయిందట.





తమిళనాడుకు చెందిన మెల్లావపూరు అనే గ్రామంలో రోడ్డు మీద పడున్న చిన్నలోహపు కడ్డీ ముక్కవంటి దానిని వో కుక్క కరచి, నమల ప్రయత్నించే సరికది డాం అని పేలి, దాంతో ఆ కుక్క తల ఎగిరి అవతల పడిందట. ఆ లోహపు గొట్టం ముక్కలో పేలుడు పదార్థం ఎందుకు వున్నది. అది ఆ రోడ్డు మీద ఎందుకున్నదీ అన్న విచారణ పోలీసు చేస్తోంది.

భార్యపీక నులిమిన భర్త

తన భర్తకు, ఆయన స్నేహితుని కూతురికి అక్రమ సంబంధం వుందని పసిగట్టిన శకుంతల అనే ఆమె తన భర్త శ్రీనివాస్‌ని నిలదీసి అడిగి, రంధి పెట్టుకునేసరికి ఆయన ఆమె పీక నులిపి చంపి పారిపోయాడట. ఇది ఢిల్లీలో జరిగింది.

లైట్స్ ఆన్

బర్‌హంపూరు సెంట్రలు జైలులో 24వ తేదీన ఉదయం తొమ్మిది గంటలకు నక్సలైటు వార్డు [కావలాదారులలో పెద్ద] దారు విరంజన్ కరాల్‌ని ఆ వార్డులోని వారు కత్తితో పొడిచి చంపేశారట. జైలు అధికారులు వస్తే వారి మీద రాళ్ళ వాన కురిపించారట పోలీసులు జరిపిన కాల్పుల్లో ఏడు మరణాలు, పెక్కు గాయాలు తేలాయి. 23 వ తేదీన కలకత్తాలో మూడు, నాడియలో ఒకటి,! జాల్‌పాయ్‌గురిలో మరోటి, వెరసి అయిదు హత్యలు జరిగాయట.

22వ తేదీ రాత్రి సుమారో డజను మంది ముషిరాబాదు స్టేషనులోకి జొరబడి, అసిస్టెంటు స్టేషను మాస్టరు గదిలో వున్న టెలిఫోను, ఇతర లైనులను పీకి పాకం పెట్టి, ఆయన్ని విరోదన్ని ఆఫీసు ఫైళ్ళకు నిప్పంటించి వెళ్ళిపోయారట.

ఎన్నికల ప్రచారం చేస్తున్న నారాయణ్ దూబే అనే ఆయన్ని 24 వ తేదీ బలిడ్ గ్రామంలో ఎవరో కాల్చి చంపేశారట. ఆయన మాపార్టీ వారని కాంగ్రెసువారూ, కాదు— మాపార్టీవారేనని జనసంఘం వారూ వాదులాడుకుంటున్నారట. హంతకుని ఆచూకీ కోసం పోలీసు ప్రాకులాడు తోంది.

వెస్ట్‌బెంగాల్‌లో 26వ తేదీన కనీసం వో ఏడు హత్యలయినా జరిగుండి వుంటాయట. 26వ తేదీ రాత్రి బారానగర్‌లోని జ్యోతిబాసు ఎన్నికల కార్యాలయం మీద బాంబులు వేసిన సందర్భంలో ఒక సి. పి. ఎం. వ్యక్తి చనిపోడమే గాక చాలామంది గాయపడ్డారట.

కలకత్తా కాసిపూరులో వో పోస్టలు వ్యాను మీద బాంబులు విసిరి, అందులో వున్న డబ్బు తస్కరించాలని చూశారటెవరో. దీన్ని ఆపుతూ పోలీసులు చేసిన కాల్పుల్లో వో వ్యక్తి చనిపోయాడట [27వ తేదీన], ముర్షిదాబాదు జిల్లా కంది అనేచోట ఎన్నికల ఆఫీసు నుంచి 24 వ తేదీ రాత్రి ఇంటికి తిరిగి వస్తున్న పూర్ణ బెనర్జీ అనే జనసంఘ వ్యక్తిని ఎవరో పొడిచి చంపేశారట.

* * *

మెహసేనా జిల్లాకు చెందిన ఛానాస్మా అనే గ్రామంలో వో ఆచారం వుందట. ఒక ప్రాంతంలో వున్న అధికులం అని చెప్పుకునేవారు మరో ప్రాంతంలో వున్న అల్పులు అనే వారి ఆడపిల్లలను వివాహం చేసుకుంటారట కాని, తమ ఆడపిల్లలకు అక్కడి మగవారితో పెళ్ళిళ్ళు చేయరట. ఎనిమి దేళ్ళ క్రితం అల్పులు అనే తెగవారు ఎందురు తిరిగి, తమ ఆడపిల్లలను కూడా అధికులకు యిచ్చి పెళ్ళిళ్ళు చేయటం మానుకున్నారట. దాంతో ఇప్పటికి అధికులం అనే వారిలో విద్యావంతులైన యువకులో రెండు వేల మంది వివాహాల్లేకుండా వుండిపోయారట. ●

మల్లెలు పరుగులెత్తిలు

యర్రం చంద్రశేఖరం

జరిగిన కథ

లక్ష్మయ్యగారొక మోతుబరి రైతు. శాంత ఆయనకి ఏకైక కుమార్తె. తల్లిదండ్రులు లేని మేనల్లుడు రామాన్ని చిన్నప్పటినుంచి తనే పెంచి పెద్ద చేస్తాడు రామం చదువు హెచ్.ఎస్, సి.తో ఆపేసి వ్యవసాయపు పనులు చూసుకుంటాడు. అతను పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగా వుంటాడు. శాంతను కాలేజి చదువుకు పంపిస్తారు. కాలేజిలో ఆమెకి శారద అనే బీదవిద్యార్థిని స్నేహితురాలవు తుంది శారద విషాదగాథ శాంతను కదిలించి వేస్తుంది శారదకి ప్రభాకరం పరిచయమవు తాడు ప్రభాకరానికి కాశీలో ప్రసాద్ స్నేహితు డవుతాడు. ప్రభాకరం దుష్టకు స్వభావాన్ని కని పెట్టి ప్రసాద్ అతని ప్రవర్తనని మార్చాలని ప్రయత్నం చేస్తాడు రామంపై శాంతకి అభిమానం. శాంతలో మార్పుకి కారణం అవ గతం కాలేదు శారదకి.

10

హైదరాబాదులో ప్రతిసంవత్సరం జరిగే యిండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ఆ సంవత్సరం కూడా జరుగుతూ ఉంది. ఎగ్జిబిషన్‌ను జంట నగరాలలో నివసించే ప్రాంతీయులు మీనాబజారు అనికూడా అంటారు.

గాంధీభవన్‌కు వెనుకభాగంలో కొన్ని ఎకరాల వైశాల్యంలో ఎంతో ఆకర్షణీయంగా ప్రతిసంవత్సరం జనవరి పదవ తేదీనుండి ఎగ్జిబిషన్ ప్రారంభమౌతూ ఉంటుంది. రకరకాల దుకాణాలు రకరకాల పారిశ్రామిక కేంద్రాల నమూనాలు ప్రభుత్వ సంస్థల అభివృద్ధిని వివరించే మోడల్ రూములు, చిన్నపిల్లల రైలు, వినోద కార్యక్రమాలు, నృత్యప్రదర్శనాలు, రంగుల రాట్నాలు, చిన్నతరహా సర్కస్‌లు, మ్యాజిక్ ప్రదర్శనలు, ఒకటేమిటి? వివిధ రకాలైన కార్యక్రమాలతో చూడ ముచ్చటగా ఉంటుంది.

రంగు రంగుల దీపాలతో వివిధరకాల మనుషులతో, వింతసందడితో కళకళలాడుతూ ఉంది ఆ ఎగ్జిబిషన్.

చూడాలని ఉత్సాహంతో వచ్చేవారితో, చూసి ఉత్సాహంగా వెళ్ళిపోయేవారితో కోలాహలంగా ఉంది.

రామం, శారద, శాంత ఎగ్జిబిషన్‌కు వచ్చేసరికి రాత్రి ఏడు దాటింది ముగ్గురూ కలిసి ఆ ఎగ్జిబిషనంతా ఒకసారి చుట్టివచ్చారు. ఆ తర్వాత ఒక్కటొక్కటే వివరంగా చూడసాగారు.

'బావా...! నాకు ఆ చీరె కావాలి.' లక్ష్మి క్లాత్ ఎంపోరియంలో ఉన్న ఒకచీరెను చూపిస్తూ అంది శాంత.

'తీసుకో శాంతా!' అని శారదవైపు చూస్తూ 'శారదా! నీవుకూడా ఒకటి తీసుకోమ్మా!' అన్నాడు రామం.

'నాకెందుకన్నయ్యా? ఉన్నవి చాలు'

'అదేమిటమ్మా? నీవద్ద లేవని తీసుకోమంటున్నానా?'

'శాంత తీసుకుంటే నేను తీసుకున్నట్లే నన్నయ్యా! ఇప్పుడు కడుతున్నవన్నీ శాంత చీరెలేగా!' నవ్వుతూ అంది శారద.

'నా తృప్తికోసమైనా తీసుకో అమ్మా!' ఎంతో ఆప్యాయంగా అన్నాడు రామం.

శారద యింకేమీ మాట్లాడలేక పోయింది—

ఎర్రనిరంగుపై నల్లనిపూలున్న సిల్కు చీరె ఎన్నుకుంది శాంత—

తెల్లని రంగుపై పసుపుపచ్చని జరీ పూలున్న నేతచీరెను ఎన్నుకుంది శారద—

వారి మనస్తత్వాల కనుగుణంగా వారు చీరెలు ఎన్నుకున్నట్లు గ్రహించాడు రామం—

ప్యాక్‌చేసి యిచ్చిన చీరెలను తీసుకొని మెల్లిగా నడుస్తున్నారు వివరంగా అన్నీ చూసిన తర్వాత ఎగ్జిబిషన్‌కు మధ్యలోఉన్న ఫౌంటెన్‌వద్ద కూర్చుని అలసట తీర్చుకో సాగారు.

'ఎలా చదువుతున్నారు?' జిందా తిలిస్మాత్ ఎడ్వర్టైజుమెంటు చూస్తూ అడిగాడు రామం.

'బాగానే చదువుతున్నాం బావా! శారదకు మొన్నటి హాఫీయర్లీ ఎక్సామినేషన్సులో ఏవరేజా సెవంటీ పర్సెంట్ మార్కులు వచ్చాయి ..'

'మరి నీకో...?' శాంతమాట పూర్తి చేయకుండానే ఆదుర్దాగా ప్రశ్నించాడు.

'ఎయిట్ సిక్స్టీ పర్సెంట్!'

'వేరీగుడ్! ఇలాగే యిద్దరూ క్లాసు తెచ్చుకోవాలి. శాంతా నీవింకా కృషిచేయాలి శారదను అందుకో గలిగాలి'

'అలాగే బావా!' సిగ్గుపడుతూ అంది శాంత.

'అమ్మా శారదా! నీవు చక్కగా చదవడమే కాకుండా శాంతకూడా ఆవిధంగా చదివేలా చూస్తున్నావు. నిన్నెలా అభినందించాలో తెలియడం లేదమ్మా!'

'అన్నయ్యా! ఇందుకు నేను ప్రత్యేకంగా చేస్తున్నదేముంది? శాంత చురుకైనది. తెలివైనది. చక్కగా చదువుకుంటూ ఉంది. ఆ విపత్కర సమయంలో శాంతే నాకు తటస్థపడి ఉండకపోతే నేనేమైపోయి ఉండేదాన్ని? మీరు నాకు చేస్తున్న దానిలో యిది ఎన్నోవంతు?' చెమ్మగిలిన కళ్ళను తుడుచుకుంటూ అంది శారద.

'బాధపడకమ్మా! ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ కనీస ధర్మం! కనీస ధర్మాన్ని నిర్వర్తించడం కూడా ఒక గొప్పేనా?' లాలిస్తున్నట్లుగా ఉన్నాయి రామం మాటలు.

'శారూ...! నీకు ఎన్నిసార్లో చెప్పాను. ఒకటికి పదిసార్లు మమ్మల్ని పొగడవద్దని. అయినా వినడం లేదు.' అని రామం వైపు తిరిగి 'బావా! ఇంకా మన ఊరి విశేషాలేమిటి?' ఆ సంభాషణను అక్కడికి త్రుంచుతూ అంది శాంత.

'ఏమున్నాయి. ఆస్పత్రి భవనం ముందు చక్కని పూలచెట్లు, క్రోటన్సు వేయాలనుకుంటున్నాను. పూలమొక్కల గురించిన వివరాలు స్త్రీలకే ఎక్కువ తెలుస్తాయి. అందుకు మీ సలహా కావాలి.'

'బావా! ఆస్పత్రి చుట్టూ ఎర్రగులాబీ మొక్కలను వేయించు. ఎర్రగులాబీలు ఎంతో అందంగా ఉంటాయి. అవంటే నాకెంతో ఇష్టం!'

'నీకు ఏ పూలు ఇష్టమమ్మా?' శారదను చూస్తూ ప్రశ్నించాడు రామం.

'మల్లెపూలన్నయ్యా!'

'బాగుంది. మీ యిద్దరి అభిరుచులు, ఇందాక మీరు చీరెలను ఎన్నుకున్నప్పుడే గ్రహించాను. మల్లెమొక్కల మధ్య ఎర్రగులాబీ మొక్కలను నాటితే మల్లెల మధ్య ఎర్రగులాబీలు పూస్తాయి.'

'అదేమిటన్నయ్యా? ఈ విషయంలో శాస్త్రజ్ఞుల సలహా తీసుకోవడం ఎంతో ముఖ్యం!'

'ఎందుకు?'

'వ్యాధులతో బాధపడే రోగులకు ఏయే రంగులు మనశ్శాంతిని కలిగిస్తాయో వారు శాస్త్రోక్తంగా తెలియజేయగలరేమో?'

'ఇంత చిన్న విషయానికి వారెందుకమ్మా? అన్ని రకాల పూలమొక్కలను తీసుకు వెడతాను. మీరు చెప్పిన మల్లెమొక్కలను, ఎర్రగులాబీ మొక్కలను ఎక్కువగా తీసుకు వెడతాను.' చిరునవ్వుతో అన్నాడు రామం.

శాంత చేతిగడియారాన్ని చూసిన శారద 'తొమ్మిదైంది. అన్నయ్యా ఇక మేము వెడదాం' అంది.

'అలాగే! ఈ రోజు మధ్యాహ్నం రాజమహల్ హోటలులో భోంచేద్దాం! ఆ తర్వాత మీరు హాస్టలుకు వెడుదురుగాని.' అని లేచి మేన్‌గేటువైపు మెల్లిగా నడక సాగించాడు.

అతనిని శాంత, శారదలు అనుసరించారు. భోజనానంతరం రామం సుందరం గదికి, వారిద్దరూ హాస్టలుకు వెళ్ళారు.

అలవాటు ప్రకారం తెల్లవారు ఝామునే లేచాడు రామం. నిత్యకృత్యాలు తీర్చుకొని బట్టలు మార్చుకుంటూ ఉండగా సుందరం వచ్చాడు.

'ఏరా! నీ డ్యూటీ అయిపోయిందా?' చిరునవ్వుతో సుందరాన్ని ప్రశ్నించాడు రామం

'అయిపోయింది. రాత్రి ఎన్నింటికి వచ్చావు?'

'పది దాటింది.' అని రాత్రి ఎటు తిరిగిందీ వివరంగా చెప్పాడు.


'అలాగా! నేను స్నానం చేసి వస్తాను. నీవు అలా కూర్చొని ఆ మాగజిన్లు తిరగేస్తూ ఉండు' అని మేగజిన్లను చూపుతూ బాత్‌రూమ్ వైపు నడిచాడు.

'అలాగే! త్వరగా రెడీ అవ్వు' అని అక్కడున్న వారపత్రికలను తిరగవేయసాగాడు రామం.

పదిహేను నిముషాలలో సుందరం తయారయ్యాడు. అప్పటికి ఏడు దాటింది.

'ఒరేయ్! నాకు చాలా అలసటగా ఉంది. ఇంత త్వరగా ఎక్కడికి వెడతాం? ఒకటి రెండు గంటలాగి బయలుదేరామంటే రాత్రి తొమ్మిది గంటల వరకు మన పనులు చూసుకోవచ్చు.' అన్నాడు సుందరం బద్ధకంగా ఆవులిస్తూ. అతని కళ్ళు రాత్రంతా నిద్రలేని కారణంగా ఎర్రబడి ఉన్నాయి.

'అలాగే! తొందరేముంది? విశ్రాంతి



తీసుకో...' అన్నాడు రామం తన చేతిలో ఉన్న వారపత్రికలో 'జ్యోత్స్న' వ్రాసిన కథానికపై దృష్టి నిలుపుతూ.

ఆసక్తితో కథను చదవడంలో లీన మయ్యాడు రామం—

తొమ్మిది కాగానే వారపత్రికను అక్కడున్న టేబులుపై వేసి, సుందరం వైపు చూశాడు రామం. అలసటతో మంచం మీద ఒళ్లు మరచి నిద్రపోతున్నాడు. అతనిని చూసిన రామం జాలిపడ్డాడు. అతనికి వైద్య వృత్తిపైననే సానుభూతి కలిగింది. వేళా పాళా లేకుండా పిలుపు రాగానే రోగులను చూడడానికి వెళ్లవలసి వచ్చే డాక్టర్లపట్ల అతనికి అపారమైన గౌరవాభిమానాలున్నాయి.

'ఒరేయ్ సుందరం! అపర కుంభకర్ణ్ణ నీలా అలా నిద్రపోతున్నావేంరా?' అని సుందరాన్ని తట్టి లేపాడు.

సుందరం బద్ధకంగా ఒళ్లు విరుచుకుంటూ లేచి మెత్తగా ఆవలించాడు—.

'ఏమ్రిటా...? అప్పుడే నిద్ర లేపావేం?'

'తొమ్మిది దాటింది. ఆత్మారాముడు కోపల గోల చేస్తున్నాడు. మనం టిఫిను చేసే సరికి ఎలాగూ పది దాటుతుంది.' సుందరాన్ని తొందరపెడుతూ అన్నాడు రామం.

'ఏమ్రిటా నీ హడావుడి? కాస్త నిదానించు.' అని బాత్‌రూం లోపలికి వెళ్లి వచ్చి డ్రెస్ చేసుకున్నాడు.

రూముకు తాళంవేసి యిద్దరూ టిఫిను చేయడానికి బయలు దేరారు. అక్కడికి దగ్గరలో ఉన్న ఆనందభవన్‌లో టిఫిను చేశారు. హోటలు నుండి బయలుదేరి హాస్పిటలుకు కావలసిన పరికారాలు, ఫర్నీచరు సికింద్రాబాదులో ఎక్కడ దొరికినవి అక్కడ కొన్నారు. అన్నీ ఖరీదుచేసే సరికి సాయంత్రం ఐదు దాటింది.

'ఒరేయ్ రామం! ఏదైనా యింగ్లీషు పిక్చరుకు వెడదామా?' అడిగాడు.

'ఎందుకురా? పూలమొక్కలు కొని భారీ మాట్లాడి రాత్రికి యింటికి వెళ్లి పోతాను. పని ఐపోయిందిగా!'

'ఒరేయ్! ఒరేయ్!! ఒరేయ్!!! ఏమిటా ఈ అన్యాయం? నాతోటేమో రెండురోజులు శలవు పెట్టించి నీవేమో ఈ రాత్రికే వెళ్లిపోతా నంటున్నావ్! ఇదెక్కడి న్యాయంరా బాబూ?' నవ్వుతూ

మల్లెలు..

అన్నాడు సుందరం.

'ఇంతత్వరగా పని పూర్తవుతుందనుకోలేదు. పని ఐపోయాక యిక యిక్కడ ఉండ బుద్ధిపుట్టడంలేదు. వెడ్తానురా!'

'తంతాను. ఏం మనిషివిరా నువ్వు! నీవు ఎప్పుడూ వస్తావుట్రా యిక్కడికి? పూల మొక్కలు రేపు కొనుక్కుందువుగాని. ఈరోజు రేపు నే చెప్పినట్టు వినవలసిందే! పద! టివోలిలో బ్రహ్మాండమైన యింగ్లీషు పిక్చరు నడుస్తూ ఉంది. చూద్దాం...!' ఎంతో ఉత్సాహం ప్రదర్శిస్తూ అన్నాడు సుందరం.

'ఒరేయ్! నాకు యింగ్లీషు పిక్చర్లు అర్థం కావు. అయినా ఆ సభ్యతా సంస్కారాలు నాకు గిట్టవు' ముభావంగా అన్నాడు రామం.

'కిట్టకపోతే ఆచరణలో పెట్టడం మానెయ్! అంతేగాని చూడడంలో తప్పేముంది? ఏ విషయాలైనా తెలుసుకోవడంలో తప్పులేదుకద! తెలుసుకున్నతర్వాత ఆచరించడం నీ యిష్టాయిష్టాలమీద ఆధారపడి ఉంటుంది. చాలా బాగుంటుందిరా సినిమా! నామాట విని చూద్దూ!' బలవంతం చేశాడు సుందరం.

'నాకు యింగ్లీషు పిక్చరు అర్థం కాదురా! పోనీ ఏదైనా హిందీపిక్చరుకు వెడదాం. నాకు అర్థమౌతుంది.'

'సరే! అలాగే! మరి దేనికి వెడదామంటావ్? 'దిల్ ఏక్‌మందిర్' చాలా బాగుందట! నే చూడ్లేదు.'

'అలాగే వెడదాం పద!'

సినిమాటైముకు యిద్దరూ హాలుకు వెళ్లారు. వీరు వెళ్లేసరికి న్యూసు మొదలైంది. సినిమా చూస్తున్నంతసేపూ యిద్దరూ ఒకరితో మరొకరు మాట్లాడుకోలేదు. ఆ పిక్చరు వారిని ఎంతగానో ఆకర్షించడంవల్ల తదేకధ్యానంతో చూడసాగారు.

సినిమా వదిలినతర్వాత దీర్ఘమైన ఒక వేడి నిట్టూర్పును విడిచాడు సుందరం. భోజనం చేయడానికి యిద్దరూ న్యూతాజ వైపు నడుస్తూ కబుర్లలో పడ్డారు.

'ఎలా ఉంది పిక్చరు?' ప్రశ్నించాడు సుందరం.

'చాలా బాగుంది.'

'అలా నిజజీవితంలో జరిగే అవకాశ ముందంటావా?'

'ఎందుకు జరగదు? చాలా సహజంగా ఉంది. ఆ సంభాషణలు, ఆ నటన ఎక్కడా ఔచిత్యం దెబ్బతినకుండా ఉన్నాయి.'

నిజంగా రాజేంద్రకుమార్ నటన ఎంతో అద్భుతంగా ఉంది!'

'సుందరం...నా ఉద్దేశ్యంలో రాజేంద్రకుమార్ కన్న రాజకుమార్ చాలా చక్కగా నటించాడు. అతడు చూడడానికి అందంగా ఉండడు కాని క్యారక్టరిస్టిక్ యాక్టరు. ప్రతిడాక్టరు తప్పక చూసితీరవలసిన పిక్చరు. వైద్యవృత్తిలో రాగద్వేషాలకు తావుండదని చక్కగా నిరూపిస్తుంది కద. అబ్బ! ఆ పాప మరణం నా హృదయాన్ని కదిలించివేసింది. ఎవరిమీదైనా హద్దుమీరి మమతలు పెంచుకోకూడదని చక్కని నిరూపణ చేస్తుందా సంఘటన. ఆ పాపపై అంతా మమతలు పెంచుకుంటారు. మరణించగానే అమితంగా దుఃఖిస్తారు. సినిమా ఎంతో బాగుందిరా! చివరిదృశ్యం చూసిన నేను కన్నీరు ఆపుకోలేక పోయాను.' ఆ సినిమాను ఎంతో మెచ్చుకున్నాడు రామం. ఇంతలో హోటలు చేరుకున్నారు వారు.

భోజనానంతరం గదికివెళ్లి పడుకున్నారు. రాత్రి నిద్రలేని కారణంగా వెంటనే నిద్రపోయాడు సుందరం.

రామానికి నిద్ర పట్టలేదు. సినిమాలోని సంఘటనలు అతనిమనసును ద్రవింపజేశాయి. ప్రేమించిన దొకరిని. పెండ్లాడిన దొకరిని. ఆ ప్రేమించిన వైద్యునిదగ్గరకే పెండ్లాడిన భర్తను వైద్యంకోసం తీసుకు వెడుతుంది. డాక్టరు లోగా తనప్రియుడని గుర్తించిన ఆమె మనసు గడియారం పెండ్యూలంలా ఊగిసలాడుతుంది. ఆ సమయంలో ఆమె మనస్తత్వాన్ని ఎంతో చక్కగా చూపించగలిగాడు ఆ డైరక్టరు. అసలు గొప్పతనమంతా ఆ కథలోనే ఉంది. పూవుకు తావి అబ్బినట్లు డైరక్షన్ ఎంతో చక్కగా ఉండడంవల్ల హృదయానికి హత్తుకుపోయేలా ఉంది ఆ సినిమా.


'ఆ పాప మరణంతో నాయిక పడిన మనస్తాపం వర్ణనాతీతం. గతంలో తనపై గల అనురాగంతో తనభర్త మరణానికికూడా

ఇతర డస్ట్ టీల అన్నిటికంటె ఎక్కువ కప్పుల టీ ఇచ్చును

వేడే వాడి చూడండి. ఇతర డస్ట్ టీలన్నింటికంటె ఎక్కువ కప్పుల టీ లిప్టన్ రూబీ డస్ట్ టీ ఇచ్చును., అంతేకాదు, రూబీ డస్ట్ టీ నుండి చిక్కదనము, సువాసనగల టీ కప్పులను అతి త్వరలో పొందగలరు. అందుచేతనే లిప్టన్ రూబీ డస్ట్ టీ "డస్ట్ టీలలో చక్రవర్తి" అనుటలో విచిత్రమేమియులేదు.



లిప్టన్
రూబీ డస్ట్
డస్ట్ టీలలో చక్రవర్తి



లిప్టన్స్ అంటే మంచిటీ

ప్యాకెట్టులోవున్న టీ మాత్రమే తాజాతనము, సువాసనే నిలిచివుండును

కారకుడౌతాడేమోనని వణికిపోయింది ఆమె. తనపై ప్రేమ చంపుకోలేక యింతవరకూ వివాహం చేసుకోని ఆ డాక్టరును అనుమానిస్తుంది. ఒకసారి వెళ్లి ప్రాధేయ పడుతుంది. తనకా దుర్బుద్ధేలేదనీ, ఆమె భర్త ప్రాణాన్ని కాపాడడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తాననీ, ఆమెకు వాగ్దానం చేస్తాడు ఆ డాక్టరు. కాని అతనిని నమ్మడానికి ఆమెకి ధైర్యం చాలలేదు. మరొక డాక్టరుదగ్గరకు వెడదామని భర్తను ఒత్తిడి చేస్తుంది. కాని భర్త నిరాకరిస్తాడు.

'చివరకు క్యాన్సర్‌పై రాత్రింబవళ్లు పరిశోధన జరిపిన ఆ డాక్టరు మరికొందరి డాక్టర్ల సలహాలు సేకరిస్తూ అతనికి ఆపరేషన్ చేస్తాడు. సమయానికి నిద్రాహారాలు లేకుండా పరిశోధన జరపడంవల్ల ఆ రోగికి ఆపరేషన్ చేసిన అరగంటకే ఆ డాక్టరు మరణిస్తాడు. రోగి జీవిస్తాడు. ఒకప్రక్క భర్త జీవించాడన్న సంతోషం, మరొకప్రక్క తనప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమెకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాడన్న బాధ, ఆ నాయిక హృదయాన్ని తల్లడిల్లజేస్తుంది.

'నిజంగా ఎంత చక్కనికథ. మన పవిత్ర భారతనారియొక్క హృదయాందోళనను సుస్పష్టం చేస్తుందీ కథ.'

పై విధంగా ఆలోచిస్తున్న రామానికి 'జ్యోత్స్న' గుర్తుకు రావడం జరిగింది.

'ఎవరీ, జ్యోత్స్న? ఎవరికీ విసుగు కలిగించని చక్కని శైలితో పాశ్చాత్య నాగరికతను ఖండిస్తూ మన నాగరికత, నభ్యతా సంస్కారాలలో ఉన్న విశిష్టతను సుస్పష్టం చేస్తూ సున్నితంగా బుద్ధిచెబుతూన్న ఆ వ్యాసాలు నా కెంతో నచ్చుతున్నాయి. సుందరాన్నికూడా చదవమంటాను. ఎంతో కృషి చేస్తేగాని అటువంటి వ్యాసాలు తయారవవు. సాగర మథనంతో అమృతం ఉద్భవించినట్లు మన ప్రాచీన సాహిత్యాన్ని అవరోధనచేసి ఈ వ్యాసాల నందిస్తున్నారు 'జ్యోత్స్న'గారు. వాహ్! అటువంటి ధార్మిక, సాంస్కృతిక మతవిషయిక ప్రబోధాలు ఈ పరిస్థితులలో ఎంతైనా అవసరం. కథలద్వారా నైతే తన ఆశయం తేలికగా నెరవేరవచ్చన్న ఆశయంతో కథలలో ఆ సారాన్ని నింపుతూ చక్కని కథాకథనంతో పఠితలు తన కథలను ఆకర్షించే విధంగా

మల్లెలు...

వ్రాస్తున్నారు. ఈ రోజు చదివినకథ ఎంతో బాగుంది. ప్రారంభించిన వారెవరూ చివరివరకూ చదవకుండా ఒదిలిపెట్టరు;' ఈ విధంగా ఆలోచిస్తూ ఎప్పుడో నిద్రపోయాడు రామం.

మరురోజు లారీ మాట్లాడి, పూలమొక్కలుకొని వాటిని, మిగత అస్తి పరికరాలనూ ఆ లారీలో తనవెంట ఊరికి తీసుకువెళ్లాడు.

* * *

తన తండ్రి అనారోగ్యాన్ని తలపోస్తూ పరధ్యానంగా నడుస్తూ ఉంది నీరజ. ఆమె మెడికల్ కాలేజినుండి యింటికి బయలు దేరింది. రోడ్డును క్రాసుచేస్తున్న సమయంలో ఎవరో తనచేతిని పట్టుకొని లాగడం ఆమెకెంతో క్రోధావేశాన్ని కలిగించింది. కాని వెంటనే తన తొందరపాటుకు పశ్చాత్తాప పడింది.

ఆ యువకుడు ఆమెను ప్రక్కకు లాగి ఉండకపోతే వెనుకగా వస్తున్న ఎంబాసిడర్ కారుక్రింద ఆమె పడి ఉండేది. కృతజ్ఞత నిండిన చూపులతో అతనిని చూస్తూ 'థ్యాంక్సండీ! నన్ను కారు ప్రమాదంనుండి కాపాడారు.' తడబడుతూ అంది నీరజ.

'మరీ ంత పరధ్యానంగా నడుస్తే ఎలాగండీ? అసలే ప్రమాదాలసంఖ్య రోజురోజుకీ పెరిగిపోతూ ఉంది.' చిరునవ్వుతో అన్నాడా యువకుడు.

'మా నాన్నగారి ఆరోగ్యం బాగాలేదండీ. వారినిగురించి ఆలోచిస్తూ నడుస్తూన్న నాకు కారుచప్పుడు వినిపించలేదు.' సిగ్గుపడుతూ అంది.

'మీ నాన్నగారికేం జబ్బండీ?' నీరజ ముఖంలోకి చూస్తూ అడిగాడు ఆ యువకుడు.

నీరజ కారుక్రింద పడబోవడం ఎవరో యువకుడు ఆమెను యివతలికిలాగి రక్షించడం అక్కడున్నవారి దృష్టిని ఆకర్షించింది. నలుగురూ తమవైపు వింతగా చూస్తూ ఉండడం గమనించిన నీరజ 'మా యిల్లు యిక్కడికి దగ్గరేనండీ! ఇంటికి వెళ్లి మాట్లాడుకుందాం...'

'అలాగే పదండి.' నీరజను అనుసరిస్తూ అన్నాడు యువకుడు.

ఇద్దరూ పేవ్‌మెంట్‌మీద మెల్లిగా మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

'ఇంతకూ మీపేరు చెప్పారుకాదు.' అతనిని ప్రశ్నించింది నీరజ.

'నన్ను సుందరం అంటారు!'

'మీరేం చేస్తున్నారు?'

'గాంధి హాస్పిటల్‌లో హౌస్ సర్జనుగా పనిచేస్తున్నాను. ఈ సంవత్సరంతో పూర్తవుతుంది.'

'హాహ! మీరు డాక్టర్లా?' సంభ్రమాశ్చర్యాలతో ప్రశ్నించింది నీరజ.

'ఎందుకండీ అంత ఆశ్చర్య పడుతున్నారు.? నాలో డాక్టర్లకుండవలసిన లక్షణాలు లేవా?'

'అబ్బే! అదేమీ లేదండీ! డాక్టర్లకు ప్రత్యేక లక్షణాలు ఏముంటాయి? వెదుకబోయిన తీగ కాలికి తగిలినట్లైందని ఆశ్చర్య పడుతున్నాను.'

వారిద్దరూ యిల్లు చేరారు. అధునాతన సౌకర్యాలతో చూడ ముచ్చటగా ఉంది ఆయిల్లు. ఇంటిచుట్టూఉన్న ఖాళీస్థలంలో చక్కని పూదోటను పెంచింది నీరజ.

వీరిద్దరూ వెళ్లేసరికి సుందరరామయ్యగారు మంచంలో పడుకొని ఆయాసంతో బాధపడుతున్నారు. ఈ మధ్య దగ్గుకుతోడు ఆయాస మొకటి క్రొత్తగా ఎక్కువై వారిని ఉక్కిరి బిక్కిరి చేస్తూఉంది.

తన కూతురివెంట ఎవరో అపరిచిత యువకుడు రావడం సుందరరామయ్యగారికి ఆశ్చర్యాన్ని కలిగించింది. అతనిని అంతకు ముందు ఎప్పుడూచూసిన గుర్తుకూడా లేదు. 'ఎవరై ఉంటారబ్బా!' అని ఆలోచిస్తూ ప్రశ్నార్థకంగా తన కూతురువైపు చూడ సాగాడు.

'నాన్నారూ! ఈ రోజు పెద్దగండం తప్పిపోయింది. సమయానికి వీరు రక్షించకపోతే నేను కారుక్రింద పడిపోయేదాన్ని' సుందరాన్ని తండ్రికి చూపిస్తూ అంది నీరజ.

'ఎంతపని జరిగిందమ్మా? దెబ్బలేమైనా తగిలాయా?' కూతురివైపు ఆదుర్దాగా చూస్తూ, ఆయాసంతో బాధపడుతూ ప్రశ్నించారు సుందరరామయ్యగారు.

'ఏమీ తగలలేదండీ నాన్నారూ!'

'బాబూ నిల్చున్నావేం? అలా కూర్చో!' కృతజ్ఞత నిండిన చూపులతో చూస్తూ అన్న

అక్కడఉన్న కే న్ చే ర్ చూపించారు. సుందరం కూర్చున్నాడు.

హఠాత్తుగా వచ్చిన దగ్గు తెరవల్ల బాధతో మెలికలుతిరిగి పోసాగారు సుందర రామయ్యగారు. ఊపిరాడక రెండుమూడు క్షణాలు ఉక్కిరిబిక్కి రయ్యారు.

మెల్లిగా తేరుకొని 'బాబూ! దేవునిలా వచ్చి మా అమ్మాయిని కాపాడావు. నీఋణం ఎలా తీర్చుకోగలం?' నీరసంతో అని బాధ భరించలేక కళ్ళు మూసుకున్నారు.

'నాన్నారూ! ఈపూట మరీ ఎక్కువైనట్లుందే? డాక్టరుగారు మళ్ళీ రాలేదా?' ముఖంలో బాధ ప్రస్ఫుటమౌతూ ఉండగా ప్రశ్నించింది నీరజ.

'అవునమ్మా! బాధ భరించలేకుండా ఉన్నాను. డాక్టరుగారు ఈరోజు రానేలేదు.' జీవితంపై నిరాశ నిస్పృహలు వారిముఖంలో కొట్టవచ్చినట్లు కనుపిస్తున్నాయి.

'వీరుకూడా డాక్టరే! హౌస్‌సర్జన్ చేస్తున్నారు. ఈ సంవత్సరంతో పూర్తవుతుంది.'

'అవుతే జాగ్రత్తగా నా రోగాన్ని పరీక్షించి చూడరూ?' ఆశగా సుందరం ముఖంలోకి చూస్తూ అడిగారు సుందర రామయ్యగారు. డాక్టరనే పదం వారి చెవిన పడగానే న న్న ని సంతోషరేఖలు వారి ముఖంలో కనుపించాయి.

సుందరం సుందరరామయ్యగారి ముఖం లోకి జాలిగాచూస్తూ 'మీకున్న బాధ లేమిటో ఒక్కొక్కటి వివరంగా చెప్పండి. అని కాగితంముక్కపై వ్రాసుకోవడానికి ఉద్యుక్తుడయ్యాడు.

ఉన్నబాధలన్నీ వివరంగా చెప్పారు సుందర రామయ్యగారు. వాటన్నింటినీ జాగ్రత్తగా వ్రాసుకొని పరిశీలించి 'మరి నేను మందులు వ్రాసిస్తాను. వాడతారా?' ప్రశ్నించాడు సుందరం.

'అంతకన్నానా బాబూ! ప్రస్తుతం మందిస్తున్న డాక్టరుగారిపై వాకు పూర్తిగా నమ్మకం పోయింది. డబ్బు వదులుతూందేకాని వ్యాధిమాత్రం తగ్గుముఖం పట్టడంలేదు.'

'మీరు వాడినమందుల చీట్లు ఒక్కసారి యిస్తారా?'

'అలాగే!' అని కూతురివైపు తిరిగి 'అమ్మా...ఆ చీట్లన్నీ అల్మారా పైఅరలో ఉన్నాయి. తీసుకురా తల్లీ!' అన్నారు బాధతో.

ఆ చీట్లన్నీ చూసిన సుందరం అంతా అర్థం చేసుకున్నాడు. ఒక నిర్ణయానికి వచ్చి 'మంచిదండి నేను రేపటినుండే వైద్యం మొదలు పెడతాను. ఈ యింజక్షన్లు, మందులు తెప్పించండి' అని నీరజవైపు తిరిగి 'వస్తానండీ!' అంటూ గుమ్మంవైపు నడిచాడు.

'మెనీ, మెనీ, థ్యాంక్సండీ!'అని అతనిని వీధివరకు సాగనంపడానికి వెళ్ళింది నీరజ.

గేటువద్ద ఆగిన సుందరం 'మీ నాన్న గారి పరిస్థితి ఏమంత బాగాలేదు, అయినా ఫర్వాలేదు. కొద్దిరోజుల్లోనే కోలుకుంటారు మీరుమాత్రం ధైర్యంగా ఉండండి.' అని నీరజ కళ్ళల్లోకి ఆప్యాయంగా చూస్తూ 'ఇంతకూ మీరేం చదువుతున్నారు? మాటల సందడిలో అడగడమే మర్చిపోయాను చిరునవ్వుతో అన్నాడు.

'సెకండియర్ మెడిసిన్‌లో ఉన్నాను.'

'హో...నా ప్రొఫెషనే! ఇంకేం? కలిసి పోగలం' సంతోషంతో అని వెళ్ళిపోసాగాడు.

కనుచూపు మేర దాటిపోయేంత వరకు అతనినిచూసి, దీర్ఘంగా నిట్టూర్పువిడుస్తూ వెనుకకు తిరిగి వచ్చింది నీరజ.

(ఇంకా ఉంది)

రంగుల రాట్నం — జింజాంత్రోపస్



జింజాంత్రోపస్ జంతువు కాదు మానవుడే పురాతన మానవ జాతుల్లో ఒకడు. ఇతని విశేషాలు ఇటీవలే తెలిసాయి. అతడి శిలాజాలు టాంజానియా, [ఆఫ్రికా]లో లభ్యమయ్యాయి. ఇతనివే కాక ఇతర మానవ జాతులని, కొన్ని జంతువులవి కూడా శిలాజాలు పైకి తీసారు.

సుమారు 30 సంవత్సరాల పాటు వీరు పడిన శ్రమకి ప్రకృతి ప్రసాదించిన వరం ఈ మానవ శిలాజాలు పోటాసియం అర్గాన్ కాలనిర్ణయ పద్ధతి ప్రకారం ఇతడు $17\frac{1}{2}$ లక్షల సంవత్సరాల క్రిందట ఉండే వాడని తెలుస్తోంది ఇదంతా చూస్తే డార్విను చెప్పినట్టు ప్రథమ మానవ జాతులు ఆఫ్రికాలోనే ఉన్నాయి అనుకోవాలి. జింజాంత్రోపస్‌కు వెనక, కొన్ని వానర లక్షణాలు కల ఆస్ట్రలోపైతికస్ జాతులు కూడా ఇక్కడే దొరికాయి.

జింజాంత్రోపస్ కోరపన్ను వానరుల లాగా కాక, మనకు లాగే చిన్నదిగా తగ్గిపోయి ఉంది కాని నమిలే దంతాలు మాత్రం మన దంతాల కన్నా రెట్టింపు పెద్దవిగా, ఉన్నాయి. అంటే ఎక్కువగా శాఖాహారం మీదనే ఆధారపడి ఉండేవాడన్న మాట. నిటారుగానే నడవగల్గే వాడు. ఈన చేతితోనే రాతి పనిముట్లు చెయ్యగల్గినట్లు కూడా మనకు రుజువు అయింది. కాని అతగాడు నిప్పును తయారు చెయ్యడం తెలిసికొన్న ఆధారాలు లేవు. పుర్రె నిర్మాణం [క్రింద దవడ ముఖ్యంగా] బట్టి మనలాగా, మాట్లాడ గల్గే శక్తి కలవాడు కాడని అనిపిస్తోంది.

కపాలం పరీక్షిస్తే సుదురు ఇతనికి ఉందా అనిపిస్తుంది. అంత చిన్నదిగా ఉంది. కంటిపై నించే వెనక్కి చదునుగా ఉందన్న మాట. మన మెదడులో సగమైనా ఉండదేమో. మహా అయితే ఇప్పటి చింపాంజీ, సైజులో ఉంది మెదడు. కంటి పైన ఎత్తైన గట్లు ఉండడం ఇతని ప్రత్యేకత [అవి మనికు లేవు]

జింజాంత్రోపస్ సగం మానవ, సగం వానర లక్షణాలు కలవాడైనా, మన వైపుకే మొగ్గు ఎక్కువ జింజు అంటే తూర్పుఆఫ్రికా.ఆంత్రోపస్ అంటే మనిషి. అందుకే ఇతనికి ఈ పేరు. 1959లో అతని పుర్రె 1964 లో క్రింది దవడ దొరికాయి. పుర్రె లీకీ భార్యకి, క్రింది దవడ అతని కుమారుడికి చిక్కాయి.

వారు ఇంకా అక్కడే ఉండి ఈ కృషిని కొనసాగిస్తున్నట్లున్నారు.

'అడుగుజాడ నాన్నారిది అది భావికి ఆయనగారు' బాట అంటున్నాను. అమ్మ ప్రభావం ఎక్కువగానూ అతి ఎక్కువగానూ ఉంటుందంటూంటే ఈ నాన్నారెక్కడ ఇముడుతారండీ ? అని అడగండి. ఆడదంటే ఇలా ఉంటుందన్న అభిప్రాయం ఏర్పడ్డానికి తల్లి ఎలాగో, పెరిగి పెద్దఅయిన వయోజన యువకుడెలా ప్రవర్తిస్తాడన్న దానికి కంటి ఎదుటి నిదర్శనే నాన్నారు.

ఇంట్లోఉండే టైము చాలా తక్కువ కనుక సాధారణంగా చెప్పుకొనేటప్పుడు ఈ తండ్రిగారి ప్రభావాన్ని చిన్నచూపు చూడ్డం జరుగుతుంది. తండ్రిచాటు బిడ్డగా బ్రతికే అవకాశం తక్కువే అబ్బాయిలకి. అయినా కొంతవయస్సు వచ్చాక మగాడితరపు అంటే తన తరఫున తండ్రి బలం ఉంటుందన్న నమ్మకం ఏర్పడుతుంది కుర్రనాగన్నకి. చీటికీ మాటికీ 'నాన్నారితో చెప్పి నీ పని పడతా' నంటూ తల్లినీ అక్కచెల్లెళ్లనీ బెదిరిస్తూ కూడా ఉంటారు !

తండ్రి అండదండ లెంతగా కావాలని ఆశిస్తాడో అంతగానూ ఒకొక్క సమయంలో అసహ్యించుకోవచ్చు అబ్బాయిగారు. తండ్రి చెప్పిన మాటలు, చేసినపని అన్నీ ఎంతో గర్వదాయికంగా తోస్తాయి కొన్ని సమయాల్లో. అదే కొన్ని సమయాల్లో అసహజంగా తోస్తాయి. యవ్వనంలో ఉడుగు పెట్టిన కుర్రవాడు తరుచుగా తండ్రితో అంతర్యుద్ధం చేస్తూనే ఉంటాడు. అయినా తనతోటి స్నేహితులతో కోతలు కోసేది—ఆ తండ్రినిగురించే.

నిజమైన అభిమానం, సాన్నిహిత్యంకోరే తండ్రి ఉంటే అతగాడి కొడుకు నిజంగానే తండ్రిని మించిన తనయుడు అవుతాడు. 'తండ్రి కొడుకులమధ్య స్నేహం ముఖ్యం. కొడుకు తప్పులు చేస్తే చేయనియ్యాలి. కాని అవి దిద్దుకొందుకేనా సహాయం చేయాలి. కొడుకు చేసే పనిపాటల్లో కుతూహలం కనబరచాలే గాని—తలదూర్చ కూడదు. చిన్న చిన్న బహుమతులు అవీ కొనిపెట్టుతూ ఉండొచ్చు. అది ముఖ్యమే. కాని ఏ మాత్రం కుతూహలం కనబరచకుండా కొడుకునుంచి అభిమానం 'కొనుక్కుందు' కన్నట్టు బహుమానాలుతెచ్చి పారేస్తేనే చిక్కు. ఇలా చేస్తే ఫలితం శూన్యం.

తండ్రి కొడుకులమధ్య నిజమైన స్నేహ



భావం పెంపొందేది — కుర్రవాడు అడపా తడపా సిగరెట్టు కాల్చడం మొదలెట్టినప్పుడూ దొంగతనంగా ప్రేమలేఖలు; వ్రాయడం ప్రారంభించినప్పుడూను. కొడుకు కూడా సాటి మగవాడని గ్రహించాలి తండ్రి. 'రాస్కెల్ ఇదేం పని ?' అంటే లాభం



లేదు. 'తమరు కాల్చరా ఏమిటి ఈ బోడి సిగరెట్టు ?' అని నిలదీయకలరు— ఈ కాలపు కుర్రాళ్ళు? 'నేనైతే ఈ అమ్మ లాంటి స్త్రీని ఛస్తే పెళ్లిచేసుకుని ఉండను' అంటూ నగ్నసత్యమనబడే నిజాన్ని మీ ముఖంమీదే ధైర్యంగా చెప్పినా మీరు ఆశ్చర్యపడ నక్కరలేదు.

అయితే మన కుర్రాళ్లకింత చేతవచ్చేది సుదూర భవిష్యత్తులో కాదు' అంటూ నిక్కచ్చిగా వో స్టేట్‌మెంటు పారేసింది వో కన్నెపిల్ల. ఏం ? ఎందుకు ? 'ఆయనే ఉంటే వాయ్బ్రాహ్మడెందుకన్నట్టుంది' అంటూ నవ్వింది. అంతే నిలదీసి తండ్రిని స్నేహితునిగా భావించే మూడ్ అబ్బాయిలు చాలా తక్కువ. అందుకే తండ్రి సరే నంటేనే పెళ్లిచూపులకువచ్చి పిల్ల నచ్చినా సరే నంటాడు. అంటే కట్నం గిట్నం కబుర్లన్నీ తండ్రి వో.కె చేశాడన్నమాట. అది కుదరకపోతే నచ్చలేదనో యింకేదో ఒంకోపెట్టి చక్కా పోతారు.' అంది అమ్మాయి. 'ఏం ఈ విషయంలో ఎందుకు చెప్పరు తండ్రికి?' అంటూ హుంకరించింది. చిట్టితల్లి కోపంలో ఒక నిజం మరిచిపోతూంది. మగవారికంటె ఆడవారికే కట్నం పట్టింపులు ఎక్కువ. 'మా అబ్బాయికి పాతిక యివ్వకపోతే సిగ్గుచేటు' అని తల్లి అనుకుంటుంది. ఆ సందర్భంలో తండ్రి 'అది కాదే' అని ఏదో. చెప్పబోయినా— మీకేం తెలియదు ఊరుకోండి అంటుంది. లేదా— అన్నీ మీరే నిశ్చయించే పక్షంలో నన్నెందుకు పిలిచారు? అంటూ సాధింపు ప్రారంభిస్తుంది. అలా అని కట్నం అక్కరలేదనే తండ్రులే అంతా అనుకోకండి. పెళ్లాం వస్తే తనలాగే ఇక తన మాట వినడు కొడుకు. అతగాడి సంపాదన మీద అధికారం కూడా తగ్గచ్చు. అంచేత—పెట్టుబడి+వడ్డీ పెళ్లి పేరుతో రాబట్టేస్తే ఏ ఇబ్బందీ లేదనుకుంటాడు యింటాయిన! రామ? రాను 'నే నేడేళ్ళ కట్నం పేచీతో మీ అమ్మని తీసుకు రాలేదురా' అని తండ్రి మీసం దువ్వితే— 'నేనసలు తీసుకునే రాను నాన్నారూ!' అనడం కాదు అడుగుజాడ. గ్రహించండి జేమ్సు బాండులూ. బ కైండర్. ●

రాజసాక్షి



సి. యస్. రావు

ధవళేశ్వరం ఆనకట్ట నుంచి కాకినాడకు పోయే కాలవకు ఓ గట్టు సిమెంటురోడ్డు, మరో గట్టు పక్కనే సిమెంటు రోడ్డుకి ఒరోబ్బా రైలుకట్ట. రైలుకట్ట నాను కొని, సిమెంటురోడ్డుకి కాస్త ఎడంగా చిన్న రైల్వేస్టేషను. స్టేషనుకి ఎదురుగా సిమెంటురోడ్డును చేరి చిన్న కాఫీ హోటలు పాక. పాకకి స్టేషనుకి మధ్యనున్న ఖాళీ స్థలాన్ని గుబురుగా విశాలంగా పెరిగిన చింత చెట్టు ఆవరించి వుంది. ఆ చింతచెట్టు నీడలో త్వరగా చీకటి పడుతుంది. ఎండ వేళ ఎందరినో ఆ చెట్టు నీడ వెయిటింగ్ రూమ్‌లా ఆదుకుంటుంది. ఎప్పుడూ ఆ నీడలో నలుగురైదుగురు కంటె వుండరు. చిన్న స్టేషనేమో, అంతకంటె ఆ స్టేషనుకి రద్దీ వుండదు. ఆ చెట్టు నీడను కూర్చున్నవాళ్ళు, కాఫీహోటలు పాకలో కూర్చున్నవాళ్ళు రోడ్డున పోయే బస్సుల్ని, చిన్నకార్లని, కాలవలో నిశ్శబ్దంగా ఎదురూ వాలూ పోయే పడవల్ని. పడవలపైన తెళ్ళ విరుచుకుని నిలచిన తెల్లని తెరచాపల్ని చూస్తూ కాలం గడిపేస్తారు.

కారుల చప్పుడు, కాలవనీటి ప్రవాహపు సంగీతం, రైళ్ళు అప్పుడప్పుడు వేసే గావు కేకలు, ఎడ్లబండిని తోలే బండివాడు ఎడ్లను అదలించే అదలింపులు—చింతచెట్టు మీద అప్పుడప్పుడు వచ్చి వాలే పిట్టల కిల కిలలు—ఇంతకంటె సందడి అక్కడెప్పుడూ అగతగలదు.

కాని ఆరోజున స్టేషను ముందు గందర గోళంగా వుంది. మసక చీకట్లో చింత నీడన పెళ్ళంత హడావిడిగా వుంది.

సాయంత్రం తూర్పు నుంచి వచ్చే పాసింజరు బండిలో తూర్పు జనం దిగారు. జనం అంటే పదీ యిరవై మందికాదు. దాదాపు రెండువందలమంది ఆడా మొగ, పిల్లామువలి అంతా ఆ చెట్టుకింద బస చేసారు. ఓ ఊరు వెలిసినట్లుందక్కడ. కొత్తరకం యాసతో వాళ్ళాడే మాటలు, పిల్లల ఏడుపులు—ఆడాళ్ళ కేకలు — మున [illegible] వాళ్ళక్కడ ఎన్నాళ్ళ క్రితమో స్థిరపడి పోయినట్లనిపిస్తుంది.

'గుంటడ్ని రోడ్డు కొగ్గేసి సూత్తా నిల్చుండి పోనావేటి?' అని కసిరింది పోలు సిల్లి, రోడ్డుపక్కనే నిలబడి కాలవ ప్రవాహాన్ని చూస్తోన్న సింహాచలాన్ని.

'ఎందుకేటేస్ గొంతుసించుకుంతన్నావ్? నాకు కళ్ళనేవా? నేను సూత్తంనేదా? ఏడబోతాడేటాడు?'

'రోసం కుంచిడు ఆలోసన సిటికిడు. యేమోటరో గుంటడికి తాకినాక నెత్తి బాదు కుంటా కూకుంటె అప్పుడు బాగుంటది' అంది విరాగ్గా పోలుపిల్లి.

కమ్ముకున్న చిక్కని చీకట్లో ఎర్రని మంటలు పొయ్యిలకింద మండుతున్నాయి. ఆ మంటల వెలుగులో పొయ్యి దగ్గర కూర్చున్న ఆడవాళ్ళ ముక్కులకి చెవులకి ఉన్న రంగుమాసిన నగలు మెరుస్తున్నాయి. నూనెకి ముఖంవాచిన వాళ్ళజుట్లు పిచిక గూళ్ళలా వున్నాయి. వాళ్ళ నల్లని కాయ దేరిన శరీరాలు ఆ యెర్రని వెలుగులో నూని పులిమిన నల్లరాళ్ళలా వున్నాయి. అలా వాళ్ళంతా వంటలు చేసుకుంటున్నారు. ఆ చుట్టుపక్కలున్న ఎండుగడ్డిని, పుల్ల ముక్కల్ని యేరి పొయిల్లోకి తోస్తున్నారు. వుండుండి మంటలు గుప్పున రేగుతున్నాయి. దూరానికి ఆ మంటలు దీపాల్లా కనబడు తున్నాయి.

మగాళ్ళు స్టేషను కెదురుగా వున్న రేవులో దిగి స్నానాలు చేస్తున్నారు. నిద్దర కొచ్చిన పిల్లలు యీతాకు చాపలమీద నిద్ర పోతున్నారు. ఆకలితో నిద్రపట్టని పిల్లలు కడుపుబ్బేలా ఏడుస్తున్నారు. తల్లులు చిరాకు పడుతున్నారు.

ముసలాపెద్ద అప్పన్న కాఫీహోటలు వక్కనేవున్న కిళ్ళీబడ్డీవార ముడిచిపెట్టు కుని కూర్చుని చుట్ట కాల్చుకుంటున్నాడు. మధ్యమధ్య నుడం పొగేస్తున్నాడు. (చుట్టని నిప్పువున్న వైపులోపలికి పెట్టి పొగని బయటకి వూదడం).

కాఫీహోటల్‌పాక యజమాని, నర సింహం యింక బేరాలొచ్చేలా లేవనుకుని, సామాను సర్దేస్తున్నాడు.

కాలవలో స్నానం చేసొచ్చిన కొండయ్య పైజామా చొక్కా తొడుక్కుని తలని

కాళ్లతో సవరించుకుంటూ అప్పన్న దగ్గిర కొచ్చి కూర్చున్నాడు. అప్పన్న మట్టిని వేళ్లమధ్య నొక్కి 'మనం ఎప్పుడంటే కాపులు మనకాడ కెందుకొత్తార్రేట్రా ? నీదంతా చాదత్తంగాని' అన్నాడు.

'మనం వచ్చి నాలుగు' గంటలుకూడ కాలేదు. అప్పుడే నువ్వు కంగారుపడితే ఎలా తాత ?' అన్నాడు కొండయ్య.

'పనిసేసుకుని నో పావల డబ్బులట్టుకు పోతా కొచ్చినోళ్లం మనం. ఆ కాపులు మన కాడకి నాకపోతే మన కరుసులన్నీ బొక్కేనా? వారిగంటే .మనం ఆ కాపుల్తో పోటీపడి నెగ్గేదుత్తావేట్రా? నీ యెర్రిగాని !'

'నామీద పెత్తనం పెట్టావు. నే చెప్పినట్టు నడవండి మీరంతా యేటాకంటె ఎక్కువ సంపాదించుకుని, మన కష్టానికి తగిన ఫలితం పుచ్చుకుని మరీ వెడతాం యిళ్లకి.'

'సరే, కానీయ్. సదువుకున్నోడవ్ నువ్వు. నీమాటెందుక్కాదనాలా ?

'నువ్వామాట మీదుండుతాత అంతే చాలు.' అన్నాడు కొండయ్య హుషారుగా

'కూళ్ళతింటాకి నెగండిక సానాపొద్దో వాది' అని పిలిచింది ముత్తాలమ్మ.

అంతా, వాళ్ళు తెచ్చుకున్న అల్యూమినియం గిన్నెల్లో, అన్నాలు పెట్టుకుని తృప్తిగాతిని. గిన్నెడు గిన్నెడు ఉడుకుగంజి తాగారు. కొందరు గడ్డిపరుచుకుని, కొందరు యీతాకు చాపలు పరుచుకుని నడుములు వాల్చారు.

కొండయ్యకి మాత్రం నిద్ర పట్టలేదు, మూసేసిన కిళ్ళీబడ్డీ బంచుమీద కూర్చున్నాడు. కొండయ్య అక్కడికొచ్చిన మొతా జనంలో చాలామందికంటె చిన్నవాడు కాని వాళ్ళందరికంటె కాస్త చదువుకున్నవాడు. మాటకారి. తెలివైనవాడని పేరు సంపాదించుకున్నాడు వాళ్ళ జనంలో. కొండయ్య పట్టి చదువుకున్నవాడు మాత్రమే కాదు. చదువుతోబాటు ఆలోచించడంకూడ నేర్చుకున్నాడతను

అతనికి ఆలోచించడం నేర్పింది రమణయ్య మేష్టారు. ఆయన చదువుకంటె ఆలోచించడం ఎక్కువనేర్పారు కొండయ్యకి. కొండయ్యకి ఆ క్షణంలో రమణయ్యమేష్టారు గుర్తుకొచ్చారు. ఆ యన అనే మాటలు జ్ఞాపకమొచ్చాయి —

ప్రకృతిసంపద అందరిసొత్తు: కొన్ని కొందరు సొంతంచేసుకుని బలవంతులై, బలహీనుల్ని దోచుకుంటున్నారు. అది అప డానికి బలహీనులు ఖలాన్ని పుంజుకుని, తిరగబడి, ఆ సంపదల్ని యిన్నాళ్లబట్టీ పేడితులుగా బతుకుతున్న జనానికి పంచియివ్వాలి అలా చాలాదేశాల్లో జరిగింది. అలాంటి దేశాలు బాగున్నాయిప్పుడు.' అంటూ ఏవేవో కొత్త కొత్త విషయాలు చెపుతూండేవాడు రమణయ్య మేష్టారు.

కాని కొన్నాళ్లకి రమణయ్య మేష్టారు జనంమధ్య, స్కూల్లోను కనుపించడం మానేసారు. అడవుల్లోను కొండల్లోను తిరుగుతున్నారని చెప్పుకుంటున్నారు జనం.

'యిప్పుడు రమణయ్య మేష్టారు తల యిరవైవేల రూపాయల ఖరీదని వార్తాపత్రికలు ప్రకటించాయి. అంత తెలివైన తలకి ఆమాత్రం కిమ్మత్తు లేకపోతే ఎలా?' అనుకున్నాడు కొండయ్య.

'రమణయ్య మేష్టారు ఎక్కడ ఎలా వున్నా, నా గుండెల్లో ఎప్పుడూ వుంటాడు' అనుకున్నాడు కొండయ్య.

ఇంతలో రోడ్డువెంట ఎవరో యిద్దరు మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

వాళ్ళలో ఒకడు, స్టేషనుముందు చింత చెట్టుకింద చీకట్లో మోదుల్లా పడున్న జనాన్నిచూసి, 'కోతలజనం వచ్చినట్టున్నారోయ్. ఈసారి యేటాకంటె పదిరోజు లాలశ్యంగా వచ్చారీళ్ళు గింజ రాలిపోతుంగని పెద్దకాపులు నాల్రోజులుబట్టీ గుంపుచింపు లడిపోతున్నారు' అన్నాడు పక్కవాడితో.

'వచ్చినోళ్లు ఎకాఎకిని వూళ్ళోకెళ్లక, టేసనుకాడ మకాంవేసారేటి కత?' అన్నాడు రెండో ఆసామీ.

'రైలు దిగేటప్పటికి సందాలడి పోనాదేమో.'

'ఈ ళ్లోత్తే మనకూలి డొన్నైపొద్దెహ. రేపటినుంచి మనకింక నాలుగు రూపాయల రేటుండదు. మూడో మూడున్నరో అయి పోద్ది.'-

'ఆ మాటా నిజమే మరి. మందెక్కువైతె మజ్జిగ పల్చబడతాది మరి'

'అట్టా అంటావుకాని, యీ పని రద్దీ రోజుల్లో కూలోడెక్కడ దొరుకుతున్నాడా? యీతల వరిసేల కోతలు, అతల పెరుకు సుట్టుడు.'

[illegible] కొండయ్య ముందు నుంచి రోడ్డునే నడిచి పోయారు.

'అయితే యిప్పుడిక్కడ కూలి రోజుకి నాలుగు రూపాయలన్న మాట' అనుకున్నాడు కొండయ్య.

'ఏమైనా యీసారి నాలుగు రూపాయల కంటె ఎక్కువ కూలే పుచ్చుకోవాలి పెద్దకాపుల దగ్గర నుంచి' అని నిశ్చయించుకున్నాడు కొండయ్య.

బడ్డీ దిగి, వాళ్ల జనంతోబాటు నో యీతాకు చాప పరుచుకుని, నడుం వాల్చాడు. నల్లని ఆకాశం మీద నక్షత్రాలు పేదవాడి ఆశల్లా మిణుకుమిణుకు మెరుస్తున్నాయి. కొండయ్య పక్కనే వాళ్ల ముఠా పెద్ద అప్పన్న అద మరిచి నిద్రపోతున్నాడు.

అప్పన్నని చూసేసరికి అతను గూడెంలో అంటూండే మాటలు గుర్తుకొచ్చాయి కొండయ్యకి—

'ఆనకట్ట కట్టేటప్పుడు మనోళ్లంతా ఆడకెళ్లి పనిసేసారంట. ఆడున్న జనం సాలక దొరోల్లు మన జనాన్ని కూడ పిలిసి పని పూరితి సేయించుకున్నారంట. కాని ఫలితం ఆళ్లకి, కట్టం మన జనానికి మిగిలి పోనాది. ఆ పని జరుగుతా వున్న రోజుల్లో ఆడ నుంచి నీరు మనకాడ దాకా వత్తాదని సెప్పేవోరంట దొరోళ్ళు. కాని రానేదు. ఆనకట్ట పూరితయినకాడ నుంచి ఆడున్న జనానికి బంగారం పండుతున్నాదంట్రో' అంటూండేవాడు అప్పన్న.

'కష్టపడి పనిచేసింది ఎక్కడ జనమో ! కాని అనుభవిస్తోన్నదీ, బాగుపడింది ఏ కొద్ది మందో? ఎక్కడివాళ్లో.. ఎందరిమందిని రక్తం కొద్దిమందికి పన్నీరు. ఆలోచిస్తే అంతా గుండె మంటగానే వుంటుంది రమణయ్య మాష్టారు చెప్పినట్టు' అనుకున్నాడు కొండయ్య.

తెల్లవారింది. స్టేషనుముందు మళ్ళా కలకలం ప్రారంభమయింది. రోడ్డున నడుస్తోన్న రైతాంగానికి ముఖాలు పిద్దాయి. రెండుబారల పొద్దెక్కినా ఆజనం అక్కడే వున్నారు. మళ్ళీ మధ్యాహ్నం వంటకి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కాలవ అవతలవున్న రైతాంగానికి వ జనం వచ్చినట్టువుప్పందింది. కాప

ముఖాలు చాలాంతయ్యాయి. అప్పటిదాకా, పండిన పంటంతా రాలిపోతోందని, దీపావళికి ముసురడితే పంటంతా తడిసి పాడైపోతుం దని, ఏటా యీపాటికి వచ్చే ముఠా జనం యింకా ఎందుకురాలేదా అని, పెద్ద రైతులంతా తల్లడిల్లి పోతున్నారు.

ఊళ్లో కూలీలఎద్దడి మరీ ఎక్కువగా వుంది. చెరుకుచుట్టు, కోతలు వొకేసారి వస్తాయి యేటా. తూర్పునుంచి ముఠా వాళ్ళు వస్తేతప్ప, కోతలు లొంగవు.

పొద్దు పడమటికి తిరుగుముఖం పట్టినా, ముఠాజనం వూళ్లోకి రాకపోవడంతో—సావరం పెత్తందారు నరసయ్య, పాలెం పెత్తందారు సూరన్న, గండిపాడు పెత్తందారు నారాయుడు ఎవళ్లంతటవాళ్లు స్టేషనుకి బయలుదేరారు. నరసయ్య, సూరన్న, నారాయుడు కాలవదాటుతూ బల్లకట్టుమీద కలుసుకున్నారు.

మూడువూళ్ళూ పక్కపక్కనే. ముగ్గురు పెత్తందార్లూ ఆ ముఠా జనంకోసమే. ముగ్గురూ మూడేసివందల యకరాల వూడుపు చేలున్నవాళ్ళే.

స్టేషనుదగ్గర కెళ్లారు ముగ్గురు పెత్తందార్లూ.

'యేరా అప్పన్నా! ఓసనుకాడ యిడిది దిగారేటి పెళ్లోరులాగ? వూళ్లోకి రాదలుసు కోలేదిట్రా?' అన్నాడు గండిపాడు పెత్తందారు నారాయుడు.

'బొట్టెట్టి పిలుసుకెల్లాలేమో మనవ్?' అన్నాడు పాలెం పెత్తందారు సూరన్న నవ్వుతూ.

'అబ్బే! అదేం కాదండా...?అని అప్పన్న యేదో చెప్పబోతూవుండగా కొండయ్య మాట కడ్డొచ్చి, 'ఎవరికికూలీలు అవుసర ముంటే వాళ్లే యిక్కడ్నించి పిలుచు కెడతారు గదా అని యిక్కడే ఆగిపోయా మండి' అన్నాడు.

'ఈడెవడ్రా అప్పన్నా?' అన్నాడు సావరం పెత్తందారు నరసయ్య కొండయ్యని చూస్తూ, చుట్టని పళ్ళమధ్య నొక్కిపట్టి.

'నామనవడండీ'

'అసలీడు మీవోడులా లేడేట్రా? ఈడి వూసులు, వాలకం సూత్తాంటే, మాస్టై దులా వున్నాడు' అన్నాడు నరసయ్య వ్యంగ్యంతో.

కొండయ్యకి వళ్ళు మండుతోంది.

రా జ నీ తి

అప్పన్నకి పదెకరాల కొండ్రుంది గూడెంలో. అక్కడ అతన్ని అంతా గౌరవిస్తారు. యిక్కడికి కూలికి రావడంతో—'వాడు—వీడు' అని సంబోధిస్తున్నారు వీళ్లు.

'కష్టపడి పనిచేసేవాడ్ని చూస్తే, పని చెయ్యనివాడికి ఎందుకో యింత చులకన?' అనిపించింది కొండయ్యకి.

'ఊం లెగండి లెగండి బేగాపోదాం. పొద్దాలిపోతం దప్పుడే బేగా మొదలెడితే పదిసెక్కలేనా కోతలొంగుద్ది.' అని తొందర చేసాడు నారాయుడు.

'లెంగడి లెంగండ్రా కుండమండా పరుదు కోండి.' అంటూ వంతపాడాడు నరసయ్య.

'వెళ్లేముందు రోజు కూలి ఎంతో మాట్లాడుకుని వెళ్లడం మంచిదండి' అన్నాడు కొండయ్య ఎంతో నిబ్బరంగా.

'నరసయ్య కళ్ళెర్రచేసి, కొండయ్యని చూస్తూ 'యెవడ్రా అప్పన్నా యీడు'' అన్నాడు నాతో బేరమాడేవాడువీడా అన్న చులకనభావాన్ని వ్యక్తంచేస్తూ.

'నామనవడే నండి యిన్నాల్లు బత్తిలో సదువుకుంతన్నాడండి' అన్నాడు అన్నెం పున్నెం ఎరగని అప్పన్న మనవడ్నిచూసి మురిసిపోతూ.

'తెలుత్తానేవుంది వొలకం.' అన్నాడు నారాయుడు వెటకారంగా.

'నీ కెందుకురా ఆ గొడవలన్నీ?పెద్దోడు అప్పన్నొరగడేటి, యేటా వత్తన్నావోడు? అన్నాడు సూరన్న.

'ఈ పాలునుంచి ముటా పెత్తనవంతా ఆడిదేనండి. అడిమాటమీద నడునుకోవలిసి నోళ్లవేనండి మేవంతా' అన్నాడు అప్పన్న.

'అదా సంగతి !—అల్లాసెప్పు' అన్నాడు సూరన్న.

'కూలిదేవుందరా! మామోలే, యేటాలాగే మొగోడికి మూడు రూపాయిలు, ఆడదానికి రెండున్నర.' అన్నాడు నారాయుడు మీసాలు సవరించుకుంటూ.

'ఆ లెక్కని రాలేవండి' అన్నాడు కొండయ్య కుండబద్దలు కొట్టినట్టు.

'ఏ లేక్కనైతే వత్తారేటి?'

'ఆడా మొగా తేడాలేకుండా, యిద్దరికీ సమానంగా, మనిషికి నాలుగు రూపాయి లెక్కని యివ్వండి.'

'యేంట్రోయ్! మమ్మల్ని దోసుకెళ్ళి ఆడ మేడలు కడదామనేటి?' అన్నాడు నారాయుడు పుల్ల విరిచినట్లు.

'అలా ఎందుకనుకుంటారు? మేం పడిన కష్టానికి మిరిచ్చే సబవైనకూలని ఎందు కనుకోకూడదు?'

'ఊళ్లోనే అంత రేటులేదు.'

'ఊళ్లో ఎంత రేటుందంటారు?'

'గాడిద గుడ్డంత. నీకెందుకేటెహ మా వూరి గొడవలు? మ వ్వన్న రేటేనా? యింకేవన్నా దిగుతావా?'

'దిగితే మాకిట్టదండి'

'కిట్టక పీ కట్టుకుంటాడా?'

'ఎక్కువిస్తే మీపీకట్టుకుంటుందా?' అందామన్నంత కోపం వచ్చింది కొండయ్యకి. కాని నిలదొక్కుకున్నాడు.

'అసలు ఈరేటు నీరేటా? యింకెక్కడేనా వుందా?' అన్నాడు నరసయ్య మధ్యలో కలిపించుకుంటూ.

'యిక్కడిప్పుడున్నరేటు మనిషికి నాలుగే కదండి. దూరంనుంచి వచ్చినా, ఆదేరేటు మాకూ యిమ్మని అడుగుతున్నాను.'

'అన్నీ వాకబుసేత్తాకే యిక్కడ మకాం వేసారన్న మాట. పాతకూలికి వత్తారో, రారో తేల్చి సెప్పెయండ్రా.' అన్నాడు నారాయుడు చివరిమాటగా.

'అంతకి తక్కువైతే మాకిట్టదండి' అన్నాడు కొండయ్య మరో మాట లేదన్నట్టు.

'సరే అయితేను. అంత కూలివ్వటాకి మాకూ కుదరదు. నడండో పోదాం. దీలా మానకి కాకపోతే కారితీక పున్నానికొతియ్ కోతలు. అట్టే వుండిపోవులే. పదండి పోదాం' అంటూ నోట్లో నానివున్న చుట్టని నేలకేసి కసిగా కొట్టి, నారాయుడు దారితీసాడు. అతని వెనకే, నరసయ్య, సూరన్న కొండయ్యని కసిగా చూసి అనుసరించారు.

కాలవదాటగానే నారాయుడు వూరు తగుల్తుంది. నారాయుడు యింట్లో ముగ్గురు కామందులు మంతనాలు మొదలెట్టారు. నారాయుడు తారాజువ్వలా లేచిపోతున్నాడు.

'కూలిపని కొచ్చిన వెదవలు కూలోళ్లలా గుండాలి. మనతో కూలి బేరమాడతారా! ఆ కుర్ర వెదవ నా ఆరిపోయిన చుట్టంత లేడు—నాకే ఎదురు సమాధానం చెబు


నవోత్సాహమును
పొందుటకు ఫ్రెస్కో
Beauty Talc
fresco
ఫ్రెస్కో బ్యూటీ టాల్క్
గోద్రెజ్
తయారీ
పోటిలేని తాజాదనమునకు ఫ్రెస్కో!

[illegible]
వనుకున్నాను. టంకురోడ్డయి పోయింది.' అని ఎగిరిపడుతున్నాడు నారాయుడు అరుగు మీద కూర్చుని.

అతనికి అటూ ఇటూ సూరన్న, నరసయ్య కూర్చుని, 'యిప్పుడెలాగంటా వయ్యా? ఆతల పంటంతా రాలిపోతం దాయె' అన్నారు.

'పోతే పోనియ్యండో, యీా యేటికి పండలేదనుకుంటాం. గాదిలో వున్న గింజలు యింకా అయిదేళ్లదాకా సరిపోతాయ్ మనకి. మరేం దండుగలేదు.' అన్నాడు నారాయుడు.

'అదేంమాట నాన్నా? కూలీ జనంతో వచ్చిన మాట పట్టింపు కోసం పండిన పంటంతా పాడుషేసుకుంటామా? ఏదో దారి ఆలోచించి పని జరుపుకోవాలిగాని...' అన్నాడు నారాయుడు కొడుకు కృష్ణ మూర్తి లోపల్నించి వచ్చి.

'బాగా నదువుకున్నోడివి. నువ్వే యేదో ఉపాయం ఆలోచించు అల్లుడూ.' అన్నాడు సూరన్న.

'అసలు వాళ్లేమన్నారు?'

'ఆడామగా తేడాలేకుండా అందరికీ నాలుగు రూపాయిల రేటుని యిమ్మన్నారు. ఎవడో కుర్రోడిది పెత్తనవంట యీాయేడు. [illegible]నడు లేడాడు' అన్నాడు సూరన్న.

'మనకవసరమున్నప్పుడు తప్పుతుందామరి, మనకి అవుసరం వుంది కనుక అడిగింది యిచ్చి పని చేయించుకోవాలి మరి' అన్నాడు కృష్ణమూర్తి.

'వాకవసరం లేదు. నా సేను యీాయేడు కోయించను' అన్నాడు నారాయుడు మొండిగా.

'అదేవన్న మాటయ్యా? నాలుగ్గైదెక రాలున్నోళ్లంతా పంటొబ్బిడి సేసుకుని, యింట్లో [illegible]సుకుని మప్పితంగ కూకున్నారు. రెండేసొందలు, మూడేసొందలు యకరా లున్నోళ్లం మనం. మన యనకాలే నడుద్దా మని కూకున్నారు యాభై [illegible]రవై యక రాలున్నోళ్లు. మన కుర్రోళ్లు బట్టనలిగ [illegible]రు—మనం నడుం వంచలేం. నువ్వు కొత్తావా? సేకోత్తానా?— సూడల్లుడూ! [illegible] యేదో దారి సూడాలయ్య,' అన్నాడు [illegible]న్న అటు నారాయుడుని సముదా [illegible], యిటు కృష్ణమూర్తిని దువ్వుతూ.

[illegible] మాటాడి తీసుకొస్తానుండండి [illegible] [illegible]టూ బయిలుదేరాడు 'కృష్ణ

రాజనీతి

మూర్తి.

'యీాడూ ఆళ్లకే సపోరుటు. నిన్ను నదివించి పాడుసేసా(నా. అయితే ఆళ్ల కాళ్ల కాడ కెళ్లి ఆళ్లని బతివలాడి తీసుకొత్తావన్నా మాట' అన్నాడు నారాయుడు కోపంగా.

'కూలి పుచ్చుకునేటప్పుడు వాళ్లంతా మన కాళ్ల దగ్గరకి రారేమిటి నాన్న. సిదంతా చాదస్తంగాని' అన్నాడు కృష్ణమూర్తి.

'మాబాగా సెప్పావయ్యా అల్లుడు' అని కృష్ణమూర్తిని బలపరచాడు సూరన్న.

కృష్ణమూర్తి స్టేషనుదగ్గర కొచ్చాడు. పెద్దలు మాట్లాడిన మాటల్నిబట్టి సులువుగానే గుర్తుపట్టాడు కొండయ్యని కృష్ణ మూర్తి.

'ఈ ముఠా పెద్ద వి నువ్వేనా?' అన్నాడు కృష్ణమూర్తి.

'ఔనండి' అన్నాడు కొండయ్య.

'ఎంతవరకూ చదువుకున్నావ్?'

'పెద్దగా చదువుకోలేదండి.'

'మరి మీరు యింకా పనికెళ్లలేదేం?'

'మేమడిగిన కూలి యివ్వడానికి రైతులు యిష్టపడలేదండి.'

'ఎంతడిగావ్?'

'నాలుగు'

'అవును మరి. ధరలు మండిపోతు న్నాయి. రోజు గడవడమే కష్టంగా వుంది. ఆ మాత్రం కూలి లేకపోతే ఎలా బ్రతుకు తారు పాపం?'

'చదువుకున్నవారు కాబట్టి మా కోరి కలో వున్న న్యాయాన్ని గ్రహించారు.'

'ముసలాళ్లకి కాలంలో వచ్చిన మార్పులు అర్థంకావు. వాళ్లవన్నీ పాత ఆలోచనలు, పాత ధోరణిను. నువ్వడిగిన కూలి సబబుగానే వుంది. మా చేను కోద్దురుగాని బయలు దేరండి' అన్నాడు కృష్ణమూర్తి.

కొండయ్యకి కృష్ణమూర్తి మాటలు ఎంతో సంతోషాన్ని కలిగించాయి. అప్ప న్నతో వో మాటచెప్పి ముఠాని సామాన్లు సర్దుకోమని చెప్పాడు.

'త్వరగా బయలుదేరమను మీ వాళ్లని' అన్నాడు కృష్ణమూర్తి.

'ఒక చిన్న మనవండి.'

'ఏమిటి?'

'పిల్లాజల్లాతో వచ్చాం. అరుగులమీద, చూరులవారా వుంటున్నారు యేటా మా వాళ్లు. అసలే వర్షాకాలం. పిల్లలకి జ్వరాలు అవీ వస్తాయి. కాస్త మావాళ్లు వుండడానికి సావిడిలాంటిదిప్పిస్తే...' అన్నాడు కొండయ్య ఎంతో వినయంగా.

'అల్లాగే, దానిదేవుంది? నీ కభ్యంతరం లేకపోతే నువ్వు నా గదిలోనే వుండొచ్చు.'

'అబ్బే! అవసరం లేదండి. మా వాళ్ల తోటే వుంటాను'అని, ముఠాని బయలుదేర తీసాడు కొండయ్య. కృష్ణమూర్తి మంచి తనానికి, ఔదార్యానికి కొండయ్య మనసు మురిసిపోయింది.

* * *

కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. నారాయుడు, నరసయ్య, సూరన్నల వూళ్లన్నీ దగ్గరదగ్గరగానే వుంటాయి. మూడు గ్రామాలలోని చేలుకోసి సాయంత్రానికి నారాయుడు వూరికి ముఠా అంతా తిరిగి వచ్చేసేది. ఈసారి వాళ్లంతా వుండడానికి మంచి మకాం చూపించాడు కృష్ణమూర్తి. చూరులవారా, అరుగులమీద ఎవ్వరూ లేరు ఈసారి. ధాన్యంకొట్లు సావిళ్లలోను, పాక ల్లోను, వసారాల్లోను, శుభ్రం చేయించిన గొడ్లశాలల్లోను ముఠావాళ్లు వెచ్చగా పడు కుని, పగలంతా వెచ్చగా పనిచేస్తున్నారు.

పొద్దున్నే ఆ జనం పనిలోకి వెళ్లేటప్పుడు సాయంత్రం తిరిగివచ్చాక వంటలు చేసుకొనేటప్పుడు వూరంతా గందరగోళంగా వుండేది. వాళ్ల యాస మాటలు— వాళ్ల గొడవ అంతా, వూరుమ సందడిగా వుంచిందా పదిపదిహేను రోజులు.

ఆ పదిహేను రోజులూ యేటాలాగే చెంచయ్య కిరాణా దుకాణంలోను, గురు మూర్తి కిరాణా దుకాణంలోను ముఠావాళ్లు కావలసిన సామగ్రిని యేరోజుకారోజు. కొను క్కునేవారు. మొదటిరోజున పప్పు, బియ్యం, మిరపకాయలు, చింతపండు — ఉప్పు మొద లైన సామగ్రి తెచ్చుకొందుకు వెళ్లినపుడు ధరలడిగారు కొట్టుదగ్గరకెళ్లిన ఆడాళ్లు.

'మీకు రేటెక్కువేత్తానేటి? యేటా రేటే మామూలురేటే. కావలసిందట్టు కెళ్లండి' అన్నారు యిద్దరు దుకాణదారులు.

ఆమాటమీదే వాళ్లావూళ్లో వున్నన్నాళ్లు కావలసిన కిరాణా సామగ్రినంతా యేరోజు కారోజు ఆ దుకాణాలలో కొనుక్కుని వంటలు చేసుకుతిని, పని హుషారుగా పూర్తి

చేసారు ముఠాజనం.

అంత క్రితంరోజు పని పూర్తైపోయింది. ఆరోజున వాళ్ళంతా సామాను సర్దుకొని తూర్పుకు వెళ్ళిపోడానికి ప్రయాణమౌతున్నారు.

యేటా జరుగుతున్న రివాజు ప్రకారం రైతులుమురా వాళ్ళకి యివ్వవలసిన మొత్తం లెక్కలు తేల్చుకునే సమయానికి యిద్దరు దుకాణదారులు — గురుమూర్తి చెంచయ్య వచ్చారు వాళ్ళపద్దు పుస్తకాలు పట్టుకుని.

మురావాళ్ళకి రావలసిన కూలి ఎంతో కృష్ణమూర్తి లెక్కచెప్పాడు కొండయ్యకి. కొండయ్యకి లెక్క సరిగ్గావున్నట్టే అనిపించింది. కృష్ణమూర్తి మంచితనాన్ని, ఆదరణని లోలోపల మెచ్చుకున్నాడు కొండయ్య.

'ఈయేడు ముఠా వాళ్ళ వాడకం ఏమాత్రం వుందయ్యా?' అన్నాడు కృష్ణమూర్తి చెంచయ్యని గురుమూర్తిని వుద్దేశించి.

వాళ్ళిద్దరూ వాళ్ళ పద్దుపుస్తకాలు తెరిచి 'యిదిగోనండి మేము కట్టిన లెక్క. మొత్తం యింత అయ్యింది' అంటూ కృష్ణమూర్తికి పద్దుపుస్తకాలం దించారు.

'ఎంతయ్యిందండి మొత్తం?' అనడిగాడు కొండయ్య.

'యిదిగో చూడు' అంటూ కృష్ణమూర్తి అయిన ఖర్చుమొత్తాన్ని కొండయ్యకి చూపించాడు.

కొండయ్య కళ్ళు బైర్లుగమ్మాయి. అంతపెద్ద మొత్తం ఖర్చవుతుందని అతని కలలోకూడ వూహించలేదు. నెమ్మదిగా కుదటపడి 'నిరుడూ యింతమందీ వచ్చారు. నిరుడెంతయ్యింది?' అన్నాడు కొండయ్య ఉబికే కోపాన్ని అణుచుకుంటూ.

'నిరుడింతెక్కడయ్యింది! దీంట్లో సగమే' అన్నాడు చెంచయ్య.

'మరీయేడు రెట్టింపెక్కువెందుకయ్యింది?'

'ధరలన్నీ డబలయి పోయాయి. యేం చేస్తాం సెప్పునాయనా?'అన్నాడు చెంచయ్య తాను నిమిత్తమాత్రుడ నన్నట్టు.

'మీకూలిలాగే ధరలూ పెరిగిపోయాయి. చెప్పానుగా, నేను రోజులు మండిపోతున్నాయని.' అన్నాడు కృష్ణమూర్తి పెద్ద జీవితానుభవంగల వ్యవహారతలా.

'ఔను అర్థమైంది' అన్నాడు కొండయ్య కృష్ణమూర్తిని ఆపాద మస్తకం అసహ్యంగా ఒక్కసారిచూసి.

'ధరలు, రోజులేకాదు మండిపోతున్నది. అడవులు, కొండలు, గుండెలుకూడ మండిపోతున్నాయి. ఎప్పుడో ఒక్కసారే భగ్గుమంటాయ్ అన్నీ' అనుకున్నాడు కొండయ్య

వాళ్ళకి రావలసిన మిగిలినసొమ్ము తీసుకున్నాడు. మురాఅంతా స్టేషను దగ్గరకొచ్చేసింది. స్టేషను దగ్గర చింతకింద కూర్చుని, వాళ్ళందరికి ఎవరెవరికి యెంతెంత డబ్బు రావాలో లెక్కలుచూసి పంచాడు కొండయ్య యేటా ఒక్కొక్కళ్ళకి వచ్చే కూలికంటె ఈయేడు తక్కువ వచ్చింది. అంటే మూడురూపాయిలకూలప్పుడుకంటె నాలుగు రూపాయిల కూలప్పుడు వాళ్ల చేతికొచ్చిన ఆదాయం తక్కువచ్చింది.

కొండయ్య చాలా బాధపడ్డాడు. వాళ్ళకి సమాధానం చెప్పడం చేతకాక తికమక పడ్డాడు.

అక్కడ వూళ్ళో—నారాయుడుయింట్లో ముగ్గురు పెద్దలూ కలుసుకుని, యిద్దరు షావుకారులకి కబురంపించారు.

చెంచయ్య, గురుమూర్తి వచ్చారు.

'ఆ తేడా యెంతయ్యా?'అన్నాడు కృష్ణమూర్తి.

'పదిహేనొందలండి' అన్నాడు గురుమూర్తి.

'తెచ్చారా?'

'తెచ్చామండి యిదిగో' అంటూ పదిహేనువందల రూపాయలూ అందించాడు.

కృష్ణమూర్తి ఆ డబ్బు నందుకుని, 'యిదే మీరెక్కువిచ్చిన డబ్బు తీసుకోండి' అన్నాడు నారాయుడుతో.

నారాయుడు చిరునవ్వుతో అందుకున్నాడు.

'సదువుకున్నోడు సదువుకొన్నోడే.మనవూ వున్నాం? అన్నాడు సూరన్న కృష్ణమూర్తి ప్రయోజకత్వాన్ని అభినందిస్తూన్నట్టు.

రైలు కదిలింది. తూర్పుకి దూసుకుపోతోంది. ఇంజనుగొట్టంలోంచి వెలువడిన పొగ తూర్పునుంచి పడమరకి వేగంగా వ్యాపిస్తోంది.

'ఎన్ని చదువులు చదివినా, ఈ వ్యత్యాసం ఈదోపిడి; సజావుగా సాగిపోవల్సిందేనేమో, రమణయ్య మేష్టారు మాత్రం ఆట్టే కాలం సాగదంటారు. ఔను సాగదు. సాగనివ్వకూడదు' అనుకున్నాడు కొండయ్య చివరిమాటగా; చివరి వూహగా, చివరి నిర్ణయంగా. ●



వారఫలం

19-3-1971 శుక్రవారం మొదలు
25-3-1971 గురువారం వరకు

మేషం : వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృషభం : కొన్ని వ్యవహారాల్లో ఆందోళనకు గురి కాగలరు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో తిరిగి అన్ని వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

కర్కాటకం : ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసివస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వారం ఆఖరులో మీ రాబడి [illegible] వ్యతిరేకిస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం : మీరు మనస్సులో [illegible] వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిం[illegible]రు. నూతన విషయాలను తెల్సుకొంటారు. వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో ప్రయత్నించిన ప్రతి పని మలుపుగా నెరవేరగలదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య : కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి లాభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. [illegible]

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరుతాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

తుల : వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం : భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు : మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లో అనుకూలతను సాధించగలదు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం : కొన్ని వ్యవహారాల్లో ప్రయాణం మీకు ప్రయోజనం మరొకరిది కాగలదు. వ్యతిరేకమైన వార్తలను వింటారు వారం మధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

కుంభం : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. ఉద్యోగంలో [illegible] [illegible] [illegible]. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు తిరిగి బాగా ఉంటాయి.


స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మీనం : ఇదివరకు మీ యెడల ముఖావంగా ఉన్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. బంధువులకు సహాయం చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వారం ఆఖరులో మీరు ప్రయోజనం [illegible] పొందగలరు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—[illegible] ●

దిట్టమైన కట్టడాలు: నగర ప్రాంతం-2



మిట్టమధ్యాహ్నం పదిహేళ్లు గుండెల్లాగా సూర్యుడు మండిపోతున్నాడు. బయట నిలబడ్డ ప్రతి ప్రాణీ గూడు చేరటానికి త్వరపడుతుంది.

జగన్నాథంగారు 'ఉస్సు' రనుకుంటూ ఇంట్లోకివచ్చి, తరాలు చూసిన పాత చెక్కవాలు కుర్చీలో కూలబడ్డారు. కాళ్ళచెప్పులు వదులు చేసుకుని దుమ్ము కాళ్ళు కడుక్కునే వోపికలేక ముడుచు కోవాలనా లేక చాచుకోవాలనా అని కాసేపు సందిగ్ధపడి, చివరకి బారజాపి, పై ఉత్తరీయంతో చెమట అద్దుకుంటూ కళ్ళు మూసుకున్నాడు.

కనుబొమ్మల మధ్యనున్న అస్పష్టమయిన ముడతనిచూసి, తండ్రి మనసులో విచారం గూడుకట్టుకుని ఉందని జయలక్ష్మి గ్రహించుకుంది., నెమ్మదిగా లోపలికి వెళ్లి కాళ్ళు కడుగుకోటానికి పెద్దచెంబు నిండా నీళ్ళు త్రాగటానికి చల్లని నీళ్లు తెచ్చింది.

'కాళ్ళు కడుక్కో నాన్నా !'

జగన్నాథంగారు కళ్ళుతెరచి చూశారు. నెమ్మదిగా లేచి ముఖం, కాళ్ళు, చేతులు శుభ్రంగా కడుక్కుని లోపలికి వచ్చారు. జయలక్ష్మి తువ్వాలు అందించగా, తుడుచుకుని మళ్ళా కుర్చీలో చతికిలబడారు. కాళ్లు ముడుచుకుని ఒక నిమిషం 'హాయి'ని అనుభవించారు.

'మంచినీళ్లివిగో నాన్నా'



చల్లటి నీళ్ళు గటగటా త్రాగేసి, నెరసిన మీసాలు తువ్వాలుతో అద్దుకున్నాడు.

'ఇంకాసిని తేనా నాన్నా' .

'వద్దులే తల్లీ అమ్మేదీ? పడుకుందా?'

'ఆఁ లేపనా?'

'వద్దులేఁ ... ' అంటూండగానే పార్వతమ్మ గదిలోకి వచ్చింది.

'ఎక్కడాఁ? మీ రొస్తారేమో అని అనుకుంటూనే నడుంవాల్చాను. ఇంతకీ వెళ్ళిన పనేమయింది?' ఆత్రుతగా అడిగింది పార్వతమ్మ.

జగన్నాథంగారు కళ్ళువాల్చుకుని, మట్టిపట్టిన గోళ్ళు చూసుకున్నారు. జయలక్ష్మి గుండె గొంతుకలోకి వచ్చింది.

'ఆఁ ఏమవుతుందీ. మామూలే.'

జయలక్ష్మి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

'ఎంతకావా లేమిటి కట్నం?' నిష్ఫ్రాహగా అడిగింది పార్వతమ్మ.

'పాపం ఎంతోలేదులే. లాంఛనాలు కాక రెండువేలు'

పార్వతమ్మకి కోపంవచ్చింది.

'లేకపోతే అంతా మీకు మల్లే అనుకున్నారా? ముందు ఆడపిల్ల ఉందన్న జ్ఞానం లేకుండా 'ఆదర్శాలు' అంటూ కాణీ కట్నం లేకుండా కొడుకుల పెళ్ళిళ్ళు చేశారు. అపుడు నేనెంత మొత్తుకున్నా చెవిన వేసుకున్నారా ?'

'పార్వతీ! ఇపుడు మనమెలా బాధపడుతున్నామో వాళ్ళ తలితండ్రులుకూడా అలా బాధపడి ఉంటారంటావా లేదా? మన కోడళ్ళంతా మనలాంటి ఇళ్ళనుంచివచ్చిన వాళ్ళే కదా ? ఆ మంచిపనికీ, దీనికీ లంకెట్టకు'

'ఆఁ మీ మంచి ఇపుడు కంచంలో అన్నం పెడ్తోందిగా' విసురుగా అవి ప్రక్కకు తిరిగి కూర్చుంది పార్వతమ్మ.

కుర్చీలో జారగిలబడి, చేతులు వెనక్కి వేశారు జగన్నాథంగారు.

'ఏదో గంతకుతగ్గ బొంతకూడా కనబడటం లేదు.'

జయలక్ష్మి మెల్లగా ఇవతలకి వచ్చింది. కూతురు వంకచూసి నవ్వుతూ జగన్నాథంగారు.

'ప్రతి కొడుకు తండ్రి, తనయింటి అప్పులలో కొంత భాగమన్నా కొడుకు కట్నంలోనించి తీర్చాలను కుంటున్నాడు. కొడుకులుకూడా ఒక పెట్టుబడే నేటి జాల్లో' అన్నారు.

జయలక్ష్మి నవ్వలేదు. తండ్రివంక నిశ్చలంగా చూసింది.

'నేను కాలేజీలో చేరనా నాన్నా'

జగన్నాథంగారు వెడనవ్వు ఒకటి నవ్వి, వేళ్ళు విరుచుకున్నాడు.

'అమ్మలూ! ఇంటద్దెని అన్నయ్యలు నలుగురూ పంచుకుంటున్నారు. వాళ్ళు పంపించే తలా పదిహేనులో ఇంటద్దె 30 పోను, మిగిలిన ముప్పై, నా పించను ముప్పై ఏదో ప్రైవేట్లుపయి వచ్చే పదిహేనో, ఇరవయ్యో, ఇదేగా మన బ్రతుకు. ఫీజులేదు కాబట్టి, ఎలాగో ఈ స్కూలు ఫైనలయింది. కానీ కాలేజీఅంటే మాటలా?'

'మార్కులు మంచివి వచ్చాయిగా నాకు స్కాలర్‌షిప్ రాదా ?'

'ఎప్పుడొస్తుందది ? మన ముడుపులన్నీ అయిపోయాక, చేసిన అప్పు తీర్చటానికి ఆఖరుకి వస్తుందది. ఈ లోపు ఖర్చులు ? అయినా మనం కనీసం వెనకబడ్డ వాళ్ళమన్నా కాదయ్యే స్కాలర్‌షిప్ కోసం నమ్ము కూర్చోటానికి.'

'అబ్బాయి లేమంటున్నారు?' దిగులుగా అంది పార్వతమ్మ. జగన్నాథంగారు ఆ కుర్చీలో ముడుచుకొని ఒక ప్రక్కకు వత్తిగిలారు.

'పాపం వాళ్ళేమంటారు? వాళ్ళేమన్నా ఆఫీసర్లా? ఒకడు గుమాస్తా, ఒకడు ఫోర్‌మెన్, ఒకడు అటెండరు. ఇంకొకడు పోష్టుమాష్టరు. ఏదో వాళ్ళ బ్రతుకులు వాళ్ళు బ్రతుకుతున్నారు. అదేచాలు.'

చిన్నగా నిట్టూర్చి, పార్వతమ్మ అక్కడే కొంగేసుకు పడుకుంది. జగన్నాథంగారు లేచి, అక్కడే మంచం వాల్చుకుని పడుకున్నారు. జయలక్ష్మి నెమ్మదిగా లోపలకు పోయింది.

* * *

'తనకి పెళ్ళెలా అవుతుంది?' అనే ఆలోచనలో పడ్డది జయలక్ష్మి, పరీక్షలయిందగ్గర్నించి కుట్టుమిషన్ సెంటర్‌కి వెళ్ళి కుట్టు నేర్చుకుంది. ఏకాగ్రత ఎక్కువ అవటం వలన తనందరికంటె బాగానే కుడుతుంది. తన బ్రతుకు తను బ్రతుకగలదు. కాని అది కాదు సమస్య.

'తనకి పెళ్ళెలా అవుతుంది?'

తల్లితండ్రులు కట్నాలిచ్చి, ఘనంగా పెళ్ళిచేయలేరు. ఎవరయినా కొద్ది ఖర్చుతో గుళ్ళో పెళ్ళి చేసుకోవల్సిందే. తన హృదయం తెలిసి, తన నెవరు చేసుకుంటారు? ఒకళ్ళని భ్రమింపజేసే స్వభావం కాదు తనది.

తనకే మగవాడితోనూ పరిచయంలేదే, పురుషులను దూరంగా ఉంచుతుంది తను. అయినా తను పదిమంది మగవారి మధ్యయేమయినా పనిచేస్తోందా? అన్నలుగల స్నేహితురాళ్ళున్నారా? తనకు పురుషులతో పరిచయమేర్పడే ఎటువంటి అవకాశములేదు.

'మరి నాకు పెళ్ళెలా అవుతుంది?'

జయలక్ష్మి బుర్ర వేడెక్కింది. ఆలోచనతో మగత నిద్రలోకి జారింది.

* * *

ఉదయం ఏడున్నర నుండి పదిన్నర వరకు, సాయంత్రం రెండు గంటలనుండి నాలుగ్గంటల వరకు చిన్న నర్సరీ ప్రారంభించింది జయలక్ష్మి. దాని కెన్ని తిప్పలు పడాల్సి వచ్చింది!!

ధనవంతుల పిల్లలు ఎలాగూ తనలాంటి దాని బడికి పంపించరు. అందుకే తన వీధిలోని మధ్యతరగతి కుటుంబాలలో కాస్త నడక, మాట వచ్చి, బడికి వెళ్ళే వయసు లేని 3,4 సంవత్సరాల చిన్న పిల్లలని, వాళ్ళ తల్లులని బతిమలాడి ఓ పదిహేను, ఇరవై మందిని పోగేసింది.

ప్రవేశ రుసుముగాని, ఘనమైన చందాలు (డొనేషన్లు) గాని లేవు. యూనిఫాం, మధ్యే, మధ్యే పానీయాలు (బదులలో పిల్లల నుండి అదనీ, ఇదనీ 10 పైసలు, 5 పైసలు చందాలు వసూలు చేసే పద్ధతి) లేదు. అనవసరమైన, ఆర్థికంగా ఇబ్బంది కలిగించే రూల్సు ఆ బడికేం లేవు. ఒక్క నెలకు రెండు రూపాయల ఫీజు తప్ప. విపరీతమయిన పని వత్తిడిలో నలిగిపోయే తల్లులకి ఇదెంతో హాయనిపించింది. అందుకని, వాళ్ళంతా తేలిగ్గానే అంగీకరించారు.

తమ రెండు గదుల ఇంటిలో వంటిల్లు గాక రెండో గదిని బడి క్రింద మార్చింది జయలక్ష్మి. వాకిట్లో ఉన్న కాస్త ఖాళీ స్థలాన్ని వాళ్ళ ఆటస్థలం క్రింద చేసింది.

వాళ్ళచేత ఆడించడం, చిన్న చిన్న పాటలు నేర్పడం ఇదే ఆ బడి సిలబస్. అంతా ఆ చుట్టు ప్రక్కల పిల్లలే కాబట్టి వాళ్ళ భద్రత కోసం తనే వాళ్ళని వెళ్ళి తీసుకు వచ్చి, తిరిగి దింపి వచ్చేది.

'మీరెవరయినా సినిమాలకిగాని, ఎక్కడకయినా వెళ్ళదల్చుకుంటే, పిల్లలు దగ్గర అలవాటయ్యారు కాబట్టి, వాళ్ళం

ఇక్కడ వదిలేసి వెళ్ళండి, ఏదో మీ ఇక్కాంసపారం, మీ పనివాళ్ళకిచ్చినట్లే పావలో, అర్ధో నాకివ్వండి.'

నిస్సంకోచంగా జయలక్ష్మి నుండి వచ్చిన ఈ సూచనకి మొదట తల్లులు ముక్కు మీద వేలు వేసుకున్నారు.

'డబ్బు ఎంతపనయినా చేయిస్తుంది' ఈసడించింది ఒక అతివ.

'అంత దరిద్రంలో ఉన్నారు కాబోలు' జాలిపడింది మరో జలజాక్షి.

'తనకంటే మనమే మెరుగన్నమాట' తను అదృష్టాన్ని తనే అభినందించుకుంది ఒక అల్ప సంతోషి.

ఏమయినా ఈ సూచనని అందరూ మన స్ఫూర్తిగా మెచ్చుకున్నారు. వాళ్ళందరూ నెలకి కనీసం రెండు సినిమాలు చూడల్సిందే అటువంటప్పుడు నిద్ర ఆపుకోలేని ఈ ఎడ పిల్లలబాధ వాళ్ళ కనుభవక వైద్యమే. ఈనవక నర్సరీ బీదతల్లులకి తెరిపినిచ్చింది,

జయలక్ష్మికి తన పనులలో దోషమేమీ కన్పించలేదు. జీవితమంతా మధ్యతరగతి లోనే గడిపిన తండ్రీ ఆదాయాన్ని కల్పించే పితిబాహ్యంకాని ఈపనులకు తన ఆమోద ముద్ర నిచ్చాడు. తన సహకారాన్ని, సల హాల్ని అందిస్తూ జయలక్ష్మికి చేదోడు

పరిధి

వాదోడుగా నిలబడ్డాడు.

దీనికంతటికీ ఆమోదించనిది పార్వతమ్మ ఒక్కర్తే.

'పాచిపన్కంటే తక్కువ' అని ఆవిడ ఆక్రోశించింది.

'ఏంతమంది అప్పడాలు, వడియాలు చేసుకుని సూపర్ బజార్‌లో అమ్మటం లేదు? అంతకంటే హీనమంటే ఈపని?' అని జగన్నాథంగారు ప్రశ్నించారు.

'పాచిపనిచేసి, వాళ్ళ ఇళ్ళల్లో మిగిలిన అన్నాలు తెచ్చుకుని తినటంలేదుగా' అని అప్పుడప్పుడూ తృప్తిపడ్డా, చుట్టుప్రక్కల వాళ్ళంతా తమల్ని పనివాళ్ళగా చూస్తున్నా రనిపించటంవలన, ఇన్ ఫీ రి యా రి టీ కాంప్లెక్స్ (తక్కువభావాన్ని) కలిగి, పారు గిళ్ళకి వెళ్ళటం మానేసింది పార్వతమ్మ.

తల్లిబాధని అర్థం చేసుకుంది జయ లక్ష్మి.

'వాళ్ళు మనల్ని హీనంగాచూసి మాట్లా డితే, మనం తలెత్తుకుని వాళ్ళతో సరి సమానంగా నిలబడాలి. మనంచేసే ఈ పనుల్లో మనలాభం మనకి, వాళ్ళసుఖం వాళ్ళకి ఉన్నాయి. అది మనం మర్చిపో



గూడదు. కాని మనం వెనుకడుగువేసి, తలొం చుకు నిలబడితే నిజంగానే పనివాళ్ళమో, ముష్టివాళ్ళమో అనే అనుకుంటుంది ఈలోకం'

జయలక్ష్మి మాటలకి నిట్టూర్చింది తల్లి. 'ఏమోనమ్మా! నీకేలా అవుతుందో ఎప్పుడవుతుందో పెళ్ళి. అసలు నీవిలాంటి పనివాళ్ళపనులు చేస్తూంటే నిన్నెవడు సాటి వాడు చేసుకునేది? ఇది పరువ్రగలవాళ్ళు చేసే పనేనా?' జయలక్ష్మి నవ్వింది.

'అమ్మా! నువ్వలా అంటూంటే చిన్న ప్పుడు చదివిన చందమామలో కథ జ్ఞాపకం వస్తోంది. ఒకప్పుడు రాజ్యాలేలిన రాజవంశం వాడు అన్నీపోయి సామాన్య సైనికుడు అయితే, అతనికి ఏరాజూ కూతుర్నివ్వటానికి ఒప్పుకోడుట. పరువూ—ప్రతిష్ఠ అన్నం పెట్టవే ఈరోజుల్లో'

'నీకిహ నవ్యంగా పెళ్ళికాదే తల్లీ' తల్లి మొత్తుకుంది· జయలక్ష్మి పైకి నవ్వేసినా లోపల ఆలోచనల్లో పడ్డది. తనకి సవ్యంగా పెళ్ళికాదూ? అంటే? కాలక్షేపానికి, అర్థ నకి తను సంకల్పించిన పనులే తన కష్టం అవుతాయా? తనిలా కన్యలాగే ఉండి పోతుందా?'

ప్రక్కవీధిలో ఉన్న తన బడిపిల్ల లలితని పిల్చుకుపోవటానికి జయలక్ష్మి వాళ్ళింటి గుమ్మం ఎక్కింది.

'లలితా! రెడీయేనా? ఆడుకోటానికి వస్తావా?'

లలిత రెండుచేతులూ చాస్తూ, పరిగెత్తు కుంటూ ఎదురొచ్చింది.

'టీచర్! టీచర్! మరీ!... మరీ... మరేమో...' ఉత్సాహంగా ఏదో చెప్పటానికి ఆత్రుత పడసాగింది ఆ చిన్నపాప.

'ఏంటీచర్ మీయింటికి చుట్టాలొచ్చారా ఇవ్వాళ' నవ్వుతూ అందించింది జయలక్ష్మి.

ఇంతలోకే ప్రక్కవాటాలోంచి ఒక చిన్న పిల్ల నెత్తుకుని ఒక తరుణ వయస్కుడు, ఇంట్లోంచి లలిత తల్లి తులిశమ్మగారు ఒక్కసారే రంగంమీదికి వచ్చారు.

'ఇదిగో చూడమ్మా జయలక్ష్మి! వీళ్ళు మా ప్రక్కింట్లోకి మొన్ననే వచ్చారు. కామేశ్వరరావుగారని తాలూకాఫీసులో పని చేస్తున్నారు. ఆ పిల్లకి తల్లిలేదు. ఇంటి దగ్గర పనివాళ్ళకి అప్పచెప్పేబదులు, నీ దగ్గరికి పంపించమంటున్నాను. ఆ అమ్మా




బ్రిటానియా

గ్లాక్సో

బిస్కట్లు

ఈ చిన్నారి బిడ్డలకు సంపూర్ణమైన గట్టి
ఆహారము, బాగా పాల పుష్టితో కచ్చితమైన పర్యవేక్షణతో
తయారు కాబడింది. మీ పసిబిడ్డకు, మీ కుటుంబంలో
అందరికీ ప్రతిరోజూ ఇవ్వండి



బ్రిటానియా అంటే నాణ్యత

ఉని కూడా రోజూవచ్చి తీసుకువెళ్ళి.
'ఏమ్మా శైలూ మా పాప తో పా టు వెళ్తావా?'

తులశమ్మగారు ఆ పాపని తీసుకొనివచ్చి, జయలక్ష్మికి అప్పజెప్పారు. చిన్నప్పట్నించీ పనివాళ్లకి అలవాటవటంవలన కాబోలు శైలజ నిర్భయంగావచ్చి జయలక్ష్మిదగ్గర నిలబడింది.

'అలాగేనండీ! రామ్మా పాపా' అంటూ శైలజచేయి పుచ్చుకుంది జయలక్ష్మి.

'చిన్నమాట టీచరుగారూ!' అంటూ శైలజ తండ్రి ఒక అడుగు ముందుకు వేశాడు.

వెనుతిరగబోతున్న జయలక్ష్మి, నిల బడింది.

'మీ బడి ఏడున్నరనుండి పదిన్నరవరకు అని విన్నాను. కాని నేను పదిగంటలకి ఆఫీసుకి పోతాను. కాబట్టి దయచేసి మా పాపను మాత్రం మీరు పదిగంటలనుంచి, సాయంత్రం అయిదుగంటలవరకూ ఉంచు కోండి.'

జయలక్ష్మి ఒక నిమిషం ఆలోచించింది.


'అలాగే లెండి. కాని మీరు పదిగంటలకి మా యింటికి వచ్చి దిగబెట్టండి; ఆ టైమ్‌లో నాకు వచ్చి తీసుకువెళ్లటానికి వీలుగాదు.'

'మంచిది. రామ్మా శైలూ! నీవు తర్వాత వెళ్దువుగాని.'

శైలజ తిరిగి తండ్రి దగ్గరకువెళ్లి నిల బడ్డది.

'ఇలాంటి అవకాశం మా పాపకి లభిం చటం మా అదృష్టం' ఆయన కృతజ్ఞ తగా మెచ్చుకోలుగా అన్నాడు జయలక్ష్మితో.

'ఇది నా కాలక్షేపం. మా బ్రతుకు తెరువు. ఇందులో మీరు కృతజ్ఞత తెల్పుకో వల్సిందేమీలేదు.' జయలక్ష్మి పైకి నిబ్బరంగా మాట్లాడినా స్వరపేటికలో ఎక్కడో లోపల తంత్రులు వణికాయి. లలితను తీసుకుని



వెళ్లిపోయింది.

'అభిమానం, తెలివి, హుందాగల పిల్ల.'

చూస్తూ నిలబడిపోయిన కామేశ్వరరావుతో, జయలక్ష్మికి ఒక సర్టిఫికేట్ ఇచ్చి, ప్రొద్దున్నే పని ఆగిపోయినందుకు హడా విడిగా లోనికి పరిగెత్తింది తులశమ్మగారు.

* * *

ఆరోజు పదిగంటలకి శైలజని దింపి వెళ్లిపోయాడు కామేశ్వరరావు

'ఎవరే ఈ పాప' అని అడిగిన తల్లికి పరిచయం చేసింది జయలక్ష్మి.

'మనవాళ్లేనా.'

'ఏమో తెలియదు.'

తల్లి ఆలోచనల్ని పసిగట్టి నవ్వుకుంది జయలక్ష్మి. పార్వతమ్మ మెదడు చురుకుగా పనిచేయసాగింది. వారం పదిరోజులు అతన్ని సునిశితంగా పరిశీలించింది. కులం, గోత్రం భోగట్టా చేసింది. అతనికి రెండోపెళ్లి చేసుకోవాలని ఉందో లేదో తులశమ్మద్వారా సమాచారం సేకరించింది. పైకి చెప్పకోక పోయినా పార్వతమ్మ పరితాపం తులశమ్మకి తెలుసు. అందుకని తనో మగపెళ్లివారయి నట్లు, ఆకుకు అందకుండా, పోకకు పొంద కుండా సమాచారం అందించి, ఉత్కంఠ పెంచి, ఆనందించింది.

ఆదుర్దా పట్టలేక భర్తను హెచ్చరిం చింది పార్వతమ్మ.

'ఆయన ఈ ఊరుకొచ్చి పట్టుమని పదిహేనురోజులు కాలేదు. అప్పుడే ఆయన్ని వేటాడమంటావుటే. పోనీ మనిషి బాగు న్నాడు మన కులం కాకపోయినా చేసే ద్దామా?' అంటు నవ్వారు జగన్నాధంగారు.

'ఖస్సు'మంటూ లేచింది పార్వతమ్మ,

'మీ కన్నీ వేళాకోళాలే దాని మెళ్లో ఆ తాడు ఎప్పుడు పడుతుందా అని బెంగతో ఛస్తున్నా నేను.' అని కళ్లనీళ్లు పెట్టు కుంది.

'ఊఁ నీ పిచ్చి చల్లగా ఉండా. నాకు మటుకు లేదుటే ఆ బెంగ.'

'ఇంట్లో కూర్చుంటే ఎలా అండీ! నలుగుర్నీ కనుక్కోవాలి ఏమన్నా ఉన్నా యోమో అని.'

'ఊఁ సరేలే. అబ్బాయిలకి కూడా రాశాలే ఏమన్నా చూడమని.'

* * *

జయలక్ష్మి పెట్టిన అనప విత్తులా ఇప్పుడు కాయలు కూడా కాస్తున్నాయి.

కామేశ్వరరావుతో జగన్నాథంగారు పరిచయం కల్పించుకున్నారు. సాధారణంగా సాయంత్రంపూట తమ యింట్లోనో, అనినింట్లోనో కబుర్లతో కాలక్షేపం చేయసాగారు.

మొదట జయలక్ష్మి కూడా వాళ్లతో కూర్చుని కబుర్లాడేది. కాని రోజులు దొర్లిన కొద్దీ, తల్లితండ్రుల ఆంతర్యం గ్రహించి, కామేశ్వరరావుని తప్పించుకు తిరిగేది.

ఆలోచించిన కొద్దీ జయలక్ష్మికి పెళ్లంటే అసహ్యం వేయసాగింది. తల్లీ తండ్రి వల వేసి చేపని పట్టే జాలరుల్లాగా కనిపించారు. పెళ్లిళ్ల మీద, ఆడ పుట్టుక పుట్టిన తనమీద ఏదో చెప్పలేని ఆగ్రహం పుట్టుకు వచ్చింది.

'అసలు నాకు పెళ్లేవద్దు' అని లోపల్లోపల శపథం చేసుకుంది.

కామేశ్వరరావుని సాధ్యమయినంతమటుకు తప్పించుకు తిరగసాగింది. తన నర్సరీ కార్యక్రమాల్లో పూర్తిగా మునిగిపోయింది. పిల్లలకై క్రొత్త పాటలు, క్రొత్త కథలను సేకరించటం కోసం లైబ్రరీల చుట్టు తిరుగసాగింది.

జయలక్ష్మిని జగన్నాథంగారు బాహ్యంగానే గమనించారు కాని, అంతరంగాన్ని పరిశీలించలేకపోయారు. కాలం గడిచినకొద్దీ కామేశ్వరరావుకీ, జగన్నాథంగారికీ మధ్య స్నేహం దృఢతరమైంది. వివాహానికై అతన్ని కదలేసేముందు కూతుర్ని ఒక్కసారి కనుక్కోవటం మంచిదనుకున్నారు. ఒక సుముహూర్తాన, పార్వతమ్మ ఎదుట జయలక్ష్మితో విషయం కదలేశారు.

ఆ ప్రస్తావన ఎప్పటికైనా వస్తుందని, అంతరంగికంగా ఎదురు చూస్తున్న జయలక్ష్మి, తీరా ఆమాటా కాస్తా వచ్చాక, బోనులో పులిలా ఒక్కసారి ఎగిరిపడ్డది.

'నా కసలు పెళ్లేవద్దు.'

'ఏం' విస్మయంగా జగన్నాథంగారు, ఆగ్రహంతో పార్వతమ్మగారు ఒక్కసారే నోళ్లు తెరిచారు.

'లేకపోతే ఏమిటి నాన్నా ఇదంతా? ఇప్పుడాయన్ను నువ్వడిగితే ఏమనుకుంటారు? ముందాలోచనతో ఆయనతో స్నేహం చేసుకున్నామనుకోరా? లోకమంతా మనల్ని చులకనగా చూడదా? నా పెళ్లికోసం, మన ఆలోచనల్ని వక్రమార్గం పట్టించటం నా కిష్టంలేదు. నాకిదంతా అసహ్యంగా ఉంది. పెళ్లి కాకపోతే మరేం కొంప మునగదు. నా కసలు పెళ్లేవద్దు.'

పార్వతమ్మ ఏదో కోపంగా మాట్లాడబోయింది. జగన్నాథంగారు 'నువ్వూరుకో' అన్నట్లు సైగ చేసారు.

'ఏం తల్లి! నీకు నేను వలపన్నుక్కూర్చున్న వేటగాడిలాగా కనిపించానా? మనకేమీ ఆస్తిపాస్తుల్లేవు అడిగినకట్నాలు గుమ్మరించటానికి. ముక్కూమొహం తెలియనిచోట కట్నమే ప్రధాన మవుతోంది, తెలిసిన వారితో సంబంధం ఏర్పరుచుకోటాన్ని 'వల వేయటం' అని అనుకుంటే ఎలా? ఇంతేనా నువ్వు నన్ను అర్థం చేసుకుంది?'

పరిధి

జయలక్ష్మి చప్పున చల్లబడిపోయింది.

'రెండో పెళ్ళివాడని ఆలోచిస్తున్నావా',

'అబ్బే అదేంలేదు నాన్నా! అడిగి నలుగురిలోనూ తేలికయి పోతామేమో అని భయపడు తున్నాను.'

'మరి అడక్కపోతే ఎలాగే' అంది పార్వతమ్మ విసుగ్గా.

జగన్నాధంగారు కాస్సేపు ఆలోచించారు.

'అమ్మాయి చెప్పిందీ నిజమే. ఎవరిచేతనన్నా అడిగిద్దాం' చాలా కాలానికి అందరి హృదయాల్లోను తిరిగి ఎదురు చూడటం తటస్థించింది. తులశమ్మగారికి ఈ పనప్పచెప్పటానికి నిర్ణయించారు.

ఆ మర్నాడే సెంట్రల్ సౌత్ రైల్వేలో పనిచేస్తున్న కొడుకు దగ్గర్నించి ఒక ఉత్తరం వచ్చింది.

'నాన్నగారికి నమస్కారములు.

మన జయకి ఇక్కడొక సంబంధం నిశ్చయించాను. కుర్రవాడికి తల్లి ఒక అక్కగారు తప్ప వేరెవరూ లేరు. మనలాంటి సంసారమే వారిదీను. మా కిద్దరికీ మంచి స్నేహం. మా స్నేహాన్నిబట్టే జయని పెళ్ళి చేసుకోవటానికి ఇతను ఇష్టపడ్డాడు. ఖర్చులు పెట్టుకుని మీరిక్కడకు రాగలిగితే చాలు. కుర్రవాడు యువకుడు మంచివాడు. కాబట్టి మీరు వేరు ఆలోచనలేకుండా వెంటనే బయల్దేరి రండి.

ఇట్లు మీ కుమారుడు
చంద్రశేఖరం.

జగన్నాధంగారు ఈ ఉత్తరాన్ని చూపించి జయలక్ష్మి అభిప్రాయం అడిగారు.

ఒక రాత్రంతా ఆలోచించింది జయలక్ష్మి. 'అన్నయ్య చూసిందే రైటు చేయండి నాన్నగారూ. నా దగ్గర నర్సరీకి వచ్చే ఒక పిల్ల తండ్రిని పెళ్ళి చేసుకోవటం ఎందుకో నా వృత్తి ధర్మం అనిపించటంలేదు. మనం ఇక్కడ్నించి వెళ్ళి పోదాం.'

'ఆలోచన్లకి కూడా కొంత పరిధి ఉండాలి జయలక్ష్మీ. ప్రతిదాని గురించి అతిగా ఆలోచించే వారికి జీవితంలో సుఖం, శాంతి లభించవు, సరే నీ ఇష్టమే కానీ.'

జయలక్ష్మి కోసం వెతుకుతున్న కళ్ళతో, ఇంట్లో అడుగు పెడుతున్న కామేశ్వరావుకి ప్రయాణ సన్నాహంలో ఉన్న జగన్నాథంగారి కుటుంబం కన్పించింది. ●

పాపపుణ్యాల ఫలం



బులుసు వేంకటరమణయ్య: ధర్మపథం

ప్రపంచంలో ఎన్నో మతాలున్నవి. ఏ కొద్దో తప్ప మిగిలినవన్నీ—ప్రాణికి జన్మాంతరం ఉన్నదని అంగీకరిస్తాయి. ఒక జన్మలో చేసిన పాపపుణ్యాల ఫలాన్ని ఆ జన్మలో కాక పోయినా, ఆ తరువాతి జన్మలో అనుభవించ వలసి వుంటుంది.

మనకు తెలిసి కొన్నీ, తెలియకుండా కొన్ని పనులు జరుగుతూనే ఉంటాయి. అలాగే వాటిమూలంగా పాపమూ, పుణ్యమూకూడా తెలియకుండానే మనపద్దుకు ఎక్కుతాయి.

కొందరు 'పుణ్యమేమిటి? పాపమేమిటి?' అంటూ వాటి విషయంలో అవిశ్వాసాన్ని ప్రకటిస్తారు, కాని, మంచి, చెడ్డా ఉన్నాయని యుక్తాయుక్త వివేకం ఉన్నవారు ఒప్పుకోకతప్పదు వాటిని ఒప్పుకుంటే ఇవి కూడా ఉన్నవని తల ఊచవలసినదే!

మనకు ఒక చీమ కుట్టిందంటే బాధపడం, కాని, తేలు కుట్టిందంటే ఎంతో బాధ అనిపిస్తుంది. ఆవిధంగానే తెలియకుండా చేసే పాపాలు కనబడవు. తెలిసి చేసినవి—బయటికి చెప్పకపోయినా మనస్సును బాధిస్తూనే ఉంటాయి. అలాగే పుణ్యం విషయంలోనూకూడా గ్రహించాలి. ఏప్పుడో ఒకప్పుడు వీటి ఫలితాను అనుభవించ వలసిందే!

ఒక జన్మలోచేసిన పాపపుణ్యాల ఫలితాన్ని మరోజన్మలో అనుభవించడం తప్పదు. కాని, పుణ్యంగాని, పాపంగాని చాలా పెద్దదయితే మాత్రం అది ఆ జన్మలోనే అనుభవానికి వస్తుంది.

ప్రాణాపాయాన్నుంచి ఒక వ్యక్తిని—ప్రవాహంలో కొట్టుకొని పోకుండానో, అగ్ని దేవుడికి ఆహుతి కాకుండానో తప్పించిన వ్యక్తి గొప్ప పుణ్యాన్ని సంపాదిస్తాడు. దాని ఫలితం స్వల్ప కాలంలోనే లభిస్తుంది. అతనిపేరు ...డలా వెల్లడి అవుతుంది. ప్రభుత్వం కలుగ వల్ల పారితోషికాలూ, పతకాలూ లభిస్తాయి తాను కోరకపోయినా

ఆ విధంగానే ఇతరులను హత్యచేసినా, దోపిడీ మొదలైన వాటిలో పాల్గొన్నా గొప్పపాపం లభిస్తుంది. ప్రభుత్వం వల్ల కఠినమైన శిక్ష పొందవలసి వస్తుంది. తాత్కాలికంగా తప్పించుకుని పారిపోవచ్చు. కాని అలాటి దారుణ కృత్యాలు చేసినవారు ఎప్పటికయినా దొరికి పోక తప్పదు. తాము చేసిన ఘోరకార్యానికి తగిన ప్రాయశ్చిత్తాన్ని స్వీకరించవలసినదే!

ఇలా దోపిళ్ళూ, హత్యలూ చేసి, తప్పించుకుని పారిపోయినవారు రోజాల్లో కాకపోయినా నెలల్లోగాని, నెలల్లో కాకపోయినా సంవత్సరాల్లోగాని దొరికిపోక తప్పదు. దీన్ని మన ప్రాచీనులే ఇలా వివరించారు.

'త్రిభిర్వర్షైః త్రిభిర్మాసైః
త్రిభిఃపక్షైః త్రిభిర్దినైః,
అత్యుత్కటైః పుణ్యపాపై
రిహైవ ఫలమశ్నుతే.'

'మిక్కిలి ఉత్కటములైన పుణ్యాలనుగాని, పాపాలనుగాని చేసినవారు వారు చేసిన కృత్యాలకు తగిన ఫలాలను ఈ జన్మలోనే అనుభవిస్తారు. అలా అనుభవించడం మూడు రోజుల్లో కావచ్చు; మూడు పక్షాల్లో కావచ్చు; మూడు మాసాల్లో కావచ్చు; లేదా దానికి మూడు సంవత్సరాలైనా పట్టవచ్చు' అని దీని అభిప్రాయం.

'మూడు' అనే సంఖ్య సాధారణంగా నిశ్చయాన్ని తెలిపేటప్పుడు వాడేది. ఇది మన సంప్రదాయం. మూడంటే—మూడే అని అనుకోనక్కర్లేదు ముందు వెనుకల కొన్ని సంఖ్యలు కావచ్చు.

ఈ విషయాన్ని గ్రహించి, స్వల్పమైన పాపం కూడా అంటుకోకుండా ఉండడానికి ప్రయత్నించడం ఉత్తమమైన ధర్మం. ●



వదలలేని లక్మే టాల్కం

ఎన్నుకొనుటకు ఐదు మరపురాని సువాసనలు. పోటీలేని లక్మే. రోజంతా మిమ్మల్ని తాజాగా, చల్లగా ఉంచగల టాల్కం. లక్మే కల్పించే పరిమళభరిత వర్చస్సు పురుషులకు చాలా ఇష్టం. ఆడ పిల్లలకు దీనిపైన ఎంతో ప్రేమ. లక్మే టాల్కం అమిత మెత్తనిది. ముఖానికి వాడేందుకు గూడా చక్కనిది. టాల్కం చల్లుకొని ఆనందించండి. గంటల తరబడి సువాసనా లహరులలో తేలిపోండి.


మిమ్మల్ని కవ్వించే ఐదు సువాసనలు. మీడియం మరియు ఎకానమీ సైజులలో లెవెండరు, వెటివర్, ఫిర్యాజ్ మరియు సాండల్. పెద్ద ఫామిలీ సైజులో ఫ్లోరల్ మిస్ట్.



లక్మే టాల్కం

మక్కువ గొలిపే పరిమళ భరితం

ASP/L-67



జరిగిన కథ

రఘు, రాఘం, వేణు ముగ్గురూ అన్నదమ్ములు వాళ్ల ముద్దుల మరదలు సుధ సుధ చింటపిల్ల. సుధ తల్లి జానకమ్మ బర్మానుంచి కాందిశీకురాలిగా వచ్చిన జానకమ్మకి ఆశ్రయమిచ్చారు శర్మగారు ఆయన భార్య పార్వతమ్మకి సుధ అంటే ఎనలేని అభిమానం రఘు సుధ మీద ఎక్కువ అభిమానం చూపిస్తూ వుండడం రాధ కనిపెడుతూనే వుంది రఘుని ఆకర్షించడానికి రాధ పశాప సర్జరీకి విశాఖ చేర్తుంది. మంచి డాక్టరనిపించుకోవాలని, లక్ష్యాన్ని సాధించాలని రఘు కోరిక. దగ్గరచేరిన రాధ ఆకర్షణనుంచి తప్పుకుంటూ మనసు లక్ష్యంవైపు కేంద్రీకరిస్తుంటాడు రఘు. సుధ వివాహం కోసం చేసే ప్రయత్నాలు రఘు సలహా మీదట జానకి ఆపు చేస్తుంది. రఘు మనస్సు కలిపరివిధాల పోతున్నది సుధకి అన్యాయం చేస్తున్నానేమో అని అతను బాధపడుతున్నాడు.

13

పొద్దున్నపూట తడితలని ఆరబెట్టుకుంటూ రాధ వరండాల్లో తిరుగుతూంటే దేవకన్యకలావుండే ఆ సౌందర్యాన్ని చూడకుండా వుండలేక పోయేవాడు రఘు. అందుకు ఆ వుండే ఒక్కరెండు శలవు రోజుల్లోకూడా హాస్పటల్‌కే వెళ్ళిపోతుండేవాడు తను.

రాత్రి భోజనానంతరం హాల్లో కూర్చుని మౌనంగా ఏ పుస్తకమో చూసుకుంటూండే సమయాల్లో, ఏ విధమైన మాటల్తో రఘు మనసు నాకర్షిద్దామా?...అని రాధ ప్రయత్నిస్తూంటే, ఏ విధంగా ఈ చిక్కుల్నుంచి వినుక్తున్నట్టు, నా లక్ష్యం నిలబెట్టుకోగల్గుతానా అన్న ధోరణిలో క్లుప్తంగా తప్పించుకుంటూండేవాడు రఘు.

'మనం ఇక్కడి కొచ్చినప్పట్నుంచీ ఎంతసేపూ అందరూ పిలుస్తూండే పార్టీలకు వెళ్లడం తప్ప, ఇంతవరకూ మనం ఎవ్వర్నీ పిలవనే లేదు. ఇలా వూరోర్కవడం 'సిల్లీ'గా వుంటుందేమో' అంది అలాంటి సమయంలోనే ఒకసారి రాధ.

'నిజమే కావచ్చు. అయితే మన కటువంటి సందర్భాలేవీ రాలేదేమరి?'

'దానికేంవుంది? ఏదన్నా కారణం కల్పించడమే?'

'అదెలాగా' అన్నట్టుగా రాధవేపు చూశాడు రఘు.

'ఏదో, మీ పుట్టిన్రోజంటే తీరిపోతుంది.' నవ్వుతూ అంది రాధ.

'అబ్బే, ఏ స్వాతంత్ర్యం దినమనో ఏర్పాటుచేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. అయినా దాని క్కావలసిన ప్రయ—'

'దానికేంవుంది. వో మంచి హోటల్లో ఏర్పాటు చేసేశారంటే పూచీవుండదు.

'ఇదీ వో ఐడియాయే?' అలాగేచేద్దాం...' పొడిగా న్నాడు.

'ఇదేవిటి? ఈ ఆరుమాసాలుగా ప్రతి రోజూ పరిశీలిస్తున్నా దానిభావం నా కర్థం కావడంలేదూ! ... అయినా ఇంత అందంగా మిగతా అన్ని సొమగులన్నీ అమర్చినవారు దృష్టి పరిహారాని కన్నట్టుగా ఈ పటం ఇక్కడెందుకు తగిలించారో' అంది. తెప్పలేకుండా ఎదురు గోడకున్న ఒక చిత్రాన్ని తిలకిస్తూ రాధ.

'ఒకవేళ అందుకే వుంచారేమో?' ఎందుకో రాధతో కాస్త మాట్లాడుదామనిపించిందారోజు రఘుకి.

'హాఁ మీ రనడం మరీ బాగుంది దృష్టి పరిహారానికే గనక అయితే ఇంత ముఖ్యమైన స్థానంలో దాన్ని తగిలిస్తారా' నవ్వింది రాధ.

'పుర్రెకో బుద్ధి జిహ్వకో రుచీ, అన్నట్టు—'

'అయితే మీ రింతవరకూ ఆ పటాన్ని పరిశీలించనే లేదన్నమాట!' ఎదురుగా తిరిగేననే, లెక్కచెయ్యని నీకి పటం నో లెక్కా, అన ట్టుంది రాధ అడిగిన ధోరణి.

'లేదు అయినా మామూలుగా అందరికీ అర్థంకావేసటుసంటినిగూఢమైన అందమో? నాకేమో ఆ చిత్రంలో ఇమిడివుండొచ్చు' అన్నాడు చేతులోని పుస్తకం అలమార్లో పెట్టేసి మరోపుస్తకం తీసి పేజీలు తిరగేస్తూ అక్కడే నిలబడ రఘు ఆ పటంవేపు పరిశీలనగా చూస్తూ,

'ఏమో? — వెయ్యింటికే ఒక్కొరికో ప్రత్యేక అభిరుచులంటూ వున్నా, మొత్తం మీదా అందరికీ ఒకేలా తోచే పద్ధతిలో 'ఇది అందం' 'ఇది వికృతం' అంటూ ప్రపంచపద్ధతంటూ వుందిగా మరి?'

'చెప్పాగా కొందరు బాహ్య సౌందర్యాన్ని ఇష్టపడితే కొందరు అంతర్ సౌందర్యాన్ని మెచ్చుకుంటారనీ, అది ఊహించే వారి భావాన్నిబట్టి వుంటుంది ఈ చిత్రలేఖనంలోనూ అంతే'

'ఏమో నా కిన్ని విధాలైన అభిప్రాయ భేదాలుంటాయనికూడా, తెలియదు. పోనీవ్వండి నామట్టుకు నాకేవిధమైన అందమూ తోచని ఈ పటంలో మీ కేదన్నా పట్టుపడుతుందేమో ప్రయత్నించి చూడండి చూద్దాం' అంది. తనూ లేచొచ్చి రఘుతో పాటు ఆ పటాన్ని పరిశీలిస్తూ, రాధ.'

తనూ, పరిశీలించి చూడసాగిన రఘు. అర్థంగా చిరునవ్వుతో 'మళ్లీ మరోసారి ప్రయత్నించి చూడండి' అన్నాడు రాధతో,

'ఒకసారా! ఒక్కరైనే ఇక్కడ కూర్చున్నప్పుడల్లా నాకిదే పని. ఊహుఁ' అంది పెదిమవిరుస్తూ రాధ. చెప్పడానికి వెనకాడుతూన్న రఘుని 'మీరు చెప్పండి మాద్దాం'

ఆత్రుతగా చూస్తూ.'

'అదుగో ఆ ఏటిఒడ్డున నిలుచున్న యువకుణ్ణీ, యువతినీ, చూశారా? వారి గ్గరి పుస్తకాలనీ బట్టి వారు చదువుకున్న నవనాగరీకులని తెలుస్తోంది. అతని పక్కనున్న ఆ యువతి అందగత్తెలా కూడా వుంది. అయినా ఆ యువకుడు ఆ వరి చేలు కోస్తున్న ఆ పల్లెపడుచులోని ప్రకృతి సిద్ధమైన సౌందర్యాన్ని క్రీగంట ఎలా చూస్తున్నాడో చూడండి?' మొహంలోని భావాన్ని సమయానుకూలంగా మారుస్తూ, సవిలాసంగా ఆ పటం వేపే చూస్తూ చెప్పుకుపోతూన్న రఘు వేపు రెప్పవాల్చకుండా చూస్తున్న రాధ, 'ఇది తనకి, బుద్ధి చెప్పే నిమిత్తంగానే ఇక్కడుంచారేమో' అన్నంతగా రోషపడితే, 'మన పరిస్థితుల కనుగుణ్యంగా ఈ పటం ఎందుకిలా అమిరిందా?' అనుకున్నాడు మనసులో రఘు. ఆ తరవాత ఎవరిమట్టుకు వారు మౌనంగా పుస్తకాలు తిరగేసుకుంటూ కూర్చున్ని కొంతసేపయ్యాక గుడ్ నైట్ చెప్పుకుని ఎవరిగదులకి వారు వెళ్ళిపోయారు

అనుకున్న ప్రకారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, తమ పరిచయిస్తులందరికీ వో తేనీటి విందు ఏర్పాటుచేసి ఆహ్వానాలు పంపారు వారు. విందుకొచ్చిన వారందరూ చాలా సరదాగానూ, సంతోషంగానూ కాలక్షేపం చేస్తూంటే, అందరికన్నా ఎక్కువ తాపత్రయం చూపుతూ, సరిగ్గా అతిథుల్ని మర్యాదచెయ్యడం, సర్దుబాట్లు చెయ్యడం వగైరాల్లో ఎంతో సాయపడ్డాడు చంద్రమౌళి. స్త్రీలకు సంబంధించిన ఒక ప్రత్యేక వ్యాధితో కొన్ని నెలలపాటు వారు పనిచేస్తూండే హాస్పటల్లో చికిత్స పొందిన ఒక కన్నడ యువతి అన్న ఈ చంద్రమౌళి. చెల్లెల్ని చూసే నిమిత్తంగా తరుచూ హాస్పటల్‌కి వస్తూ, అలాగే రాధతో పరిచయమవడం వల్ల, ఆ మూలకంగా రఘునీ పరిచయం చేసుకుని అప్పుడప్పుడూ వారి బంగ్లాకి కూడా రావడంతో ప్రారంభమైన అతన్ని స్నేహం. క్రమేణా స్నేహితులందర్లోకీ ఇతనెక్కువ వాడన్నంతవరకూ అది ప్రబలింది.

ఈ పరిచయాన్ని పురస్కరించుకునే అతనారోజా అంత శ్రద్ధ చూపెట్టాడన్న మాటే

విశాఖలోలాగే రాధా రఘుల్ని భావి దంపతులుగా భావించుకుంటూన్న కొందరు స్నేహితులు, ఏవేవో. అర్థంతో వీరిని గౌరవంగానే హాస్యాలేసి మరీ వెళ్లారు. స్నేహితులంతా చేసిన హాస్యాలకి ప్రతిరోజూ వీరు బంగ్లాలో ప్రవర్తిస్తున్న విధానానికీ, ఏపాటి సంబంధం ఉంటుందా. అన్న ఆలోచన్లో పడ్డాడు సహాయం కోసం తనూ వచ్చిన వారి వంటవాడు గోవింద్.



అంతవరకూ స్నేహితులందరితోటీ, అంత కులాసాగా కాలక్షేపం చేసిన రఘు టాక్సీ ఎక్కగానే నోటికి తాళం పెట్టుకోవడం చూసి, కోపంతో తనూ పెడ మొహం చేసుకుంది రాధ.

ముందరి సీట్లో కూర్చుని ఇవన్నీ పరకాయిస్తున్న గోవిందు. 'ఇదెక్కడి ప్రేమ పద్ధతిరా' అనుకున్నాడు, పార్టీలో మిగిలిపోయిన ఫలహారాలన్నీ బంగ్లాలోకి పట్టుకునడుస్తూ.

'నాకీపూట రెండేరెండు రొట్టెల్చాలు గోవింద్' అని చెప్పి రఘు తన గదిలో కెళ్లిపోతే, 'నాకు కప్పు పాలుమాత్రం చాలు' అంది తనూ తన గదిలోకెళ్లి కసి తీరా 'ఫెడీ' మని తలుపు మూసుకుంటూ రాధ. నవ్వుకుంటూ వంటింట్లో కెళ్లిపోయాడు గోవిందు.

ఇలా అప్పుడప్పుడూ మధ్యమధ్య ఇటువంటి సన్నివేశాలేవన్నా జరుగుతున్నా, మొత్తానికి యాంత్రికంగా కాలం గడిపేస్తున్నారనే చెప్పాలి రఘూ, రాధా కూడా.

పగలల్లా, రోగులూ, వైద్యులూ పీట్లతో ఒకవిధంగా గడిపేస్తున్నా, రాత్రిళ్ళు మాత్రం తనా బంగ్లాలో ఎటు తిరిగినా మనసుమాత్రం సుధమీదే వుండేది రఘుకి. ప్రతిరోజూ కొంతసేపు సుధ సంగీతాన్ని వింటేనేతప్ప తనకి చదువులో బుద్ధిపోయేదే కాదు. సుధని బక్కచిక్కినట్టున్న పల్చటి శరీరమైనా చక్కగా పలుకు మారినట్టుండే శరీరకట్టూ. అందమైన చామని ఛాయరంగూ, సుధ తలకట్టూ కళ్లూ ఎంత అందమైనవి? ముక్కుకొస కొంచెం నేలవేపుకి వంగున్నా, కలకల్లాడే ముఖవర్చస్సుకి అదో వింత అందాన్నే తెచ్చిపెడుతూంది.

స్త్రీతనంటే సుధకెంత అభిమానం? విసుగూ, అసుగూ లేకుండా తన బట్టలన్నీ, గదినీ ఎంత నీటిగ్గా ఎప్పటికప్పుడు సర్దిపెట్టేదని? హుం ఈ అవిటితనవే లేకపోతే, మా సుధకి సుధే సాటన్నట్టుగా పేరు తెచ్చుకోపోయేదా నా సుధ?

పాపం ఏ సంతోషమో, ఏ ఇబ్బందో, తనతో చెప్పుకుంటేనే తప్ప సుధ మనసుకు ఆనందలుండేది కాదు. బావా, బావా అని పిల్చుకుంటూ తన వెనకాల తిరుగుతూండే

అతని లక్ష్యం

సుధ ఇప్పుడేం చేస్తూందో ఏమో? పాపం.

ఏ కొంచెంపాటి తీరుబడి తనకి దొరికినా, ఇలా ఆలోచించుకుంటూ వుండేవాడు రఘు.

ఈ లోగా సుధ ఆపరేషన్ని గురించి మురళికీ, రఘుకీ, వెల్లూరులోని పెద్ద డాక్టర్లకీ, రఘుకీ, మధ్యలో ఎన్నెన్నో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే వున్నందున, సుధ ఆపరేషన్ని ఉద్దేశించి తప్పనిసరిగా సెలవు పెట్టవలసొచ్చింది. రఘుకి. అయితే ఈ విషయాన్నిగురించి రాధతో చెప్పాలా అవసరంలేదా ... అన్న ఆలోచన్లో పడ్డాడు రఘు. ఎంత చదువుకున్నదైనా దూరదేశంలో విడిగా ఆ బంగ్లాలో వుండడం అన్నది ఆలోచించాల్సిన ప్రశ్నగనక ఒకవేళ ముందుగా ఈ సంగతి తెలియజేస్తే తను ఏ స్నేహితుల్నన్నా, రప్పించుకోవడమో లేక మరే విధంగానో ఏర్పాటు చేసుకుందుకు వీలుగా వుంటుందన్న భావంతో ఒకరోజు హాస్టల్ కెళ్తూన్నప్పుడు ఈ విషయం విపులంగా రాధతో చెప్పేశాడు రఘు.

ఆ సంగతి వినడంతోనే మొదట మొహం అదోలా పెట్టినా తరవాత ఆ ఆపరేషన్ చెయ్యడాన్ని గురించిన వివరాలన్నీ రఘు నడిగి తెల్సుకుని ఇక్కడ ఏమంత ముఖ్యమైన పని తొందర్లు లేవుగనక తనుకూడా సహాయాని క్కావలసుంటే ఆ టైముకి వెల్లూరు వస్తానని చెప్పింది రాధ.

రాధ ఆ విధంగా సహాయపడతా నన్నందుకు థేంక్సుచెపుతూ, అసలు అక్కడుండే ఒకరిద్దరు పెద్దడాక్టర్ల ప్రోత్సాహం వల్లనే ఈ ఆపరేషన్ అక్కడ చేసేందుకు ఏర్పాటు చేశారనీ, తనుకూడా వున్నందున బహుశా అవసరం వుండదనీ చెప్పి ఆమర్నాడు తను బయల్దేరి వెళ్లాడు రఘు.

రఘు రాయవెల్లూరు వెళ్లేసరికే అంతకి మూడురోజులకి ముందుగానే అక్కడి డాక్టర్లుచేసిన ఏర్పాట్ల ప్రకారం సుధా మొదలైన వారంతా విశాఖనుంచీ వాళ్ల కార్లోనే వచ్చారు. అంతవరకూ సుధకి తను ఇచ్చిన 'ట్రీట్‌మెంట్' తెలియపర్చే నిమిత్తంగా, నళినికూడా వాళ్లతోపాటు వేలూరు వచ్చింది.

ఏర్పాటు చేసినరోజు సుధని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకువెళ్లారు. వచ్చేముందు ఆ లలితాంబ గుడికెళ్లి ప్రార్థించుకు వొచ్చిన పార్వతమ్మగారు, ఆ రోజు చీకట్నే స్నానానుష్ఠానాలన్నీ తీర్చుకుని ఆ దేవినే ప్రార్థించుకుంటూ వో బెంచీమీద ముడుచుక్కూర్చున్నారు. శర్మగారూ రామం చేతులు కట్టుకుని తలొంచుకుని కాస్సేపూ, పైకి చూస్తూ కాస్సేపూ, మౌనంగా పచార్లు చేస్తున్నారు. కారు ప్రయాణంలోనూ, రాయవెల్లూర్లోనూ, ఏ అవసరాలొచ్చినా, పెద్దవాడూ కొంచెం అనుభవము గలవాడు అయిన రామంకూడా వుండడం మంచిదనుకుని ఇంటి కాపలాకి శాంతినీ వేణునీ వుంచి రామాన్ని తమతో రమ్మన్నారు. శర్మగారు తనకి పెద్దతనం వచ్చేసిన కారణంగా. ఇక రఘు సంగతి చెప్పనక్కరే లేదు. ఎంతెంత కొత్త పద్ధతుల్ని కనిపెట్టినా ఎంతెంత పెద్ద అనుభవంవున్న డాక్టర్లు వైద్యం చేసినా పద్దెనిమిదేళ్ళు ముదురైన ఎముకల్ని సరిచేసి అన్నాళ్లబట్టే ముడుచుకుపోయి నిస్సారపడిపోయిన నరాలన్నింట్లనీ చక్కజేసి కట్టు కట్టాలంటే. ఆ బాధ సాధారణమైనదా? అసలు సుధ ప్రాణానికే విఘమైన హానీ కల్గకుండా ఈ శస్త్రచికిత్స సరిగ్గా జరగాలికదా. పాపం ఇందువల్ల సుధ ఎంతబాధపడాలో ఎన్నాళ్ళు మంచాన్నుండాలో! అందుకే తను అనేక మార్లు ఈవిషయం గురించి సుధనిఅడిగాడు. అయితే ప్రతిఒక్కసారీ 'తనకి చికిత్స ఎంత త్వరగా జరిగి కాలు బాగవుతుందా' అన్న ఆదుర్దానే సుధ చూపించింది గాని ఎన్నడూ కొంచెమైనా భయపడ్డట్టు తనకి తోచనేలేదు. దారిపొడుగునా రఘు ఆలోచన్లీ విధంగానే వరవళ్లు తొక్కాయి.

హాస్పటల్‌కి చేరగానే తిన్నగా సుధ వున్న రూముకివెళ్లి ఎన్నెన్నో ఉత్సాహమైన సంగతుల్ని చెపుతూ, సుధ కివ్వాల్సిన మందుల్నీ ఇంజెక్షన్లనీ తానే స్వయంగా ఇస్తూ, తరుచూ ఆరోజంతా సుధ దగ్గరే వుండిపోయి, సుధ నిద్రపోయిన సమయాల్లోనే డాక్టర్లని కల్సుకుని సంప్రదించేవాడు రఘు.

బావ తనయందు చూపుతున్న ఈ ఆదరాన్నిచూసి సుధమనసు ఉరకలేసింది.

మర్నాటి ఆపరేషన్ని గురించి రాత్రి కొన్ని కొన్ని ఉపచికిత్సలు జరిపారు సుధకి. ఆ తరవాత రఘుతోసహా డాక్టర్లంతా మర్నాటి ఆపరేషన్, ఏవిధంగా చెయ్యాలో

అన్న విషయంపైన చర్చలు జరిపారు మరోసారి. అక్కణ్ణించీ రఘు మళ్లీ సుధ రూములో కొచ్చేసరికి సుధ నిద్రపోతూంటే జానకి పక్కనున్న కుర్చీలో కూర్చునుంది. శర్మగారూ పార్వతమ్మగారూ అవతలి వరండాలో నిలబడి, ఏదో మెల్లిగా మాట్లాడు కుంటున్నారు. జానకిని చూస్తే రఘుకి చాలా బాధనిపించింది. కళ్లు మూసు కుని ప్రశాంతంగా చలనంలేని బొమ్మలా కూర్చునున్న ఆ మాతృ హృదయంలో ఎంతటి తుఫాను లోలోపల విసురుతూందో, తనబిడ్డ క్షేమాన్నికోరి ఎన్ని దేవుళ్లకు మొక్కుకుంటూందో, అసలే ఎన్నెన్ని కష్టాలో పడి ప్రాణాన్నంతా ఈ బిడ్డమీదనే పెట్టు కున్న ఆవిడకి దైవం ఏవిధమైన కష్టాన్నీ



అతని లక్ష్యం

మళ్ళీ తెచ్చిపెట్టడు కదా?

ఇలా కొట్టుకు పోయింది రఘు ప్రాణం. నడికాకుండా సుధ మంచం వద్దకి వెళ్లి చేతుల్రెండూ వెనక్కి పెట్టుకుని నిదానంగా చూశాడు. ఆ నీలి వెల్తుర్లో పసిపాపలా నిష్కపటమైన ముఖంతో బరువుగా ఊపిరొదుల్తూ నిద్రిస్తూంది సుధ. 'హుం, భారమంతా నామీద వొదిలేసి నిశ్చింతగా నిద్రపోతూంది తను. అందుకే నాకు అసలు నిద్రపట్టడం మానేసింది' అనుకున్నాడు రఘు. రఘు ఎంత జాగ్రత్తగా నడిచి అవతలి కెళ్లినా అలికిడికి కళ్ళు తెరిచి చూసిన జానకి దబ్బున లేచి నిల్చుంది.

'పడుకో అత్తయ్యా, మళ్లీ పొద్దున్నే లేవాలి' అంటూ అవతలికెళ్లి డోర్ కర్టెన్ పూర్తిగా వేసేసి శర్మగారితో కలిసి వారు దిగిన రూములోకి వెళ్లిపోయాడు రఘు.

పొద్దున్న సుధ కాపరేషన్ జరిగే ముందు తృప్తికోసరం రఘు కూడా వోసారి ఆ లలితాంబలని మనసారా ధ్యానించుకుని ఆ తరవాతే ఆపరేషన్ టైములో వేసుకోవలసిన కవచాల్ని ముక్కుకీ చేతులకీ ఒంటికీ (పరిశుభ్రత కోసం) వేసుకుని బల్లవద్ద కొచ్చాడు. ఎంతో అనుభవం వున్న ఆ డాక్టర్లు మొదట రఘుని ఈ ఆపరేషన్లో కల్పించుకోనిచ్చేందుకు ఆక్షేపించినా అంతకి ముందు ఆ విషయాల్లో అతను వారికిచ్చిన అమూల్య సలహాల్నుద్దేశించి మళ్లీ అందుకు సమ్మతించారు. ఏదో ఒక గొప్ప ఆవేశం వచ్చినట్టుగానే రఘు తనకన్నా గొప్ప డాక్టర్లక్కడున్నారన్నదే మరిచి త్వరపడడం మాటలావుంచి ఆ తరవాత తన ప్రవర్తనని తల్చుకుంటే రఘుకు కూడా ఆశ్చర్యమేసింది.

అందులోనూ ముడుచుకుపోయున్న కాల్ని సరిగా చాపి సరిచెయ్యడంలో కాలుకి సరిపడే చర్మం తక్కువైనందున సుధ రెండో కాలి చర్మాన్నే తీసి అందుకుపయోగించాలని డాక్టర్లు ముందుగానే ఏర్పాటు చేసి వుంచారు.

అయితే అందువల్ల సుధ మరి కొంచెం ఎక్కువ బాధపడవలసొస్తుందనుకున్న రఘు ఇంచుమించు అదే ఛాయలో వున్న తన కాలి చర్మాన్నే అందుకు ఉపయోగించవలసిందిగా పట్టుబట్టినందున అతని కాలుకి కొంతబాధ ఏర్పడే కూడ దాన్ని లక్ష్యం చెయ్యలేదు రఘు.

మొత్తానికి వారందరి ప్రార్థనల్లా ఫలించాయన్నట్టు జయప్రదంగా సుధకి శస్త్ర చికిత్స ముగిసి డాక్టర్లంతా చేతులు కడుక్కోవడం అవగానే, ఒక్కొక్కరూ అతని సూక్ష్మబుద్ధినీ, పని చతురతనీ, అతి సున్నితంగా అతడు కుట్లు వేసే గొప్ప చురుకుతనాన్నీ వర్ణిస్తూ అతని వీప్మీద ఆనందంతో తట్టారు.

'అదేమిటి బాబూ?' రఘు తనవాళ్లకి ధైర్యం చెప్పేందుకు ఇవతలకి రావడంతోనే ముందుగా అతని కాలికట్టును చూసిన జానకి గాభరాపడిపోతూ అడిగింది.

'ఉష్ గొడవ చెయ్యకత్తయ్యా, సుధ కాలికోసరం—'

'అయితే, నా కాలిచర్మం ఇచ్చేదాన్నిగా బాబూ' రంగు కూడా సరిపోయుండేది.

'ఫరవాలేదత్తయ్యా—'

'అందుక్కాదు బాబూ నువ్వు ఆరోగ్యంగావుంటే ఇటువంటివార్నెందర్నో ఉద్ధరించగలవు, నాదేంవుందీ, ఏదో ఆ గాయం తగ్గేవరకూ వోవార కూర్చుంటే తీరిపోతుంది:

'నా కిప్పడొచ్చిన ఇబ్బందీ ఏవీలేదు గాని అమ్మా వాళ్లతోటీ, ముఖ్యంగా సుధతోటీ ఈ సంగతి చెప్పకు' అన్నాడు పైకెత్తిపెట్టి క్లిప్పు చేసుంచిన పేంటుకాల్ని కిందికి తీసుకుంటూ రఘు.

'రఘు కొంచెంగా కుంటుతూన్నట్టు నడవడం చూసిన పార్వతమ్మగారు 'కలుకు పట్టినట్టుంది' అని చెప్పి నిలబడ్డాన్ని నమ్మేసి ఊరుక్కున్నారు.

నిజం తెల్సుకున్న శర్మగారూ, రామం, నళినీ మొదలైనవారంతా అతని ఔదార్యానికి అభినందించారు.

'మొత్తానికి పట్టుదలతో మీ లక్ష్యాన్ని సాధించి తీరారండీ' అంది నవ్వుతూ రఘుతో నళిని.

'అప్పడే ఎక్కడండీ నాలుగింటి కొక పాలు అయిందంతే' అయినా ఇది దైవ నిర్ణయంమీద మాత్రమే ఆధారపడున్న సమస్య మిగతావన్నీ మన ప్రయత్నంమీద సాధించవలసినవే. అంతే తేడా.

'మరేం ఫరవాలేదు ఇంత లొంగుబాటు లేని సమస్యనే సాధించినప్పుడు ఇక మీ కవన్నీ వో లెఖ్ఖా ఏం లెద్దురూ. అయినా తాడూలేదు. బొంగరమూ లేదు. ఏ ఆధారం చూశా ఈయన ఈ ప్రయత్నం ప్రారంభిస్తా' అని నేనూ మురళీ ఎప్పుడూ అనుకుంటూనే వుండేవాళ్లం. అటువంటి సంగతికే ఆ ఆచూకీలన్నీ పైకితీసి మొత్తానికి సాధించి తీరారూ అంటే మీ ప్రతిభ చరిత్రలో సువర్ణాక్షరాల్తో చిత్రించొచ్చునేమో కూడా' అంటూ ఆనందాన్ని పట్టలేక ఒకే పొగడేసిన నళిని 'అన్నట్టు ఆపరేషన్ తృప్తికరంగా జరగడంతోనే తమకి ట్రంక్కాల్ చెయ్యవలసిందిగా వేణూ, మురళీ, ఇద్దరూ మరీ మరీ చెప్పారు. ముందువెళ్లి బుక్చెయ్యాలి' అంటూ ఫోనున్న రూముకి పరుగెత్తింది నళిని.

వారునమ్మిన లలితాంబ కృపవల్ల, చాలా త్వరగానే కోలుకుంటూంది సుధ. ప్రమాదం అనుకునే గడువు దాటేవరకూ వున్నాక శర్మగారూ, పార్వతమ్మగారూ, నళినీ రైల్లో ఊరికెళ్లిపోతే, జానకీ, రామంమాత్రం సుధ వద్ద ఆగారు.

'పాపం నీ కోసరం అక్కడ ఎందరెందరు రోగులు కనిపెట్టుకు మన్నారో ఏమో, నువ్వింక వెళ్ళుబావా' అంది వోరోజు సుధ తనే రఘుతో.

'ఇహనేం,' అంటూ నవ్వాడు రఘు.

'అందుక్కాదు బావా, నావంటివార్ని ఎందర్నో కాపాడి పుణ్యం కట్టుకోవలసున్న నువ్వు ఇలా నా కోసరం ఆగిపోవడం దేనికని అంటున్నా అంతే. నాకు బాగా తగ్గిపోయిందిగా' అంది సిగ్గుతో సుధ.

'అలాగే సుధా నేనూ అదే అనుకుంటున్నా' అన్నాడు తనూ నవ్వుతూ రఘు.

సుధ చెప్పినమాట నిజమే ననుకున్న రఘు ఆ వెంటనే ప్రయాణమై బొంబాయికి వెళ్ళిపోతే, దాదాపు రెండుమాసాల వరకూ వుండి సుధ కాలు పూర్తిగా గుణం ఇచ్చాక రఘు సలహాప్రకారం వారి సొంత కార్లో జాగ్రత్తగా సుధని తీసుకుని రామం జానకీ బయల్దేరి విశాఖ క్షేమంగా చేరుకున్నారు.

మరో రెండుమాసాలకల్లా, సుధకాలు బాగై అందరిలాగే నడవ నారంభించింది. సుధ కాలుకట్టు తీసే సమయానికి ఎలా

గైనా రావాలనుకున్న రఘుకి కొన్ని ముఖ్యమైన పనులున్నకారణంగా, రాలేకపోయాడు సరికదా, ఆ వేసవిలో సుధని మెడిసెన్‌లో చేర్పించేందుకన్నా వెళ్లగల్నో లేదో అనుకుని ఆ పూచీకూడా నళినీ, మురళీలమీదనే తప్పనిసరిగా పెట్టాల్సొచ్చింది రఘుకి.

రఘు మళ్లీ బొంబాయి చేరేసరికీ అతని కోసరం ఎన్నో కేసులు కనిపెట్టుకు నుండడం వల్ల ఒక వెలపాటు బొత్తిగా తీరుబడే కాలేదు రఘుకి. ఆ తరవాతే మురళికి సుధని కాలేజీలో చేర్పించడంగురించి రాశాడు వరసగా నెలల తరబడి ఎక్కువ హైరాణ పడ్డందువల్ల చాలా బడలిక పడిపోయిన రఘుని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోనలసిందిగా మిగతా డాక్టర్లంతా బలవంత పెట్టినందువల్ల మధ్యాహ్నం భోజనానికి ఇంకొచ్చినతరవాత ఇక మళ్లీ హాస్పటల్‌కి వెళ్లకుండా కొంచెం రెస్టులో వుంటున్నాడు రఘు.

అలవాటుప్రకారం సాయంత్రం అవగానే తోట ముందరివేపున నున్న 'లాన్' లో కుర్చీలువేసి సిద్ధంగా వుంచాడు తోటమాలి. ఏదో పుస్తకం చేతో పట్టుకుని వెళ్లి వో కార్చీలో కూర్చుని చదువుకుంటున్నాడు రఘు.

చిన్న టీపాయి, ఒకటి తెచ్చి రఘు పక్కనవేసి, టీ కప్పుతోవున్న 'ట్రే,' తీసు కొచ్చి దానిమీద పెట్టాడు గోవింద్.

'హు' ఇదే ఇంటి దగ్గరయితే ఇలాంటి చల్లగావున్న సమయాల్లో ఖారంగా కరకర్లాడే ఏ చిరుతిండన్నా పట్టుకొచ్చిచ్చుండేది సుధ. అనుకుంటూ టీ కప్పు నందుకున్నాడు రఘు. ఇందాకనగా ఇంటికొచ్చేసిన రాధ ఇంకా ఇవతలికి రాలేదేవీ, అని మనసులో అనిపించినా ఆమాట గోవింద్‌ని మాత్రం అడగలేదు రఘు.

'ఇవాళ చాలా చలిగాలిగా వుందికదూ' అంటూ రెండు గాజుప్లేట్లలో వేయించిన జీడిపప్పు పట్టుకొచ్చి బల్లమీద పెట్టింది రాధ.

'ఆఁ' ఇపుడే నేనూ వీటిని గురించి అనుకుంటున్నా' అంటూ వోప్లేటు తను తీసుకున్నాడు రఘు.

'మీరంతమాటనేస్తే అది వాస్తవికానికి దూరం అవుతుందేమో' అంది తనూ వో ప్లేటు తీసుకుంటూ రాధ.

'అదేవిటి ?' పలుకుల్ని కొరుకుతూ అన్నాడు రఘు.

'ఎందుకా, మనసులోనిమాట ఒక ఆత్మ బంధువులకితప్ప మిగతావారికి తెలియదనే సూత్రాన్ని వాస్తవంగా నమ్మేవార్లో మీరు ఒకరు గనకా'

'మీరు పొరబడుతున్నారు. విజం చెప్పాలంటే అసలు 'వాస్తవం' అన్న పదానికి అర్థంకూడా మీకు సరిగ్గా తెల్సినట్టులేదు' అన్నాడు నవ్వుతూ రఘు.

'మైగాడ్' మరీ అంత కొట్టి పారెయ్యకండీ,' మరీ రఘువేపు సవిలాసంగా చూస్తూ అంది రాధ.

'అయితే చెప్పండిమరి చూద్దాం,' సహజంగా అడిగాడు రఘు.

'ఎంత మీ అంతగా తెలుగులో ప్రవేశం లేకపోయినా ఆపాటి సాధారణ జ్ఞానంకూడా లేదనుకున్నారా?' వాస్తవికత అంటే. యదార్థం అన్నమాట...అంతేగా.

'అమ్మంటే తల్లి' అని అర్థం చెప్పినట్టే వుంది మీరన్నది.

'అయ్యో? అంటే అర్థం చెప్పబోయి ప్రతినామం చెప్పినట్టున్నాను నేను' సిగ్గుగా నవ్వింది రాధ.

'వాస్తవం అంటే యదార్థం అన్నారు. అంటే ఆ యెదార్థమైన వాస్తవం ఏదీ?' అని నేనడుగుతున్నా అన్నాడు తన మాట మెలికెని రాధ అర్థం చేసుకోలేనందుకు నవ్వుకుంటూ.

'మొత్తానికి గట్టి చిక్కు ప్రశ్నే వేశారే?' ఆలోచన్లో పడింది రాధ.



'అందుకే దాని అర్థం మీకు తెలుసా' అని అడుగుత. నే చెప్తా వినండి. ఎవరి తత్వానికి తగ్గ పని వాళ్లకి వాస్తవికంగానూ, అలా కానిది దూరంగానూ తోస్తూవుంటుంది. ఉపమానానికి నామట్టుకు నాకు ముభావత వాస్తవమైనదిగానూ నిర్మొహమాటం వాస్తవానికి దూరంగానూ అనిపి—'

'నూటికి నూరుపాళ్లూ నిజమైన మాట చెప్పారు.' గబగబా నవ్వింది రాధ.

'అలాగే ఆ మొహమాటం కారణంగా ధారాళంగా అందరితోనూ మనసిప్పి మాట్లాళ్లేక పోవడం మీమట్టు - మీకు వాస్తవికానికి దూరమనే అనుపించవచ్చు ఏమంటారు?'

'ఆఁ ఇదీ నూటికి నూరుపాళ్లూ నిజమే. అసలు మీరింత బాగా మాట్లాడగలరని కూడా ఇప్పుడే నాకు తెలిసొస్త' అంది.

'అది మీ తప్పుకాదు లెండి. మీరన్నట్టు నాకొచ్చిన ఆలోచన్నసీ బయటికి వాగేసెయ్యటం నాకెప్పుడూ అలవాట్లేదు. ఎందువల్లనంటే, ఇందాక చెప్పినట్టూ మనస్తత్వాన్నిబట్టి భావాలూ తోస్తూ వుంటాయి గనక. కొంతవరకూ తెలిసినప్పుడే తప్ప ఎదటవారి భావం నా కవగాహనం కావడానికి న్యాయంలేదు గనుక; అలా తెల్సుకోగల్గేవరకూ పరిచయపడడం నా కిష్టంలేదు. అందువల్లే నేనీ ముభావాన్ని ఆచరించడం' అంటూ వో పిల్ల ప్రసంగాన్నిచ్చేశాడు రఘు, కొంతవరకన్నా తన తత్వం రాధకి తెలిపెయ్యడం అన్ని విధాలా మంచిదనుకుంటూ.

'వో. అయితే, మీ మనసులో ఆ మీ వంటివారికే తెల్పాల్సి వున్న భావాలింకా ఎన్నెన్నో వున్నాయన్నమాట' అంది అదోలా చూస్తూ రాధ.

'ఒక్క నాకంటూ ఏవిటి ఎవరి అభిరుచులకి తగ్గ భావాలు వారివారి మనసుల్లో అందరికీ వుంటాయి కాదంటే కొందరికి పరిస్థితుల్ననుసరించి, బహు కొద్దయితే మరికొందరికి ఎక్కువా వుంటాయి. అంతే'

'హుఁ పూర్వకాలంలో ఆడవారి మనస్సు సుముద్రపులోతూ ఎవ్వరూ తెల్సుకోలేరని అనేవారుట. అయితే, ఇప్పుడాసామెత మొగవారికే వర్తిస్తుందేమో' అంది విలాసంగా నవ్వుతూ రాధ.


(ఇంకా ఉంది)

వడ్డించనే మనవాళ్ళ కథలు

4

ఆషాఢభూతి అన్న కథ

కె.వి.యస్. శర్మ



ఈ కథపేరు తెలుగు సినిమాలో కిటికీ సీనులోలాగా అపార్థాలకి దారితీసేలా వుంది. ఇది ఆషాఢభూతి అనబడు కథ కాదు. ఇది షష్ఠీ తత్పురుష. అంటే ఆషాఢ భూతియొక్క అన్నయ్యకథ. ఆషాఢ భూతి కన్నయ్యలున్నారా అని అడక్కండి. ఉండే ఉంటారు. తాటెక్కువాని తలదన్నువాడు ఎప్పుడూ ప్రపంచంలో ఉండనే ఉంటాడు. ఆషాఢభూతికి సాహిత్యంలో ఒక విశిష్టస్థానం ఉంది. నమ్మించందే మోసం చెయ్యలేవు అన్న సూత్రాన్ని ప్రచారంలోకి తెచ్చిన ఘనుడు. దీన్ని ఇంగ్లీషులో కాన్ఫిడెన్సు ట్రెక్కు అనచ్చునేమో గాని నా మటుక్కి నాకు రెండింటిలోను తేడా కన్పిస్తుంది. ఇంగ్లీషుది నమ్మబల్కటం, తెలుగుది నమ్మనడుచుట అంటే నమ్మినట్లు నడుచుకొనుట. అంటే కాన్ఫిడెన్సు ట్రెక్కు ట్రెక్కుమాత్రమే. ఆషాఢ భూతిత్వం ఒక క్రమశిక్షణ. అయితే ఆషాఢ భూతికూడా తను మోసంచేసాక మోసం చేసినట్లు అవతలివాళ్లకి తెలిపిపోనిస్తాడు. వాళ్ల అన్నయ్య తను మోసం చేసినట్టు మోసపోయినవాళ్లకి కూడా తెలియనీయడు. ధర్మరాజులాగా కనిపిస్తాడు. ఘోరవ్‌ఘోష్ కథవింటే ఆషాఢ భూతి అన్న ఎలా ఉంటాడో తెలుస్తుంది.

'బెంగాల్, బెంగాలీలకు, బెంగాలీలు భారతదేశానికి చెందినవాళ్లని' ఘోరవ్ ఘోష్ నమ్ముతాడు. అందరితోను చెప్తాడు. అది అందరికి ధర్మబద్ధంగా కన్పిస్తుంది. అయితే దానిఅర్ధం అందరూ అనుకునే దానికీ, ఘోష్ అనుకునేదానికి తేడావుంది. ఘోష్‌బాబు దగ్గరవాళ్లకి దాంట్లోని గీతా రహస్యం ఇల్లా బోధిస్తాడు. 'బెంగాల్ బెంగాలీలది అంటే, బెంగాల్ ఫర్ బెంగాలీస్ అన్నమాట. అంటే బెంగాల్‌లో బెంగాలీలు మాత్రమే ఉండాలని అర్ధం. బెంగాలీలు భారతదేశానికి చెందినవాళ్లు అంటే బెంగాలీస్ ఆర్ ఇండియన్స్ అని అర్ధం. అంటే ఏమిటన్నమాట బెంగాలీలు భారతీయులు కనుక భారతదేశంలో ఎక్కడైనా వుండొచ్చు అని అర్థం. పైగా బెంగాల్లో మేధావులధికం. అంతమంది మేధావులు బెంగాల్లో అనవసరం. మిగిలినదేశం గొడ్డుపోయింది, అందుకని మనదేశంలో నలుమూలలకి బెంగాలీలు వెళ్లాలి. ఇది నేను మామూలుగా అనే మాటల్లో అర్థం' అయితే చుట్టూఉన్న అమాయికులకి బెంగాలీలు భారతదేశానికి చెందినవాళ్లు అనడంలో ఘోష్‌బాబు తాలూకు దేశభక్తి కనిపిస్తుంది.

ఘోష్‌బాబు వింధ్యపర్వతాలకి దక్షిణ భాగాన్న ఉన్న విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్. ఆయన సబ్జెక్టు సైకాలజీ. ఆయనున్న డిపార్టుమెంటు హ్యూమానిటీస్. ఆయనా యూనివర్సిటీలో జేరిన కొద్ది రోజులకి పూర్వం ఆయన కలకత్తాలో ఉండగా ఆయన దగ్గర పన్చేసిన గోషాల్ ప్యూన్ కింద చక్రవర్తి టైపిస్టు కింద గుహ లెక్చరల్ కింద ఈ యూనివర్సిటీకి తరలి రావటం కేవలం కాకతాళీయంగా జరిగింది.

ఘోష్‌బాబుకి మామూలుగా తలనొప్పి రాదు. అటువంటిది ఆ డిపార్టుమెంటులో నరసింహారావు జేరాక ఆయనకి తలనొప్పి తరుచుగా వస్తోంది. నరసింహారావు సినలైన పొగరుబోతు తెలుగుబిడ్డ. అతనికి తైరు కొట్టడంలాంటి శతబిషలు పనికిరావు. 'యూ హావ్‌మచ్' అంటే 'యూ హావ్ మచ్' అని ఎవరితోనైనా షడన్‌గా పోట్లా టేసుకోగల్డు. ఒక్క వాక్యంలో చెప్పాలంటే ఇలస్ట్రేటెడ్ వీక్లీలో వరాహగిరి

వెంకటగిరిగారి గురించి వ్రాస్తూ తెలుగు వాడి గురించి వ్రాసిన వాక్యం ఉదహరించ వచ్చు. అదేమిటంటే 'తెలుగువాడికి వాదనంటే ఎంత ఇష్టం అంటే ఇతర్లకి వాదనలో పాయింటు వదులుకోడంకంటె రాష్ట్రంలో భాగం వదులుకుంటాడు' అని. నరసింహారావు, డిపార్టుమెంటులో రిసెర్చి చేయడం అయినా మానుకుంటాడు కాని ఘోష్‌బాబుతో వాదించే అవకాశం వదులుకోడు. పైగా తనది కామర్సని అందులో ఘోష్‌బాబుకి వో అంటే డవ్ రాదని అందరితో చెప్తాడు. ఒకసారి ఘోష్‌బాబు, నరసింహారావుకి అతగాడు వ్రాసిన రిసెర్చి పేపరుమీద తన పేరు కూడా పెట్టాలని సూచించాడు. 'నా పేపరుకు పెట్టిన టైటిల్ కూడా నీ కర్థంకాదు కదా నీ పేరెట్లా పెట్టను' అని అడిగాడు నరసింహారావు. 'మిగిలిన ప్రొఫెసర్ల కర్థం అవుతోందనే మిగిలిన డిపార్టుమెంట్లలో వాళ్ల స్టూడెంట్లు పేర్లు పెడుతున్నారా అల్లాగే ఇదీను' అని ఘోష్ ధర్మంగా మాట్లాడాడు. నరసింహారావు వినలేదు. పైగా ఘోష్ ఇల్లా అన్నాడని అందరిలో చెప్పాడు. అదెవరూ నమ్మలేదు సరికదా, అందరు 'నరసింహారావు ఒక పొగరుబోతు ఇవాళ ఘోష్‌లాంటి ధర్మరాజునే అన్నవాడు రేపు మన్నెన్ని మాట లంటాడో కదా!' అనుకున్నారు. అందరికి నరసింహారావులో నచ్చని విషయం అతడందరిని మూడోపురుషతో 'వాడు వీడు' అంటాడు. మరి ఇల్లాంటివాడు డిపార్టుమెంటులో ఉంటే ఘోష్ తలకాయకి నొప్పిరాక, కిరీటం వస్తుందా!


ఇల్లావుండగా ధ్రౌరవ్‌ఘోష్ అన్న కూతురుకి రొమణ్‌రోయ్‌తో పెళ్లయింది. రొమణ్ పెళ్లయ్యాక ఘోష్ బాబుదగ్గర పి. హెచ్. డి. చెయ్యడానికి జేరాడు. రొమణ్‌కి వాళ్ల పినమావ అయిన ధ్రౌరవ్‌కి సిగిరెట్లు కాల్చే అలవాటుంది కనుక వాళ్లిద్దరూ రిసెర్చి పేపరు వ్రాద్దామని రాసుకుంటే యాష్‌ట్రేలనిండా బూడిద రాలింది. అందుకని నరసింహారావుతో జాయింట్ రిసెర్చి చేస్తామన్నారు. నరసింహారావు పట్టించుకోలేదు. 'నువ్వు అందరిలోను ఒకడివి అనుకోవాలి అంతేగాని విడిగా వుండరాదు.' అని ఘోష్‌బాబు కేకలు వేసాడు. ఈమాటా ధర్మంగానే వుందన్నారు డిపార్టుమెంటులో అందరు. అందరిలోను నేను ఒకడిగా వుండటం అంటే నాపేపర్ల మీద మీపేర్లు పెట్టడమే కనుక విడిగానే వుంటా'నన్నాడు నరసింహారావు. అని రెండు పేపర్లు తన ఒక్కడి పేరూపెట్టి ఫారిన్ జర్నల్స్‌లో అచ్చేసాడు. పైగా టైపుచేసిన రామస్వామిని, పోస్టుచేసిన దొరస్వామిని 'నాకు ఇంతో అంతో సహాయం చేసింది మీరే' అంటూ ఘోష్ వింటుండగా మెచ్చుకున్నాడు. దాంతో ఘోష్‌కు చలిజ్వరం వచ్చినంత పనైంది.

ఇల్లా కొరకరాని కొయ్యలాగా తయారైన నరసింహారావుతో ఘోష్‌బాబు బాధపడుతున్న రోజుల్లో ఆ డిపార్టుమెంటులో మధురవాసి రామనాధన్ పి. హెచ్. డి. కి జేరాడు. అతను వచ్చిన అర్నెల్లలో తన పేరుకి, ధ్రౌరవ్‌ఘోష్ పేరు, రొమణ రాయి పేర్లు జోడించి రెండు పేపర్లు ఇండియన్ జర్నల్సులో అచ్చేసాడు. అందుకని నరసింహారావు, రామనాధన్ కనిపించగానే 'ఈమధ్య బజార్లో వెన్నంతా నువ్వే కొంటున్నావుట' అనో 'ఈమధ్య నువ్వొచ్చాక ఘోషుబాబు బట్టతల నిగనిగలాడుతోంద'నో అనేవాడు. దానికి తెలివైన రామనాధన్ 'నేను కూడా నీఅంత తెలివైన వాడినైతే బటర్ రాయాల్సిన అవసరం వుండకపోను. మెరిట్ లేనప్పుడు బటరేగతి. అయినా ప్రొఫెసర్ అంటే ఎవరు? డిపార్టుమెంటుకి వాచ్‌డాగ్. కుక్కకి బిస్కెట్లు వేస్తే విశ్వాసంతో తోకాడించి మనల్ని లోపలికి పోనిస్తుంది. ప్రొఫెసర్‌కి పేపర్లు పడేయడం అల్లాంటిదే.' అని ఇటు నరసింహారావుతో జోకులేసి అటు ఘోష్ బాబుతో నరసింహారావుకి ఆయనంటే గౌరవం లేదని చెప్పేవాడు తెలుగు వాడికి పొగడ్డం ఎంత ఇష్టంలేదో పొగిడించుకోడం అంతిష్టం. అందుకని నరసింహారావు, రామనాధన్ పొగడ్తలకి పొంగిపోయేవాడు.

ఉన్నట్టుండి డిపార్టుమెంటులో మూడో ప్రణాళికలో రెండు వుద్యోగాలు సాంక్షనయ్యాయి. ఒకటి. లెక్చెరర్ ఉద్యోగం. రెండోది ఎసోసియేటు లెక్చెరర్ వుద్యోగం. లెక్చెరరుద్యోగం ఘోష్ న్యాయంగా రొమణ్‌కివ్వాలి. ఎసోసియేటు లెక్చెరర్ అంత న్యాయంగాను రామనాధన్ కివ్వాలి! కాని ఈ విషయం నరసింహారావు పోల్చుకున్నాడంటే, ఊరంతా చాటించి తన వ్రేళ్ల త్నాల కద్దు తగుల్తాడు. అందుకని నరసింహారావు ఏం జరుగుతోందో పసిగట్టకుండా ఏం చెయ్యాలో అని ఆలోచిస్తూ తలనొప్పి తెచ్చుకుని తలకట్టు కట్టుకుని పడుక్కున్నాడు. పడుక్కుని కళ్లు మూసుకున్నాడు. కళ్లుమూసుకున్నా నిద్ర పట్టలేదు. అందుకని కళ్లు తెరుచుకుని పడుక్కున్నాడు. అప్పుడు ఆయనకి ఆడుకుంటున్న ఒరుణ్, నొమితలు కనిపించారు. వాళ్లు ఆయన పిల్లలు. నొమిత రసగుల్లాలు తింటోంది. ఒరుణ్ ఉన్నట్టుండి, నొమితాని ఆటలో 'నీగొలుసు తిననా' అని అడిగాడు. నొమితా 'తిను' అంది. అప్పుడు ఒరుణ్ ఆ గొలుసు తీసుకుని తిన్నట్టు నటించి వెనక్కిచ్చేసాడు. ఆపైన 'నీ బొమ్మతిననా' అని అడిగి తీసుకుని తిన్నట్టు నటించి వెనక్కిచ్చాడు. మూడోసారి 'నీ రొసగుల్లాలు తిననా' అని అడిగాడు. బహుశహ ఇందాకటి లాగానే ఉత్తిఉత్తినే తిని ఇచ్చేస్తాడుకదా ని నొమిత ఇచ్చింది. ఈపాలి ఒరుణ్ నిజంగా తినేసాడు. నొమితా ఏడవటం మొదలుపెట్టి ఘోష్‌తో చెప్పింది. ఒరుణ్ చెల్లెలు తినమంటేనే తిన్నానంటాడు. అన్నయ్య ఉత్తుత్తినే తింటాడనుకున్నానంటుంది నొమిత. ఘోష్ పెళ్లాన్ని పిలిచి నొమితకి మళ్లీ రసగుల్లాలు ఇప్పించాడు. దాంతో పిల్లలు స్నేమితపడ్డారు. ఘోష్ ఒరుణ్ చేసిన కాన్ఫిడెన్సు ట్రిక్కు ధర్మమా అధర్మమా అని ఆలోచించలేదు. అది ధర్మంగా కనిపిస్తోందా లేదా అని ఆలోచించి కనిపిస్తోందని నిర్ణయించుకునివేలెడి వెధవ అంతా బాగా మోసం చెయ్యగా లేంది నేను అంతకంటె బాగా చెయ్యలేనా అనుకుని లేచాడు పక్కమీదనుంచి. లేచేసరికి తలనొప్పి పోయింది.

తలనొప్పి పోగానే లేచి వైస్ ఛాన్సలర్ దగ్గరకి వెళ్లాడు. వెళ్లి కొలకత్తానుంచి ఛాటర్జీని ఎక్స్టర్నల్ ఎక్స్‌పర్టుగా ఇంటర్వ్యూ రోజున తెప్పిస్తే బావుంటదని చెప్పాడు. తరువాత తన డిపార్టుమెంటుకు వెళ్లి ప్రత్యేకించి నరసింహారావును పిలిచి, 'నువ్వు డిపార్టుమెంటులో ఉన్న అందరిలోకి సీనియర్ రిసెర్చి స్కాలర్‌వి, తెలివైన వాడివి కనుక లెక్చెరర్ జాబ్‌కు అప్లై





వడ్డించే వమనవాళ్ల కథలు

చెయ్యి. అది నీకు ఖాయం' అని చెప్పాడు. పొగరుబోతు నరసింహారావు పొంగిపోయాడు. ఆపైన ఘోష్ మరీ అంత చెడ్డవాడు కాదు, నిజమైన మెరిట్‌ని పోల్చుకోగల్డు అనుకున్నాడు. అందుకనే ఘోష్ రామణ్‌ని రామనాథన్‌ని కూడా చెరో రాయి విసరమన్నాడని తెలిసినప్పుడు, 'అందులో తప్పేముంది, విజయలక్ష్మి ఎవర్ని వరించినా వరించచ్చు. 'అందరికి సమానమైన అవకాశ మున్నప్పుడు ఒకవేళ లేనప్పుడుకూడా అందరు అప్లై చేసి ఛాన్సు తీసుకోడం ధర్మం. అప్లై చెయ్యమని చెప్పడం ఘోష్ ధర్మం' అని నరపింహారావు అన్నాడు. ఈ విషయం తెలిసి ఘోష్ నవ్వుకున్నాడు.

ఛాటర్జీ సెలక్షన్ బోర్డులో వుండటానికి ఒప్పుకున్నాక ఘోష్‌బాబు మళ్లీ వైస్ ఛాన్సలర్ దగ్గరకివెళ్ళి 'మా అన్నగారి అల్లుడు రోమణ్ కూడా ఉద్యోగానికి అప్లై చేసాడు. అందుకని నేను సెలక్షన్‌బోర్డులో ఉండటం ధర్మం కాదు. అందుకు మా డిపార్టుమెంటులో రీడర్‌గావున్న డా. కామేశ్వర శాస్త్రిగారు నా బదులు ఇంటర్‌వ్యూనాడు కమిటీలో వుంటారు. మీరు ఆ విధంగా కామేశ్వర శాస్త్రిగారికి కాయితం పంపవలసింది.' అంటూ వినయంగా కోరాడు. వైస్ ఛాన్సలర్ ధోరవ్ ఘోష్ ధర్మబుద్ధికి సంతోషించాడు. అయితే పూర్ వైస్ ఛాన్సలర్‌కి తెలియని విషయం ఏమిటంటే ఇంటర్‌వ్యూ బోర్డులో ఛాటర్జీ ఉన్నా ఘోష్ ఉన్నా ఒకటేనన్న విషయం ఆ విధంగా ఆషాడుభూతి కన్నయ్య అయిన ధోరవ్‌ఘోష్ వైస్‌ఛాన్సలర్ పోల్చుకోలేని విధంగా ఆయన్ని మోసం చేసాడు.

వైస్ ఛాన్సలర్ నుంచి డా. శాస్త్రికి కాయితం రావటానికి వారంరోజులు పట్టింది. ఈ వారంరోజులు రోజు ఘోష్‌బాబు నరసింహారావుని పిల్చి 'నీ వర్కేమిటి, నీ పేపర్లేవి' అని ప్రశ్నలు వేసేవాడు. మామూలుగా అయితే నరసింహారావు 'నీకెందు' కనునుకాని నీ గురించి నేను ఇంటర్‌వ్యూనాడు వైస్ ఛాన్సలర్ గారితో చెప్పడానికి నీ వర్కుగురించి నాకు తెలియాలి కదా' అని ఘోష్ అంటే నరసింహారావు నమ్మాడు. అయితే ఈ సమాచారం అంతా సేకరించిన ఘోష్, తన అన్నగారు కొంకత్తా వెళ్తుంటే, వో డ్రై జిన్ బాటిల్ ఛాటర్జీకి పంపి, రోమణ్‌ని వో కంట కనిపెట్టుండమని, నరసింహారావు స్ట్రాంగ్ పాయింట్లు ఫలానా ఫలానా కనుక వాటి జోలికి పోవద్దని కబురుపెట్టాడు.

ఇంటర్‌వ్యూలు వో వారంరోజు లున్నాయనగా డా. శాస్త్రి ఘోష్ దగ్గరకొచ్చి 'నేను సెలక్షన్‌బోర్డులో ఉండటం ఏమిటి మీరుండాలిగాని' అని ఇద్దైపోయాడు. ఆయనకి తన సబ్జెక్టు తన రిసెర్చేకావి ప్రపంచం పోకడ తెలియదు. ఆయనతో ఘోష్ 'చూడండి రోమణ్‌రాయి నిజంగా తెలివైనవాడు. అతను నా కల్లుడయిన పాపానికి అతని కుద్యోగం రాకపోవడం నా కిష్టంలేదు. నేను సెలక్షన్ బోర్డులో వుంటే ఇస్తే 'నావాడు కనుక ఇచ్చా' నంటూరు, రోయి డిసర్వింగ్ కాకపోతే ఏబాధా లేదు. కాని అతను డిసర్వింగ్. అల్లాంటప్పుడు చూడ్డానికి బావుండదని నేనతనికి వుద్యోగం ఇవ్వకపోతే అతనికి అన్యాయం చేసినవాడి నవుతాను. అదే మీరున్నారనుకోండి మీరు రోయి డిసర్వింగైతే ఇస్తారు. లేకపోతే మానేస్తారు' అంటూ ధర్మపన్నాలు చెప్పాడు. ఇందుతో రెండు పనులు చేసాడు. ఒకటి రామణ్ రాయి డిసర్వింగ్ సుమా అని డా. శాస్త్రి మనస్సులో వోమూల ముద్రవేయటం; రెండోది 'నువ్వు నరసింహారావుకి వుద్యోగం ఇస్తే తెలుగువాడు తెలుగువాడికి వుద్యోగం ఇచ్చుకున్నాడని అందరు అనుకుంటారు జాగ్రత్త' అని డా. శాస్త్రి పిరికి విత్తనం వేసాడు. ఈ బీజం వేసినప్పుడు పోల్చుకోడం కష్టం. అది పెద్దదయ్యాక అంటే చెట్టయ్యాక విత్తనం ఎల్లావడిందో పోల్చుకోడం కష్టం! ఘోష్ సైకాలజీలో డిగ్రీ వున్నవాడని గుర్తు చేయడం అనవసరం అనుకుంటాను. డా. శాస్త్రి డిగ్రీ ఎకనామిక్స్‌లో. డా. శాస్త్రి ఘోష్ ధర్మబుద్ధికి జోహార్లు అర్పించాడు.

నరసింహారావుకి ఘోష్‌బాబు ఇంటర్‌వ్యూనాడు కుర్చీలో ఉండడని తెలియగానే ఆయన్దగ్గరకు పరిగెత్తాడు. ఘోష్‌బాబు 'రోమణ్ కూడా అప్లై చేసాడా నేను కమిటీలో ఉండి అతనికి వుద్యోగం ఇవ్వకపోతే మా అన్నయ్యకి ఆయన కూతురికి, రోమ

కకి కోపాలు వస్తాయి అంటే కుటుంబ లహాయి వస్తాయి అందుకని రెండోసారి ఆలోచించి సెలక్షన్ బోర్డులోంచి తప్పు కున్నాను. నా బదులు డా. శాస్త్రి వుండ మన్నాను. ఆయన తెలుగాయనేకదా! నువ్వెళ్ళి మాట్లాడు' అన్నాడు. అందులో 'మీ తెలు గాయనే కదా' అన్న బ్లాక్‌మెయిలుంది. నర సింహారావుకి తైరుకొట్టడం నా కుద్యోగం వచ్చేలా చూడండని ముష్టెత్తటం లాంటివి నామోషి. ఘోష్ విషయంలో ఆయనం తట ఆయన పిల్చి అడిగాడు. డా. శాస్త్రి తన్ని పిలవకపోతే!? అందుకని 'మీరే డా. శాస్త్రితో చెప్పండి' అన్నాడు. దానికిఘోష్ 'నేను ఆయన్తో నీ విషయం ఎప్పుడో చెప్పాను' అన్నాడు.

నరసింహారావు డా. శాస్త్రి దగ్గరకి వెళ్ల టానికి సంశయించాడు. వెళ్తే తెలుగువాడు తెలుగువాడు లాలూచి పడుతున్నారని అను కుంటారేమోనని భయపడ్డాడు. రామ కోను, రామనాథన్‌లు వెళ్ళి డా. శాస్త్రిని వెళ్ళి చూసారని తెలిసినప్పుడు, 'అల్లా వెళ్ళి చూడాల్సిన అవుసరం నాకు లేదు. నాకు మెరిట్‌వుంది' అని అనుకుని వెళ్లడం మానేసాడు. మిగిలిన ఇద్దరు వెళ్ళి నరసింహా రావు వెళ్లకపోటం పొగరుబోతు తనంగా కన్పించింది డా. శాస్త్రికి.

ఇంటర్వ్యూనాడు రోయ్ మొదటివాడు. రోయ్ ఇంకా గదిలోకి రాకుండానే ఛటర్జీ ప్రశంస మొదలుపెట్టాడు. తను రోయ్ పబ్లిష్‌చేసిన పేపర్లు చూసానన్నాడు. అవి బ్రహ్మాండమైనవన్నాడు. రోయ్ పేరు తెలి యని వాళ్లు సైకాలజీఫీల్డులో లేరన్నాడు. ఆపైనా రోయ్‌ని రానిచ్చి చాలా సులభ మైన ప్రశ్నలు వేసాడు. రోయ్ అన్నింటికి సమాధానాలు చెప్పాడు. ఛోటర్జీ మొహం మీదే నిర్మొహమాటంగా 'షాబాష్' అని మెచ్చుకున్నాడు. తరువాత నరసింహారావుని పిల్చారు. అతన్ని ఛోటర్జీ తనకికూడా జవా బులు తెలియని ప్రశ్నలు వేసాడు. అడిగే వాడికి చెప్పేవాడు లోకువ. నరసింహారావు టేబులుకటుండి ఛోటర్జీ ఇటుంటే నర సింహారావు ఛటర్జీకి ఏమీ రాదని ఋజువు చేయగలడు. భారతదేశంలో ఇంటర్వ్యూల నేవి అయిష్టులను తీసిపారేయడానికి పెట్టే నవి లేకపోతే అయిదు నిమిషాలనుంచి అర్థ గంటదా అవతలవ్యక్తికి పిలువ కట్టడం సంభవమా? ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్న లకి సమాధానం చెప్పలేకపోయినా వాడికి ప్రపంచంలో మిగిలిన అన్నివిషయాలు తెలిసి నప్పుడు వాడిని అసమర్థుడనడం న్యాయమా! ఈ ప్రశ్నలు డా. శాస్త్రికి కలిగాయి, అందు కని ఆయన నరసింహారావు బయటికి వెళ్లాక నారాసింహారావ్ గురించి ఛోటర్జీ చెత్త మాట్లాడుతూవుంటే డా. శాస్త్రి అతనికి ఫారిన్ జర్నల్స్‌లో పబ్లి కేషన్స్ ఉన్నాయన్నాడు. దానికి ఛోటర్జీ, ఘోష్ రాబీంద్రనాథ్ ఠాగోర్‌లాగా దేశ భక్తుడని అందుకని రోయ్‌ని పేపర్లు ఫారిన్ జర్నల్స్‌లో అచ్చేయనిచ్చి వుండడని పంపితే అవీ అచ్చయ్యేవేనని అన్నాడు. డా. శాస్త్రి నరసింహారావ్‌ని అడిగిన ప్రశ్నలు రోయ్ నడిగిఉంటే రోయ్ చెప్పగలిగి ఉండే వాడు కాదని నరసింహారావు పొగరుబోతైనా అతన్ని తను చాలా కాన్ఫరెన్సుల్లో విన్నా డని అతను చాలా తెలివైనవాడని డా. శాస్త్రి అన్నాడు.


రాజీ పద్ధతిలో వైస్‌ఛాన్సలర్ లెక్చరర్ వుద్యోగం రోయ్‌కి, అసోసియేట్ లెక్చరర్ వుద్యోగం నరసింహారావుకి ఇస్తానన్నాడు. ఆయన, డా. శాస్త్రి అదే డిపార్టుమెంటు వాడవడంచేత ఆయనకి కొన్ని ప్రెజ్యుడిసెస్ వుండొచ్చునని, ఛోటర్జీ అభిప్రాయాలు నిష్పక్షపాతంగా వుండటానికి అవకాశం ఎక్కు వని అనుకున్నాడు. అందుకని నరసింహా రావుని పిల్చి 'ఎసోసియేట్ లెక్చరర్‌కి నిన్ను కన్‌సిడర్‌చేస్తే నువ్విష్టపడతావా?' అని అడిగాడు. అతను [illegible] చెప్పాడు. [illegible] కని రామనాథన్‌ని పిల్చి అదేప్రశ్న అడిగాడు వైస్‌ఛాన్సలర్. ఈ ఎసోసియేట్ లెక్చరర్ జాబ్‌లో ఛోటర్జీకి, డా. శాస్త్రికికూడా ఇంటరెస్టు లేదు. అందుకని వాళ్లుమాట్లాడ లేదు. రామనాథన్ పడ్తానని చెప్పాడు.

రామన్ రోయ్ లెక్చరర్ రామనాథన్ ఎసోసియేటు లెక్చరర్, అయ్యాడు. విసు గెత్తిన నరసింహారావు పైదేశాలకి అప్లై చేసి విదేశంలో అసిస్టెంటు ప్రొఫెసరుద్యోగం సంపాదించి వెళ్లిపోయాడు.

అయితే ఈ మొత్తంకథలో వైస్‌ఛాన్స లర్, డా. శాస్త్రికూడా ఘోష్‌బాబు తమని మోసం చేసాడని పోల్చుకోలేదు. ఆఖరికి నర సింహారావుకూడా, తను ఇంటర్వ్యూలో బాగా చెయ్యకపోడంచేత తనకి లెక్చరర్ వుద్యోగం రాలేదని అనుకున్నాడు. అతన్తో డా శాస్త్రి 'నీ గురించి నేను ఫయిట్‌చేసాను అందుకని వాళ్లు నీకు కనీసం ఎసోసియేట్ లెక్చరర్ వుద్యోగం అయినా ఇవ్వటానికి ఒప్పుకున్నారు' అని చెప్పినప్పుడు నరసింహారావు ఘోష్‌బాబు తనగురించి డా. శాస్త్రికి చెప్పడంచేతకదా ఆయన తనిగురించి ఇంటర్వ్యూలో పట్టు పట్టాడు అని ఘోష్‌పట్ల నరసింహారావు కృతజ్ఞతాభావం పెంచుకున్నాడు. అందులో ఎవరికీ పూర్తి నిజం తెలియనందువల్ల అందరు ఘోష్‌బాబుని ధర్మరాజన్నారు.

అందుకనే ఆయన ఆషాఢభూతి కన్నయ్య అవుతాడు.

(అయిపోయింది) ●



బి. వి. ఎల్. బి. పెడన

ఇద్దరు స్నేహితులని విడదీసేవారిని ఏమి అనాలి? వారి బారినుండి ఎలా తప్పించుకోవాలి?

ఏ ఇద్దరి మధ్యనైనా తంపులు పెట్టేవారికి ఒక్కటే మందు. ఇద్దరూ కలిసి నిలదీసి ఏమిటి సంగతి? అని అడిగేస్తే చాలు. ఇక మీ జోలికి రారు. మీ ఇద్దరినీ ఇలా కలిసి చెప్పుకోడానికి ఇంకో పక్షి కోసం వేట ప్రారంభిస్తారు. ఎవరో ఏదో చెప్పారని నమ్మి స్నేహాలు పాడు చేసుకోవడం శుద్ధ తెలివితక్కువ పని.

పి. వి. ఎమ్, మునగపాక

సాధారణంగా మల్లెపూలన్నా వెన్నెలన్నా అందరూ ఇష్టపడతారు. ఎందుచేత?

మంచివాళ్ల మనస్సులాగా అవి ఆహ్లాదాన్ని కల్గిస్తాయి. మనస్సుకు శాంతి తోపిస్తాయి.

జె. వి హెచ్. ఆర్, పిఠాపురం

సంపాదకుడంటే ఏమిటి రామలక్ష్మి గారూ?

ఊకా తౌడూ వేరుచేయడానికి పత్రికవారు నియమించే వ్యక్తి. [అదేంకర్మో— ఊకే ప్రచురిస్తారు సార్— అన్యాయం కదూ?]

వి. వి. ఎల్, కాజ

స్త్రీకి సౌందర్యాన్నిచ్చేది ఏమిటండీ?

కూట సొందిక.

ఏస్. ఎస్. ఎస్, యాపర్ల

మీరు ఆస్తికులా? నాస్తికులా?

నాస్తికులమే— చెప్పుకుందుకేం ఆస్తిలేదు!

మీ రెందుకు జవాబు లిస్తున్నారు?

ఇంకోటని చేతకాక.

ఎం. వి. ఆర్. కె, వరంగల్

ఎస్. వి. ఎ. ఆర్. కొల్లాపూరు మీ అభిమాన పాత్రుడా?

అవునూ...

ఎ. ఎస్. ఎస్, అనంతపూరు

ఆ అమ్మాయికి తనంటే ఇష్టం అనుకుని గ్రీటింగ్సు పంపాడు. మూడురోజులు ఆ గ్రీటింగు తనదగ్గర వుంచుకొని ఆ అమ్మాయి నడిరోడ్డులో అందరిముందూ ఆ గ్రీటింగ్సు చింపి పారేసింది. ఆఅమ్మాయి ఉద్దేశ్యం ఏమిటై ఉంటుంది?

అది పాతచింతకాయి సచ్చడి లాంటి గ్రీటింగు కాబోలు. అసహ్యంవేసి వుంటుంది!

కె ఆర్. ఎస్, పెద్ద హరివాణం

ప్రపంచంలో పనికిరాని వస్తువేది?

ఏదీలేదు.

ప్రశ్నోత్తం

...కె. రామలక్ష్మి...

పి. ఆర్. ఆర్, ఆర్మూర్

మానసిక శారీరక బాధలకు తేడాఏమిటి? మనిషి దేనిని ఎక్కువ సహించలేడు?

మానసిక బాధనే మనిషి ఓర్చుకోలేక పతనమౌతాడు. శారీరకమైన బాధకి మందులూ, మాకులు ఉపశమనాన్ని కల్గిస్తాయి. బాధ విపరీతమైన కొద్దీ శరీరం మొండితేరి పోతుంది. కాని మనస్సు అలా కాదు. చిన్నదెబ్బలకే గిల గిల్లాడి, పోతుంది. ఇటువంటి బాధలకి తట్టుకోలేకనే అపర దేవదాసులు తయారయ్యేది.

పి. ఎల్. ఎస్, కాకినాడ

నేను పేరు మార్చుకోవాలను కుంటున్నాను అది వీలవుతుందా?

అవుతుందనుకో అయినా పేరెందుకు మార్చుకోవడం. ఆత్మీయతకి, అభిమానానికి చిహ్నంగా నామనస్సులో ఉండిపోయింది. సోదెమ్మగారన్న పేరు మా ఊర్లో నాచిన్నతనంలో అగ్రహారంలో ఉండే పాప సోదెమ్మగారు—మా అల్లరి నంతా భరించేవారు సూరమ్మ గారికి మాకు జడలల్లడం హాబీగా ఉండేది. అయినా ఏదో నమ్మకంతో ఎవరి జ్ఞాపకార్థంగానో మీ తల్లిదండ్రులు పేరు పెట్టుకుంటే మార్చాలని నీకెలా అనిపిస్తుంది సోదరీ? ఆ ఊహ మానుకో నాపేరు మాఅత్తయ్య పేరు నాలాగే ఆవిడ పెంకేను! పేరు పెట్టుకుంటే మన చిన్నవాళ్లలో తామభిమానించిన పెద్దలని చూసుకుంటారు— తల్లిదండ్రులు మరచిపోకు.

డి హెచ్. జె. ఎమ్ రాజమండ్రి

రామలక్ష్మిగారూ, మీ మారు పేరేమిటి?

రామలక్ష్మి ఆరుద్ర— రుద్రాణి సోమాపజల పతంజలి

ఎన్. హెచ్. బి మంగళగిరి

ఒక మనిషిని అర్థం చేసుకోవడం ఎలా?

ఏ ఒక్కమనిషి ఎప్పుడూ అందరికి పూర్తిగా అర్థం కావడం అనేది ఉండదు.

బి ఎ. కె విశాఖపట్నం

మీరు మెట్రిక్ చదివారని నేను, కాదు బి ఎ చదివారని నా ఫ్రెండు అంటుంది. బి. ఎ. చదవలేదు గాని మెట్రిక్ చదవలేదు.

జి. బి, అచ్యుంపేట

'పతియే దైవం' అన్నారు కదా మరి అది ఈ రోజుల్లో ఆడవారు ఎంతవరకు అమలులో పెడుతున్నారు?

హితవు గల సతికి యెరపరికములేదు. పతిమాటే తన మాటై పరగుగాని అన్నారు. అన్నమాచార్యులు. హితవు గల సతికే సుమండీ, లేకుంటే ప్రతిక్షణం ఎత్తి పొడుపులూ దెబ్బలాటలూ తప్పవు— పతియే ఎంత ప్రత్యక్షదైవం అనుకున్నా.

ఆర్. ఎల్, విశాఖపట్నం

శ్రమ తెలియని ఆనందం భర్త సన్నిధిలో లభించనప్పుడు ఎవరికోసం మమతలు పెంచుకోవాలి?

అంటే ఇంట్లో పనిపాటా లేకుండా ఉండడం శ్రమ తెలియకపోవటం అనా మీ ఉద్దేశ్యం? శ్రమ పడనిదే ఏ ఆనందం లేదని గ్రహిస్తే—మమతలు ఎందుకు పెంచుకోవడం అన్న ప్రశ్నకి తావేలేదు.

టి. ఆర్. కె. ఎమ్ ఖమ్మం

... దేవుడు మానవులను సృష్టించేటప్పుడు అందరిని మంచి మనస్సులతో సృష్టిస్తే బాగుండేదేమో.

జీవితంలో ఛాలెంజీ లేక బోరుకొట్టి చచ్చేవాళ్లం కదండీ!

ఎమ్. ఎస్. హైద్రాబాదు

అభ్యుదయ, తటస్థ, విప్లవ వాదములలో ఏది ముఖ్యమైనది?

ఎందుకు? అది తెలియవద్దా ముందు?

జె. ఎమ్ ఆర్. వనపర్తి

అమ్మా, ఆడవారి ప్రత్యేకత ఏమిటి?

ఏదో వ్యాపారం అంటూ మగవాళ్లు గంటల కొద్దీ చర్చించి, బుర్రలు పగలకొట్టుకునే విషయాన్ని ఆడవాళ్లు అయిదు నిముషాల్లో తేల్చేస్తారు!

కె కె ఆర్, కాకినాడ

మనం పుట్టినందుకేనా ఏదైనా ఈ ప్రపంచంలో సాధించాలికదా? లేకపోతే ఎందుకు పుట్టినట్టు?

అయ్యా రావుగారూ, మనం యీ ప్రపంచంలో పుట్టినది ఒకరి సంగతి ఒకరం తేల్చుకుందుకని నేను అనుకోవడం లేదు అందరూ కలిసి సంగతి తేల్చడానికని అనుకుంటున్నాను నేను పొరపడవచ్చు మీరు క్షమించాలి మరి.

ఎమ్. ఎస్ కె, విజయవాడ

వినాలా? బదులు చెప్పాలా? ఏది ముఖ్యం?

రెండు చెవులూ ఒకే నోరూ ఎందుకుందంటావు వినడానికే ఎక్కువ మార్కులిస్తాను.

టి. వి. ఆర్. వింజమూరు

"స్త్రీకి ప్రపంచంలో కెల్లా మిన్న అయిన వస్తువేది?

ఇల్లు.

డి జె ఆర్, పిఠాపురం


మీరు ముగ్గురూ ఆడపిల్లలే నటగా. పాపం బాధగాలేదూ.

ఇప్పుడు లేదు. అయినా ఎసిది ఇంట పద్ధతి మొదలు ఇరవై ఏళ్ల దాకా ఈ ఆనందోత్సాహాలు ఎలా భరించడం? అనిపిస్తుంది తీరా అది గడచి వెళ్ళిపోతే నిశ్శబ్దంలో మునిగిన ఇంట్లో పిచ్చెత్తి పోదు కదా అనిపిస్తుంది ఈ రెండూ ప్రతి ఆడపిల్ల తల్లికీ అనుభవమే ●

ముగ్గురు మూర్ఖులు

మహేష్

పెజాస్వామ్యం వర్ధిల్లాలి!!



'ఈ మధ్యను నువ్వు యేదో ఊరు వెళ్ళినట్లు ఉన్నావు. విశేషాలుయేమిటి?' అని ప్రశ్నించాడు చూడామణి.

'నేను ప్రయాణం చేస్తున్న ట్రయిను మొన్న రాత్రి పదిగంటలకు చవటాపురం స్టేషనులో ఆగింది. ఆ సమయంలో స్టేషను ప్రక్కనుంచి ఒక ఊరేగింపు వెడుతున్నది. ఆ ఊరేగింపులో సుమారు వందమంది ప్రజలు ఉంటారు. వారందరూ 'పెజాస్వామ్యం వర్ధిల్లాలి' 'పెజాస్వామ్యం వర్ధిల్లాలి' అని నినాదాలు యిస్తున్నారు 'ఆ ఊరేగింపు యేమిటి?' అని నేను ప్లాటుఫారంమీద ఉన్నవారిని ప్రశ్నించాను. కాని యెవరూ సమాధానం యివ్వలేకపోయారు' అన్నాడు చంద్రలావు.

'దానికి ఒక కథ ఉంది.'

'ఏమిటి ఆ కథ?' అని చంద్రలావు ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'అది చవటాపురం బస్సుస్టాండు. చవటాపురంనుంచి పట్నంవెళ్లే బస్సు ఒకటి బయలుదేరడానికి సిద్ధంగా ఉంది. బస్సుకు వెనుకనుంచి ఒక ఆసామీ 'హోల్డాన్' 'హోల్డాన్' అని కేకలువేస్తూ వస్తున్నాడు.

కండక్టరుకు ఆ కేకలు వినిపిస్తున్నాయి కాని కండక్టరు ఆ కేకలను లక్ష్యపెట్టకుండా ఈలవేశాడు, వెంటనే డ్రైవరు బస్సు స్టార్టుచేసి ప్రారంభంలోనే చాలా వేగంగా నడపడం, ప్రారంభించాడు.

వెనుకనుంచి కేకలువేస్తున్న ఆసామీ బస్సు బయలుదేరడం చూశాడు. అయినా అతను నిరుత్సాహపడలేదు. బస్సును పట్టుకోవడంకోసం అతనుకూడా చాలావేగంగా పరుగెత్తడం ప్రారంభించాడు.

కొంచెందూరం వెళ్లేసరికి ఆ వ్యక్తి బస్సుదగ్గరకు చేరాడు. బస్సులో యెక్కేచోట ఉండే యినుప ఊచను పట్టుకొని బస్సులో ఒక కాలుపెట్టాడు వ్యక్తి.

అదేసమయంలో చాలావేగంగా వెడుతున్న ఆ బస్సు చక్రం ఒకటి రోడ్డుమీద ఉన్న ఒక గుంటలో పడింది. దానితో బస్సుకు పెద్ద కుదుపు వచ్చింది. బస్సులోపలకు రావడానికి ప్రయత్నిస్తున్న ఆ వ్యక్తి ఆ కుదుపుకు తట్టుకోలేక వెనుకకు పడిపోయాడు. ఆ పడిపోవడంలో అతని తల ఒక రాయికి బలంగా కొట్టుకొంది. దానితో ఆ వ్యక్తి అక్కడే చనిపోయాడు.

వెంటనే బస్సు ఆగిపోయింది కండక్టరు డ్రైవరు మిగిలిన ప్రయాణీకులు వచ్చి ఆ వ్యక్తిని చూసారు కాని అతను యెవరో యెవరికీ తెలియదు.

తరువాత కొంచెంసేపటికి పోలీసులు వచ్చారు. పోలీసులకుకూడా అతను యెవరో తెలియలేదు. అతని చొక్కాజేబులో పోలీసులకు కొన్ని కాగితాలుమాత్రం దొరికాయి.

ఆ శవానికి పోలీసులు ఫోటోలను తీయించిన తరువాత పోస్టుమార్టమ్ నిమిత్తం పంపారు. 'కేవలం బస్సులో నుండి పడిపోవడం వల్ల తగిలిన దెబ్బ కారణంగానే ఆ వ్యక్తి చనిపోయాడు.' అని పోస్టుమార్టమ్

రిపోర్టు వచ్చింది!

తరువాత పోలీసులు, ఆ వ్యక్తి చొక్కా జేబులో దొరికిన కాగితాలను ఆధారంగా చేసికొని పరిశోధనలు జరిపారు. ఆ పరిశోధనల ఫలితంగా ఆ వ్యక్తి 'మధ్యప్రదేశ్‌కు చెందిన బందిపోటు బహదూర్‌సింగ్' అని తేలింది.

బహదూర్‌సింగ్ చవట ప్రదేశ్‌లో మరణించాడు కాబట్టి చవట ప్రదేశ్ ప్రభుత్వం 'ఈ విషయాన్నంతటినీ మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి తెలియజేసింది. దానిమీదట మధ్యప్రదేశ్ ప్రభుత్వం చవట ప్రదేశ్ ప్రభుత్వానికి ఒక ఉత్తరం రాసింది. ఆ ఉత్తరంలోని సారం యిది.

మధ్యప్రదేశ్‌లో యెన్నో హత్యలను బందిపోటు దొంగతనాలను చేసిన బందిపోటు బహదూర్‌సింగ్ మీ చవటప్రదేశ్‌లో మరణించాడని తెల్సుకొని మేము చాలా ఆనందించాము.

బహదూర్‌సింగ్‌ను పట్టుకొనడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం యెన్నోసార్లు ప్రయత్నించింది కాని అతనిని యేమీ చేయలేకపోయింది అతను పరుగెడుతున్న రైలు బళ్ళలో నుంచి దూకి యెన్నోసార్లు పారిపోయాడు. అటువంటి బహదూర్‌సింగ్ మీ రాష్ట్రంలో కేవలం ఒక నల్లిలాగ మరణించాడు' అంటే అది మీ చవట ప్రదేశ్ ప్రభుత్వం యొక్క ప్రజల యొక్క సామర్ధ్యానికి తిరుగులేని నిదర్శనం.

'బహదూర్‌సింగ్‌ను సజీవంగా పట్టుకొన్న వారికి గాని లేక చంపినవారికి గాని లక్షరూపాయలు బహుమానం యిస్తాము' అని యిదివరకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించి ఉంది. అందుచేత బహదూర్‌సింగ్ మరణించడానికి కారణం యెవరో చవట ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లయితే వారికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం లక్ష రూపాయలు బహుమానం యిస్తుంది.'

ఈ ఉత్తరం చేరిన తరువాత, బహదూర్‌సింగ్ మరణానికి కారణం యెవరో నిర్ణయించడానికి చవట ప్రదేశ్ ప్రభుత్వం స్పెషలాఫీసరును నియమించింది. ఈ విషయాన్ని నిర్ణయించడానికి ఆ ఆఫీసరు చవటాపురం వెళ్ళి అక్కడ ట్రావెలర్సు బంగళాలో మకాం చేశాడు బహదూర్‌సింగ్ మరణానికి కారణం యెవరో నిర్ణయించడానికి తాను ఫలానా తేదీని మధ్యాహ్నం పన్నెండు గంటలకు విచారణ జరుపనున్నట్లుగా ప్రకటన చేశాడు ఆఫీసరు.

నిర్ణయించిన తేదీని సరిగ్గా మధ్యాహ్నం పన్నెండు గంటలకు ఒక వ్యక్తి ఆఫీసరు వద్దకు వచ్చాడు.

'ఎవరు నువ్వు?' అని ప్రశ్నించాడు ఆఫీసరు.

'బహదూర్‌సింగ్ పడిపోయిన బస్సు కండక్టరును' అని సమాధానం యిచ్చాడు ఆ వ్యక్తి.

'బహదూర్‌సింగ్ మరణానికి నీకు సంబంధం యేమిటి?'

'అసలు బహదూర్‌సింగ్ మరణానికి నేనే కారణం.'

'అది యెలాగ?'

'బస్సు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నప్పుడు బ హ దూ ర్ సిం గ్ 'హోల్డాన్, హోల్డాన్' అని కేకలువేస్తూ వస్తున్నాడు. ఆ కేకలు నాకు వినిపించాయి. అప్పుడు బస్సులో ఖాళీ కూడా ఉంది. కాని ఘనత వహించిన గవర్నమెంటువారి బస్సు యెవడో ఒక సామాన్యునికోసం ఆగుతుందా? అని నేను ఈలవేశాను. దానితో బస్సు కదిలి

పోయింది. నడుస్తున్న బస్సులోనికి యెక్కబోయి బహదూర్‌సింగ్ క్రిందపడి మరణించాడు కాబట్టి బహదూర్‌సింగ్ మరణానికి నేనే కారణం. బహదూర్‌సింగ్ కేకలు వినిపించగానే నేను ఈల వెయ్యలే దనుకొండి. అప్పుడు బస్సు బయల్దేరేదీ కాదు. బహదూర్‌సింగ్ మరణించేవాడూ కాదు. అందుచేత బహదూర్‌సింగ్‌ను చంపిన వారికి యిస్తామని ప్రకటించిన లక్షరూపాయల బహుమానాన్ని నాకు యిప్పించవలసినదిగా కోరుతున్నాను' అన్నాడు కండక్టరు.

'సరే, నీ విషయం ఆలోచిస్తాము' అని ఆఫీసరు అనగానే కండక్టరు వెళ్లిపోయాడు. ఇంకో వ్యక్తి లోపలకు వచ్చాడు.

'నువ్వు యెవరు?'

'బహదూర్‌సింగు పడిపోయిన బస్సు డ్రైవరును.'

'బహదూర్‌సింగు మరణానికి నీకు సంబంధం యేమిటి?

బస్సు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నప్పుడు బహదూర్‌సింగ్ 'హోల్డాన్, హోల్డాన్' అని కేకలు వేశాడు. అప్పుడు బస్సులో యింకా కొంతమందికి ఖాళీ కూడా ఉంది. అయినా కండక్టరు ఈలవేశాడు. నేను బస్సు స్టార్టు చేశాను. బస్సు స్టార్టు చేసినా కూడా బహదూర్‌సింగ్ పరుగెత్తుకొని వస్తున్నాడు. అతను నాకు అద్దంలో కూడా కన్పించాడు. అయినా నేను బస్సును చాలా వేగంగా నడపడం ప్రారంభించాను. వేగంగా నడుస్తున్న బస్సులోనికి యెక్కబోయి బహదూర్‌సింగ్ క్రిందపడి మరణించాడు. బహదూర్‌సింగ్ నాకు అద్దంలో కన్పించగానే నేను కొంచెం మెల్లగా బస్సును నడిపాననుకొండి. అతను వెంటనే బస్సులోనికి యెక్కగలిగేవాడు. అప్పుడు బహదూర్‌సింగ్ కిందను పడేవాడూ కాదు, మరణించేవాడూ కాదు. అందుచేత బహదూర్‌సింగ్ మరణానికి కారణం నేనే తప్ప యితరులు యేంతమాత్రం కారణం కారు. కాబట్టి ఆ లక్షరూపాయల బహుమానాన్ని నాకే యిప్పించవలసినదిగా కోరుతున్నాను.' అన్నాడు డ్రైవరు.

'సరే, నీ విషయం కూడా ఆలోచిస్తాము' అని ఆఫీసరు అనగానే డ్రైవరు వెళ్లిపోయాడు. ఇంకో వ్యక్తి లోపలకు వచ్చాడు.

(ఇంకా ఉంది)



"ప్రేమజీవులు"లో కాంతారావు, రాజశ్రీ

చిత్రసమీక్ష:

ప్రేమజీవులు

ఒక కుగ్రామంలో ముగ్గురిమధ్య నడచిన ఉదాత్తమయిన ప్రణయగాథే సంజీవినీ ఫిలింస్‌వారి 'ప్రేమజీవులు' చిత్రం కథ!

అంధుడయిన ముత్తయ్యను కూతురు బేబి పోషిస్తూ కంటికి రెప్పలా చూసుకుంటున్నది. ఆవూళ్లో వుంటున్న చుట్టాలకొట్టు భీమన్నను బేబీ రూపలావణ్యాలు ఆకర్షించి ఆమెను ప్రేమిస్తాడు. ఆవూరి తాళ్ల సొసైటీకి కొత్త-శ్రకటరీగా వచ్చిన బాబు బేబిని ఆకర్షించి ఆమె ప్రేమకు పాత్రుడవుతాడు. బాబుకూడా ఆమెను మనస్ఫూర్తిగా ప్రేమించాడు.

ఒకరోజున భీమన్నకు వీరిరువురి సంగతి తెలిసి, నిరాశ చెందుతాడు; కాని ముత్తయ్య తనకూతురు బేబిని భీమన్నకే యిస్తానటంతో—తిరిగి తన హృదయంలో బేబిని ప్రతిష్ఠించుకుంటాడు భీమన్న.

పెళ్లికి ఏర్పాట్లన్నీ పూర్తి అయినయ్. భీమన్న—ఇంటిని కొత్తదంపతులకి కావలసినట్లు శోభాయమానంగా తీర్చి దిద్దుతాడు, బేబికోసం తన మతంకూడా మార్చుకుంటాడు. తీరా పెళ్లికి చర్చిలోకి వెళ్లేసరికి అక్కడ ఫాదర్‌దగ్గర—తనకీ పెళ్లి యిష్టం లేదని చెబుతుంది బేబి. ఈసంఘటనకు ముందుగానే బాబు—బేబీతో తన వివాహం గురించి తల్లి తండ్రులకు చెప్పి ఒప్పించి రావటానికి వెళ్లాడు.

జరిగిన అవమానానికి భీమన్న క్రుంగిపోయాడు. బాబుకోసం బేబి నిరీక్షిస్తున్నది. అతడులేని తన బ్రతుకు దుర్భరం అనిపించిందామెకు. ఇంటిదగ్గర బాబు తల్లిదండ్రులు—బేబీతో వివాహానికి ఒప్పుకోరు. ముత్తయ్య అనుకోని పరిస్థితుల్లో మృత్యువువాతబడ్డాడు. మరి బేబిగతేమిటి?

'కులాలు మతాలు ఏవైనా మంచి మనసున్న వాడే నిజమైనమనిషి' అన్న ప్రాతిపదికమీద నిర్మించబడిన చిత్రం 'ప్రేమజీవులు.'

భీమన్నగా కాంతారావు, బాబుగా కృష్ణ, బేబీగా రాజశ్రీ, ముత్తయ్యగా ధూళిపాళ నటించారు. హాస్య భూమికల్ని రాజబాబు, అల్లు రామలింగయ్య, బాలకృష్ణ, కె. కె. శర్మ, సత్తిబాబు, రాంబాబు పోషించారు. రాజశ్రీ చెలిగా, రాజబాబుకు జంటగా సంధ్యారాణి పాల్గొన్నది.

విద్వాన్ కణ్వశ్రీ మాటలు, విజయా కృష్ణమూర్తి సంగీతం, అన్నయ్య ఛాయాగ్రహణం నిర్వహించిన ఈ చిత్రానికి కళ: కళాకార్, కూర్పు: కె. గోపాలరావు, దర్శకుడు కె. యస్. ఆర్. దాస్.

జి. రామం, చంద్రశేఖర్‌లు నిర్మించిన ఈచిత్రం మార్చి 5 న ఆంధ్రప్రదేశ్‌లో పూర్ణాపిక్చర్స్ ద్వారా విడుదల అయింది.

—మోహన్ కుమార్



ఈ కొండలమీద నాట్యం
'మను'గి'ప్రేమ'లో' రాజశ్రీ చేస్తున్నది



కొత్తనటి విజయలక్ష్మి

కొత్తతారలు రావాలి అని చెప్పేవాళ్ళు కనిపిస్తున్నారేగాని అలాంటి కొత్తతారలు తారసిల్లితే, ఆమెకు సరయినపాత్ర నిచ్చి ప్రోత్సహించేవాళ్ళు దొరకడంలేదు. నేను చూచిన ఒక కొత్తతారను మీకు పరిచయం చేస్తున్నాను.

తిరుమూర్తి వీధిలో డాల్టన్ పిక్చర్స్ ఆఫీసుకు వెళ్ళినప్పుడు, ఒక అమ్మాయి నాజూకుగా నడుస్తూ వచ్చింది. పేరడిగాను. విజయలక్ష్మి అని చెప్పింది. ఆమె మాటల్లో వినయం తొంగిచూచింది. కనుముక్కుతీరు అందంగా ఉంది. ఆమె ఫాలభాగం విశాలంగా వుంది. నవ్వినప్పుడు ఆమె ముఖంలో అమాయకత్వం గోచరించింది 'సినిమాల్లో వేషాలు వేస్తారా?' అన్న ప్రశ్నకు 'వేసానండీ 'నిండు దంపతులు' 'శాంతినిలయం' చిత్రాల్లో వేసాను' అంది. వాయిస్‌లో మాడ్యులేషన్ వుందనిపించింది. మీకు డాన్సు వచ్చా అని అడిగాను. 'నేర్చుకుంటున్నాను. రెండు మూడు మాసాలయింది. డాన్సుక్లాసులో చేరి' అని చెప్పింది.

'మీకు ఎలాంటి పాత్రలంటే యిష్టం' అనడిగాను.

'ఏపాత్రఅయినా ఫర్వాలేదు. ఒక్కొక్క మెట్టుగా పైకిరావాలి. అదే ధ్యేయం' అని జవాబిచ్చింది. 'మీరు సినీఫీల్డుకు ఎందుకొచ్చారు?' అన్నాను. 'పరిస్థితులు ఈడ్చుకొచ్చాయి. మనస్సులో నటించాలనే కోరిక యేర్పడింది. అంతే' అందామె.

—శ్రీనివాస్

సినిమా

శ్రీ వెంకటేశ్వర వైభవం

కలియుగంలో న్యాయ, ధర్మాలను; నీతి నిజాయితీలను పరిరక్షించే బాధ్యతను ఏడుకొండలవాడు తీసుకున్నాడు. భక్తవశంకరుడై, కోరి కలిదేర్చే కలియుగదేముడై భాసిల్లుతున్నాడు వెంకటేశ్వరుడు. భక్తులందరికీ వారి వారి మనోసంకల్పాను సారంగా వరములిచ్చి, వరాలదేముడన్న బిరుదును గ్రహించాడు. వెంకటాచలపతియొక్క దివ్యమంగళ విగ్రహంలో కనిపించే తేజస్సు, ఆయన సన్నిధానంలో ఎంతసేపయినా అలాగే నిలిచిపోదామా అనెడి కోరికను కలిగిస్తుంది. కానీ, ఆయన్ను మనం ఒక్కనిమిషానికి పైగా చూడలేము. కారణం—'క్యూ' వరుసలో నిలబడే భక్తుల రద్దీయే. మొక్కుబడులు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక ఆనందం వున్నట్టుంది. ఏడేడు జన్మలు ఎత్తినా, ఏడుకొండలవాడి రూపం అమరంగా మన మనస్సుల్లో నిలబడిపోతుందంటే అతిశయోక్తి కాదు.

కలియుగ వైకుంఠమా!

నిత్యకళ్యాణం పచ్చతోరణమై విలసిల్లే యీ తిరుమలక్షేత్రాన్ని కలియుగవైకుంఠం అనడం ఉచితం. శ్రీ వెంకటేశ్వరస్వామికి జరిగే దీపధూపనైవేద్య అర్చన కార్యక్రమాన్ని, ఆయనకు జరుపబడే అపురూప ఉత్సవాలను, కోటానుకోట్ల భక్తులకు చలనచిత్రరూపంలో చూపించడానికి తిరుమల తిరుపతి దేవస్థానంవారు తీసుకున్న శ్రమ నేటికి ఫలించింది. భక్తులకు దర్శనమిచ్చి, వారి వారి యిచ్ఛమేరకు ఆ శ్రీనివాసుణ్ణి చూచి తరించే మహదవకాశాన్ని కలిగిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చంద్రమౌళిరెడ్డి కృషి అభినందించదగినది.

అపురూప వుత్సవాలు

ఈ సినిమాలో మనకు కనిపించే కన్నుల పండువయిన దృశ్యాలేమిటో మీకు తెలియాలిగా. స్వామివారి సుప్రభాతసేవనుంచి విశ్వ

రూపసందర్శనము, తోమాలసేవ, పూలంగి సేవ, సహస్రకలశాభిషేకము, కళ్యాణోత్సవం, శ్రీ స్వామివారి దర్బారు, ఏకాంతసేవ ఆదిగా గల నిత్యసేవలుగాక ఏడాదికోసారి జరిగే బ్రహ్మోత్సవ, రథోత్సవాలు, 25 సంవత్సరాల కొకసారి జరిగే అష్టబంధన మహా సంప్రోక్షణోత్సవంలాంటివిమరెన్నోవున్నాయి. ఇవిగాక ఆకాశగంగ, పాపనాశనం, గోగర్భం, రమ్యాతిరమ్యమైన ప్రకృతిశోభను చిత్రించి, కొంతవరకు రంగుల్లో చిత్రీకరించబడిన ఈ పవిత్రచిత్రానికి శ్రీపతి దత్తాత్రేయ శర్మ రచయితయితే, కొంగర జగ్గయ్య వ్యాఖ్యాత అయ్యారు. సాలూరి రాజేశ్వరరావు సంగీత సారధ్యంలో ఆచార్య ఆత్రేయ, నారాయణరెడ్డి, ఏడిద కామేశ్వరరావులు వ్రాసిన పాటలను వెండితెర గాయనీ గాయకులు చక్కగా పాడారు. ఈ చిత్రానికి పి. డి. ప్రసాద్ దర్శకుడు; విడుదల లక్ష్మీ ఫిలిమ్స్.



'మాష్టర్ కిలాడీ'లో విజయనిర్మల

ఎవర్‌గ్రీన్ హీరోతో గ్లామర్ క్వీన్

ప్రేక్షకుల్లో బ్యానర్ విలువను సంపాదించిన సంస్థల్లో పి.ఏ.పి. కూడా ఒకటి; ఈ సంస్థ అధినేత శ్రీ అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మించిన అన్నిచిత్రాలు ప్రజాదరణ పొందాయి. నాగేశ్వరరావుగారి రజతోత్సవ సందర్భంగా నిర్మించిన 'ఆదర్శ కుటుంబం' చిత్రానికి భారతప్రభుత్వపు ప్రాంతీయ బహుమతి లభించిన విషయం మీకు తెలుసు. 1969 మేనుండి 1970 మార్చివరకు ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్స్ చిత్ర నిర్మాణానికి ఉపక్రమించకపోవడానికిగల కారణం మంచి కథ, ప్రేక్షకులకు నచ్చే కథ దొరకనందువల్లనే.

* * *

గతవారం కృష్ణారావునాయుడు వీధిలోని పి. ఏ. పి. ఆఫీసులో నిర్మాతను కలిసాను

సినిమా

ఇప్పుడయినా న్యూస్ ఇవ్వగలరా అని అడిగాను. 'ఏప్రిల్‌లో ప్రారంభిస్తున్నాను' అన్నారు. 'కలర్ ఆర్ బ్లాక్ అండ్ వైట్' అని ప్రశ్నించాను. పై వారం చెబుతాను అన్నాడు. నాగేశ్వరరావు, జయలలిత ముఖ్య పాత్రధారులు; దర్శకుడు తాతినేని రామారావు; స్టుడియో సారథి (హైద్రాబాదు) మిగతా వివరాలను రెండు మూడురోజుల్లో తెలుపుతాను అని చెప్పారు నిర్మాత.

కౌముదీవారి సాంఘికం

సి. ఏ. పి. నుండి హబిబుల్లారోడ్డుకు వచ్చాను. నెం. 37 యింట్లోకి అడుగెట్టాను. నేను వెళ్ళినప్పుడు నిర్మాత ఎం. ఎస్. రెడ్డి, విజయాభాస్కరరావుతో కథా విషయంగా చర్చిస్తూ వున్నారు. 'నమస్కారమండీ కొత్త పిక్చరు ఏమిటి, పౌరాణికమేనా?' అని అడిగాను 'పౌరాణికం కాదు—మంచి [illegible] సబ్జెక్టు కోసం వెదుకుతున్నాను. రామారావుగారు తన సంపూర్ణ సహకారాన్ని యిస్తానన్నారు. ఏదయినా కథవుంటే చెప్పా?' అని నాకేసి చూశారు. 'స్త్రీపాత్రకు ప్రాముఖ్యతవుండే చక్కటి ఫ్యామిలీ సెంటిమెంట్స్ వుండే కథ అయితే బాగుంటుంది' అని చెప్పాను.

* * *

హబిబుల్లా నుండి తిరుమూర్తి వీధి నెంబరు 2 యింట్లోకి ప్రవేశించాను. మేడ పైన [illegible], రాఘవులు కొత్త కవి విజయరత్నం వ్రాసిన పాటను వింటూ వున్నారు. నేనూ చదివాను. పాటలో మంచి మాటలు + చక్కటి భావాలు కనిపించాయి. పిక్చర్ ప్రారంభిస్తున్నారా? అన్నాను. 'ఉగాదికి స్టార్టు చేస్తున్నాము' అన్నాయి రెండు కంఠాలు ఒకేసారి. 'న్యూస్ యివ్వగలరా?' అడిగాను. '[illegible] ప్రీమియర్ [illegible] నావద్ద



'ప్రేమనగర్'లో నాగేశ్వరరావు, [illegible].

సినిమా డైరీ

● మాధవీ కంబైన్స్‌వారి 'సుపుత్రుడు' ఔట్‌డోర్ మార్చి 2 నుండి 6 వరకు జరిగింది. నాగేశ్వరరావు, జగ్గయ్య, రాజబాబు, విజయచంద్ర, పాల్గొన్నారు. దర్శకుడు తాతినేని రామారావు.

● ప్రముఖ దర్శకుడు కె. వి. రెడ్డి దర్శకత్వంలో [illegible] 'శ్రీకృష్ణసత్య' కలర్ చిత్రం షూటింగు వాహినిలో ఫిబ్రవరి 21 నుండి 28 వరకు జరిగింది. ఎన్. టి. రామారావు, జయలలిత పాల్గొన్నారు.

● సురేష్ మూవీస్ 'ప్రేమనగర్' కలర్ షూటింగు వాహినిలో ఫిబ్రవరి 18 నుండి 28 వరకు జరిగింది. నాగేశ్వరరావు, వాణిశ్రీ, పాల్గొన్నారు. దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావు.

● జి. ఆర్. ప్రొడక్షన్స్‌వారి 'రాజకోట రహస్యం' విజయా కంబైన్స్ ద్వారా మార్చి 12న విడుదలవుతుంది. దర్శకుడు బి. విఠలాచార్య.


● శ్రీ రమణ చిత్రవారి 'మట్టిలో మాణిక్యం' మార్చి 19న నవయుగ ద్వారా విడుదలవుతుంది. చాలాకాలం తర్వాత [illegible] భానుమతి నటించారు. దర్శకుడు బి. వి. ప్రసాద్.

● [illegible] నిర్మించే చిత్రానికి [illegible] షూటింగు మార్చి 3న వాహినిలో [illegible] ఎ. శివరాం, [illegible] జరిగింది. [illegible] సంగీత [illegible]. [illegible] దర్శకుడు.

● విశ్వభారతి ప్రొడక్షన్స్‌వారి చిత్రానికి 'శ్రీమంతుడు' అని నామకరణం చేశారు. కె. ప్రత్యగాత్మ దర్శకుడు.

సుందర్‌లాల్ నహతా సమర్పించు రాజ్యం ప్రొడక్షన్స్

రంగేళీ రాజా



నిర్మాతలు
శ్రీధరరావు - రాజ్యం

దర్శకత్వం
సి యస్ రావు B.A., [LITT]

రాజశ్రీ రిలీజ్

ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ యందంతటా ప్రదర్శింపబడుచున్నది

యణరావు కథ, మాటలను వ్రాస్తు
ం. సంగీతాన్ని కోదండపాణి, ఛాయను
ు, శిల్పాన్ని చలం నిర్వహిస్తారు.
న పాత్రలను శోభన్, వాణిశ్రీ, రాజ
, ప్రభాకరరెడ్డి, రేణుక, విజయ
పోషిస్తారు. క్లయిమాక్స్ దృశ్యాలను
లో చిత్రీకరించే అయిడియావుంది' అని
ు నిర్మాతలు

* * *

ుమూర్తి వీధినుండి మహాలింగ
కి బయల్దేరాను. అక్కడ కొత్తగా
ంపెనీ వెలసింది. సంస్థపేరు సత్య

సినిమా

చిత్ర. నిర్మాతపేరు ఎస్. వి. వి. సత్య నారాయణ; దర్శకత్వాన్ని కె. ఎస్. ప్రకాశ రావు నిర్వహిస్తున్నారు. 'విధి—విన్యాసాలు నవలను సినిమాగా తీస్తున్నాము'అన్నారు దర్శ కులు ప్రకాశరావు. 'షూటింగు యెప్పట్నుంచి సార్,' అని అడిగాను. 'మార్చి 15 నుండి షూటింగు. మార్చి 7న రికార్డింగు' అని చెపుతున్న సమయంలో మహదేవన్ రూము లోనికి ప్రవేశించారు. 'కంగ్రాచులేషన్స్ సార్. 'ప్రేమనగర్'లో ట్యూన్లు చాలా క్యాచీగా వున్నాయి' అని అభినందించి 'తారాగణం, సాంకేతిక వర్గం చెప్పగలరా' అని ప్రకాశరావుగారిని అడిగాను.

శోభన్ ద్విపాత్రాభినయం

'విధి—విన్యాసాలు' కథ కె. విజయలక్ష్మి గారిది; మాటలు ఎన్. ఆర్. నంది; సంగీతాన్ని కె. వి. మహదేవన్‌కు అప చెప్పాము. పాటలను ఆచార్య ఆత్రేయ వ్రాస్తున్నారు. ఛాయను ఎస్. వెంక రత్నం హ్యాండిల్ చేస్తారు; శిల్పాన్ని మోహన్ చేపట్టారు. శోభన్‌బాబు ద్విపా త్రాభినయం చేస్తున్న యీ చిత్రంలో ప్రధాన పాత్రలను జమున, చంద్రకళ, నాగభూషణం, రావికొండలరావు, నిర్మల, వరలక్ష్మి జూనియర్ పోషిస్తారు. షూటింగు వాహినీలో' అని చిత్రవివర అను అందించారు ప్రకాశరావుగారు.

దర్శకుడే కథకుడు

మహాలింగపురం నుండి ట్రస్టుపురం వెళ్లాను. మూడవ క్రాసు వీధిలోని మొదటి మేడకు నిర్మాత కె. ప్రభాకర్‌ను, దర్శ కుడు కె. బాబురావును కలుద్దామను కున్నాను. మేడను ఎక్కాను. ఆఫీసురూములో సందడి ఎక్కువగా వినిపించింది. 'ఏమిటి దీర్ఘంగా చర్చిస్తున్నారు. కథను గురించేనా?' అని ప్రశ్నించాను. 'అవునండి. కథను నేనే వ్రాసాను కాబట్టి ఒకటికి పదిసార్లు రివైజు చేస్తున్నాను. కొత్త ఆయిడియా లేమయినా వస్తే జొప్పించవచ్చుగా' అన్నారు బాబూరావు 'షూటింగు యెప్పుడండీ' అని నిర్మాత ప్రభాకర్‌ను అడిగాను. ఉగాదికి వుండొచ్చు అని జవాబిచ్చారు.

'రామ విజేతా పిక్చర్స్ నిర్మించే మూడవ చిత్రం యిది. 'జరిగిన కథ' ద్వారా భవిష్యత్తున్న దర్శకుడు అనిపించుకున్న బాబూరావు 'తల్లితండ్రులు'ద్వారా చక్కటి భావనాశక్తి గల దర్శకుడు అన్న పేరును సంపాదించుకున్నారు. మూడవ చిత్ర విడుదలయితే వుత్తమ దర్శకుల జాబితా మెంబర్‌షిప్ పొందగలుగుతారు. ఈ చి సాంఘికం-గ్రామీణ జీవితానికి సంబంధించి, ఒక మధ్యతరగతి కుటుంబానికి చెంది, వ్యక్తుల నడుమ జరిగే విచిత్ర సంఘర్షణపై అల్లబడిందని దర్శకుడు బాబురా

చెప్పారు. ప్రధాన పాత్రలను జగ్గయ్య—శోభన్‌బాబులు ధరిస్తారు. మాటలను పివి సెట్టి, సంగీతాన్ని ఘంటసాల, కెమరాను బుల్‌బులే నిర్వహిస్తారని నిర్మాత ప్రభాకర్ వెల్లడించారు.

మరపురాని పాత్ర

ప్రట్టుపురంనుండి వాహినీస్టూడియోకి పోయాను. మూడవఫ్లోర్‌లో గుమ్మడిని కలిసాను. 'చాలా రోజులనుండి మీకోసం వెతుకుతున్నాను. ఇవాళ చూడగలిగాను' అంటూ వెళ్లి కూర్చున్నాను. 'మీరు ప్రస్తుతం నటించే పాత్రల్లో మీకు బాగా నచ్చిన పాత్రనుగూర్చి చెప్పగలరా?' అని ప్రశ్నించాను. 'మాడరన్ థియేటర్స్‌వారి చిత్రంలోని జడ్జిపాత్ర చాలా వుదాత్తమైనది, వున్నతమైనది' అని ఆ పాత్ర స్వభావాన్ని వివరించారు.

'ఎంతటి వుత్తమోత్తము మానవుడయినా, పరిస్థితుల ప్రాబల్యంవల్ల యేదేని ఒక తప్పు తెలిసో తెలియకో చెయ్యవలసి వస్తుంది. అలాంటి మానవుడు తన తప్పిదానికి ఎంత క్షోభ ననుభవిస్తాడు? ఎంత మధనపడతాడు? ఆయనకు ఒక తమ్ముడు వున్నాడు. తన అన్నగారంటే దైవం, గురువు, తల్లి, తండ్రి అని భావించే మనస్తత్వం అతనిది. అన్న చేసినతప్పును తనమీదవేసుకుంటాడు. అలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు తన జీవితంలో యిమిడియున్న చేదు నిజాలను బయటపెట్టి, తమ్ముడికోసం తన జీవితాన్ని త్యాగంచేసిన ఒక విశిష్టమైన పాత్రయే మాడరన్ థియేటర్స్‌లో నేను ధరిస్తున్న పాత్ర' అని గుమ్మడి చెప్పారు.

త్రివేణిలో రామారావు

పద్మిని పిక్చర్స్ 'ఒడిపంతులు' చిత్రాన్ని నిర్మించారు. మీకు గుర్తుందనుకుంటా. మీరు ఆ చిత్రాన్ని ఆదరించారు కూడా. ఇప్పుడు



"విచిత్ర దాంపత్యం"లో ఒక రసవత్తరమైన ఘట్టం

సినిమా

త్రివేణి ఆర్ట్సు ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణసంస్థ ఆకథను తెలుగులో ప్రస్థుయిట్‌గా తీస్తున్నారు. పేరాజా నిర్మించే ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. ఆచార్య ఆత్రేయ రచయిత; ముఖ్యనటుడు ఎన్టీ రామారావు. ఎన్టీఆర్ యింతవరకు నటించిన పాత్రలన్నీ ఒకవెత్తు ఈ చిత్రంలోని స్కూలుటీచరు పాత్ర ఒక ఎత్తు. కొత్తపాత్రలో, కొత్త గెటప్‌లో, కొత్త డైరెక్షన్‌తో సరికొత్త నటన్ను ఎన్. టి. రామారావులో మనం చూడగలం.

ఇద్దరి కలయిక

'విచిత్రదాంపత్యం' నిర్మాత పి. చిన్నప రెడ్డి, 'అనూరాధ' అధినేత ఎస్. వి. ప్రభాకరరెడ్డి కలిపి ఉషశ్రీ-అనూరాధా కంబైన్స్‌ను స్థాపించడానికి నిర్ణయించారు. సంవత్సరానికి రెండు చిత్రాలను నిర్మించాలనేది వీరి ఉద్దేశ్యమట. ప్రయోజనాత్మక చిత్రాలను, వ్యాపారవశంగా మరికొన్ని చిత్రాలను, నిర్మించాలనుకుంటున్నారు. వీరి ఆధ్వర్యంలో రెండు యూనిట్లను తయారుచేసి రెండేసి చిత్రాలను నిర్మించాలనుకుంటున్నట్టు నిర్మాతలిద్దరూ వెల్లడించారు.

చిత్రాల జోరు

1969లో యేర్పడ్డ పరిస్థితి 1971లో మరింతగా కనిపిస్తూ వుంది. వారానికి రెండు చిత్రాలు విడుదలవుతున్నాయి. వారానికి రెండు కొత్త చిత్రాలకు పూజలు జరుగుతున్నాయి స్టుడియోల్లో. ఇలా చిత్ర నిర్మాణం ఒక ప్రక్క ఎక్కువై పోతూ వుంటే, ఆర్టిస్టులు తమ రేటును రాకెట్టు వేగంలో పెంచేస్తున్నారు. తీరా యింత కష్టపడి సినిమా నిర్మిస్తే, విడుదల తేదీలు సరిగ్గా దొరక్క వ్యాపారరీత్యా గట్టి దెబ్బకు గురి అవుతున్నాయి. ఇలాంటి చిక్కు తీరాలంటే, నిర్మాతల్లో సామరస్యత కుదరాలి. మనమంతా ఒక వ్యాపారం చేస్తున్నాం. ఇందులో ప్రతివాడు కాస్తో కూస్తో లాభం గడించాలి అనే భావం ప్రతి నిర్మాతకు యేర్పడాలి. అలాగే పంపిణీ సంస్థలుకూడా తమ నిర్మాతల శ్రేయస్సును కాంక్షించి, చిత్రంయొక్క విడుదల తేదీలను ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రకటిస్తే బాగుంటుంది. ప్రేక్షకులు ఒక చిత్రంపై సరయిన నిర్ణయం చెప్పడానికే అవకాశం యివ్వకుండా, వెనువెంటనే మరొక పిక్చరును వారినెత్తిన రుద్దితే, సినిమాలకు సరయిన వసూళ్లు రానే రావు.

• • •

జానపదాల జోరు యిప్పుడు క్రేయిప్‌కు తగిలింది. ఎంతకాలం ప్రేక్షకులు ఈ క్రేయిప్ చిత్రాలను ఓపికతో చూడగలరు చెప్పండి? ప్రపంచం వైజ్ఞానికంగా ముందడుగు వేస్తున్న ఈరోజుల్లో ప్రజలకు ప్రతినిత్యం జరిగే కొత్త విశేషాలను యెప్పటికప్పుడు కథారూపంలో చిత్రించగలిగితే, ప్రేక్షకులకు రిలీఫ్ వుంటుంది. నిర్మాతలకు లాభాలు వస్తాయి.

ఇటీవల వాణిశ్రీ నటించిన 'మూగ ప్రేమ' సినిమా చూసాను. ఆమె నటనలో లనూహ్యమైన అనుభూతిని పొందగలిగాను. వాచికంలోనేర్పు, అభినయంలో సామర్థ్యం ఎంతో ఉంది. 'మెలోడ్రామా' ఆమె నటనలో మచ్చుకయినా కనిపించదు స్వయం




"అత్తలూ కోడళ్ళు"లో ఛాయాదేవి, సూర్యకాంతం కు స్త్రీనల్లా !

క్కుతో యింతటి వున్నతస్థితి నందుకున్న వాణిశ్రీకి ముమ్ముందు వుజ్వల భవిష్యత్తు వేచివుంది.

సంచలన

సాంకేతిక నిపుణుడు

ఇటీవల ప్రేక్షకుల్లో సంచలనాన్ని కలిగించిన సాంకేతిక నిపుణుడొకాయన వున్నారు. టైటిల్స్‌లో ఆయనపేరు కనిపిస్తేచాలు, ప్రేక్షకులు హర్షధ్వని చేస్తారు. ఆయన యెవరోతెలుసా? ఏస్ డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రాఫీ ఎస్. వెంకటరత్నం. ఆయన్ను 'ప్రేమనగర్' సెట్సుపై కలిసాను. 'కాలి



'ఎక్కడికెళ్లినా బంగారంలా పలికినా.

ఫోర్నియా వెళ్లామనివుంది' అని వాణిశ్రీతో చెప్తూ వున్నప్పుడు నేను 'ఎందుకండీ' అని ప్రశ్నించాను. 'ట్రావెలింగ్ మ్యాక్' అనే సబ్జెక్టును స్టడీచేసేందుకు వెళ్లానుకుంటున్నాను, అన్నారు. 'దానివల్ల వచ్చే ఉపయోగమేమిటో చెప్పగలరా'? అని అడిగాను. 'హిల్‌స్టేషన్ వుందనుకోండి ఆహిల్ స్టేషన్ను సెట్లోనే తెప్పించవచ్చు' అన్నారు.

దెబ్బకుతా-దొంగలముఠా

ఉత్తమచిత్ర నిర్మాణం తన ధ్యేయంగా భావించి ఆంధ్ర ప్రేక్షకులకు 'దేవదాసు కన్యాశుల్కం, ఏకవీర' లాంటి కళాత్మక చిత్రాలను అందించి, పరిశ్రమలో తమకొక

నాగేశ్వరరావు



అద్భుతమయిన కలక్షన్స్ వస్తున్నాయి దసరా బుల్లోడు చిత్రానికి. ఏ చిత్రానికి రానంతఅపూర్వమయిన రెస్పాన్స్ వస్తోంది. కొత్త రికార్డుల్ని సృష్టిస్తోంది. అన్నారు నాగేశ్వరరావు — రెండు వారాల క్రితం సురేష్ మూవీస్ వారి ఈస్ట్ మన్ కలర్ చిత్రం ప్రేమనగర్ సెట్లో కలిసినపుడు.

దసరాబుల్లోడు చిత్రం అంత విజయవంతం అవటానికి నాగేశ్వరరావు గారి కృషి ఎంతో ఉంది. ఆయన చలనచిత్ర జీవితంలో పాతిక సంవత్సరాలు గడిచిపోయినా, ఇంతవరకు సుమారు రెండు వందల చిత్రాలలో నటించినా, నాటి నుంచి నేటి దాకా నాగేశ్వరరావు ప్రముఖ హీరోగానే ఉంటున్నా— ఈ నాటికీ పాత్ర పోషణ పట్ల ఆయన చూపిస్తున్న శ్రద్ధా, చేస్తున్న కృషి ఎంతటిదో దసరా బుల్లోడు చిత్రం చూసినవారికి స్పష్టం అవుతుంది.

ఈమధ్య నవభారత్ మూవీస్ వాళ్ల అవుట్ డోర్ షూటింగ్‌కి రెండుమూడు సార్లు వెళ్లాను కదా, అక్కడ జనం ఒకటే అడగటం!—భలే ఉషారుగా చేశారండీ, ఎంతో కుర్రాడిలా వున్నారు. అని..

అందుకు మీరేం చెప్పారు నాగేశ్వరరావు గారూ! అని అడిగిందానికి ఆయన సమాధానం చెబుతూ మీ మధ్యకు వచ్చినపుడు నేనెపుడూ ముసలివాణ్ణని చెబుతూ ఉంటాను కదా, ఆ దృష్టితో చూడటం వల్ల కుర్రాడిలా కనిపించి ఉండవచ్చు, అని చెప్పాను. అన్నారు.

ప్రముఖ నటుడు, నిర్మాత మాత్రమే కాదు నాగేశ్వరరావు. పారిశ్రామికవేత్తగా కూడా ఈనాడాయన ఎన్నో విజయాలను సాధిస్తున్నారు. ఈ సంవత్సరం సంక్రాంతి పండగ రోజున విజయవాడలో అన్నపూర్ణా ఫిలిమ్స్ పేరిట చలనచిత్ర పంపిణీ సంస్థ నొకదానిని స్థాపించారు. ఆయన చేసే ఏ పనిలోనూ తొందరపాటు కనిపించదు. ఎంతో నిదానం, చక్కని ఆలోచన ద్యోతకం అవుతాయి. సిన్సియారిటీ, ఎఫర్ట్, నిర్మాణాత్మకమైన ఆలోచనలు, నిదానం నాగేశ్వరరావుగారి విజయాలకు కారణమై ఆయన జీవితాన్ని విస్తృతపరిచాయి.

ఈ యేడాది కొత్త యింట్లోకి మారారు నాగేశ్వరరావు. హైదరాబాదులోని బంజారా హిల్స్‌లో గల రోడ్ నెంబర్ వన్‌లో కొత్తగా కట్టుకున్న యింట్లోకి జనవరి 29న గృహ ప్రవేశం చేశారు.

గృహ ప్రవేశం విషయం ఆయనతో ముచ్చటించి ఎవర్నీ పిలువలేదేమిటి నాగేశ్వరరావు గారూ? అని అడిగినపుడు,

ఆయన నవ్వి మామూలుగా ప్రవేశించాం అంతే! పెద్ద హడావిడి ఏమీ చెయ్యలేదు. అన్నారు.

ముఖా ముఖీ

మోహన్ కుమార్

చంద్రకళ



మీరు ఇంతకీ డిగ్రీ కోర్స్ పూర్తి చేశారా? అని అడిగాను, కుమారి చంద్రకళను— కిందటి బుధవారం చిత్రాలయ పిక్చర్స్ తెలుగు చిత్రం సెట్స్‌లో కలిసినపుడు. మనసేమందిరం చిత్రం తర్వాత తెలుగులో మళ్లీ యింత కాలానికి శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమది. అందులో చంద్రకళ నాయిక.

లేదండీ! అందామె నాన్నగారు చెపుతున్నారు, ప్రయివేటుగా స్టడీ చేసి అయినా పూర్తి చెయ్యమని.. నాకూ బి. ఏ. పూర్తి చెయ్యాలనే వుంది. కానీ, ఇపుడంత కాన్సన్‌ట్రేషన్ చెయ్యలేనేమోనని పిస్తోంది.

నిజమే చంద్రకళ యీనాడు తీరికలేని నటి అయింది. దసరాబుల్లోడు చిత్రం ఆమెను అగ్రశ్రేణి తారల జాబితాలోకి చేర్చింది. అయిదారు తెలుగు చిత్రాల్లోను, నాలుగు తమిళ చిత్రాల్లోను చంద్రకళ యిపుడు నటిస్తోంది. ఇన్ని చిత్రాల షూటింగ్‌ల హడావిడిలో ఆమె చదువు మీద కాన్సన్‌ట్రేషన్ ఉంచటం కష్టమే! రెండేళ్ల క్రితం చంద్రకళ బి. ఏ. రెండో సంవత్సరం చదువుతూ డిస్‌కంటిన్యూ చేసింది. అది పూర్తి చెయ్యాలనే సంకల్పం ఆమెలో బలంగా ఉన్నప్పటికీ, పరిస్థితులో మరి?....

నేనిప్పుడో హిందీ చిత్రంలో కథానాయికగా నటిస్తున్నాను. అంది చంద్రకళ సంతోషంగా.

ఏమిటా చిత్రం? అడిగాను.

ఆ చిత్రం పేరు ఫూల్ గులాబ్‌కా. నా మొదటి, తెలుగు చిత్రానికి దర్శకత్వం చేసిన వారే—యీహిందీ చిత్రానికీ డైరెక్టరు. అన్నది.

ఆ డైరెక్టరు శ్రీ బి. ఎస్. నారాయణ (శ్రీదేవి ఫేమ్) చిత్రాలయ పిక్చర్స్ తెలుగు చిత్రం గురించి, మాట్లాడుతూ కుమారి చంద్రకళ ఈ చిత్రంలో నాకసలు మేకప్ లేదు. మేకప్ లేకుండా చిత్రీకరిస్తున్న మొట్టమొదటి చిత్రమిది. ఈ చిత్రం తమిళంలో కూడా తీస్తున్నారు. రెండింట్లోనూ నేనే కథానాయికను ఈ చిత్రంలోని కథానాయిక పేదపడుచు. స్ట్రగుల్స్ కేరక్టర్. ఆ పాత్రలో ఎంతో ఉదాత్తతా, త్యాగమూ ఉన్నాయి. అన్నది చంద్రకళ.

మీకొచ్చే ఫేన్ మెయిల్‌లో అధిక శాతం ఎవరిది? అని నేనడిగిన మరో ప్రశ్నకు— నాకు వచ్చే ఉత్తరాలలో ఎక్కువభాగం స్టూడెంట్స్ నుంచి, నా కాలేజి ఫ్రెండ్స్ నుంచి వస్తాయి. దసరా బుల్లోడు విడుదలయ్యాక నా ఫేన్ మెయిల్ మరింతగా పెరిగింది. ఆచిత్రంలోని నా నటనను ప్రశంసిస్తూ అబ్బ, ఎన్ని ఉత్తరాలో చెప్పలేను! అన్నది సమాధానంగా, చంద్రకళ మొహంలో సంతోషరేఖలు తాండవిస్తుండగా. ఆ ప్రశంసలు ఆమె కృషి ఫలితం. ●

సినివహా

ప్రత్యేకస్థానాన్ని యేర్పరచుకున్న డీ. ఎల్. నారాయణ యిప్పుడొక 'ఆఫ్‌బెట్ క్రయిమ్ థ్రిల్లర్'ను నిర్మించారు. ఇంతవరకు తెలుగు చిత్రాలలో కానరాని అవుట్‌డోర్ దృశ్యాలను పాండిచేరివద్ద, బొమ్మాయపాలెం లోయవద్ద నటీనటులందరి సహకారంతో, నలభై గుర్రాలతో సాహస కృత్యాలతో ఛాయా గ్రాహకుడు కన్నప్ప అద్భుతంగా చిత్రీకరించారు. చెంగల్పట్టువద్దనున్న అద్భుతంగా వెలసివున్న ఒకగ్రామాన్ని యాభైవేల రూపాయలు వెచ్చించి నిర్మించి ఆ గ్రామాన్ని దుండగులచే తగుల పెట్టించిన సన్నివేశాలు ప్రతిప్రేక్షకుడ్ని ఆశ్చర్యపరుస్తాయి. కథనంలో, కదలికలో, నూతనత్వం ప్రతి అడుగునా కనిపించే 'దెబ్బకుఠా దొంగలముఠా'లోని పాత్రలను ఎస్వీరంగారావు, శోభన్‌బాబు, రాజనాల, రాజబాబు, త్యాగరాజు ముక్కామల, వాణిశ్రీ, సంధ్యారాణి పోషించారు. క్రయిమ్‌లో వెరైటీ కనిపించే ఈచిత్రానికి సముద్రాల మాటలను, శంకర్ సంగీతాన్ని, నారాయణరెడ్డి పాటలను వెంపటి సత్యం నృత్యాన్ని నిర్వహించారు. 'దొరికితే దొంగలు' ఫేం పి. సుబ్రహ్మణ్యం ఈ చిత్రానికి దర్శకుడు. జ్యోతిద్వారా మార్చి నెలలో ఈచిత్రం విడుదల కాగలదని తెలుస్తూంది. ఇందులోకూడా డి. ఎల్. ప్రత్యేకత కనిపిస్తుంది.

—శ్రీనివాస్ ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



"విక్రమార్క విజయం"లో ధనశ్రీ.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

